

చైతన్యరథం
సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## స్వర్ణాంధ్ర సంకల్పం

# సాకారం చేద్దాం

- ఐదున్నర కోట్ల ఆంధ్రులు కలిసిరావాలి
- వికాసం నుంచి వైభవం వైపు నడిపిద్దాం
- అవకాశాలను ఆర్థిక శక్తిగా మారుద్దాం
- వచ్చే 20 ఏళ్లలో ప్రపంచాన్ని గెలవాలి
- వ్యక్తిగత విజయాలు దేశ నిర్మాణంలో భాగం
- అభివృద్ధి వికేంద్రీకరణ ప్రభుత్వ విధానం
- 80వ స్వాతంత్ర్య వేడుకల్లో సీఎం చంద్రబాబు
- జాతీయత, దేశభక్తితో స్ఫూర్తిదాయక ప్రసంగం
- మువ్వన్నెల జెండా ఎగురవేసి గౌరవ వందనం
- ప్రతిభ కనపర్చిన పోలీసులకు పతకాలు
- ఆకట్టుకున్న వివిధ శాఖల శకటాల ప్రదర్శన
- అలరించిన విద్యార్థుల దేశభక్తి గీతాలు, ప్రదర్శనలు
- అమరావతిలో మువ్వన్నెల జెండా రెపరెపలు

2







## లోక్‌భవన్‌లో ఎట్ హోమ్ కార్యక్రమం

విజయవాడ లోక్ భవన్‌లో గవర్నర్ అబ్దుల్ నజీర్ ఎట్ హోం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులకు ఆత్మీయంగా ఆహ్వానం పలికారు. అనంతరం గవర్నర్ దంపతులు తేనేటి విందు ఇచ్చారు.

10

## 'స్త్రీ శక్తి'తో ఆర్థిక భారం తగ్గింది..

# ఆదాయం పెరిగింది

- ఉచిత బస్సు ప్రయాణంతో ఎంతో మేలు జరిగింది
- డ్వాక్రా మహిళల క్రమశిక్షణ దేశానికే ఆదర్శం
- గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌ల ఆట కట్టించే బాధ్యత తీసుకోవాలి
- రాజకీయ ముసుగులో నేరాలు చేసే వారిని దూరం పెట్టాలి
- స్త్రీ శక్తికి ఏడాది కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- పరేడ్ గ్రౌండ్స్ నుంచి మహిళలతో కలిసి బస్సు ప్రయాణం
- క్యాంపు కార్యాలయంలో తేనేటీ విందు, ముఖాముఖి

5 6



గత ఏడాది ఆగస్టు 15న ప్రారంభించిన స్త్రీశక్తి పథకం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా అమరావతి పరేడ్ గ్రౌండ్స్ నుంచి వివిధ జిల్లాల నుంచి వచ్చిన మహిళలతో కలిసి సీఎం చంద్రబా బు బస్సులో ప్రయాణించారు. 'స్త్రీ శక్తికి సంవత్సరం–రెట్టింపైన ఆత్మగౌరవం' కార్యక్రమంలో భాగంగా తన క్యాంపు కార్యాల యంలో వారికి తేనేటీ విందు ఇచ్చారు. ముఖాముఖిలో వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. మహిళలను ఒకప్పుడు చిన్నచూపు చూసేవారు..ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది.. మహి ళలే ఎక్కువగా సంపాదించే పరిస్థితి వచ్చిందని చెప్పారు. ప్రతిఒక్కరూ 'అను నేను' అనే సంకల్పంతో తమ కుటుంబాన్ని, తమ గ్రామాన్ని, తమ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే బాధ్యత తీసుకో వాలని పిలుపునిచ్చారు. గంజాయి నిర్మూలనకు డ్వాక్రా సంఘాలు చొరవ తీసుకోవాలని సూచించారు. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడే వారిని ఒక కంట కని పెడుతూ ఉండాలని సూచించారు.

## కసి ఉంది.. విజన్ ఉంది..

# పట్టుదలతో పనిచేద్దాం

- ఒకే రాష్ట్రం-ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ విధానం
- 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం
- కలిసికట్టుగా స్వర్ణాంధ్ర సాధిద్దామని ప్రతినబూనుదాం
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి నారా లోకేష్

7





చైతన్యరథం



# స్వర్ణాంధ్ర సంకల్పం సాకారం చేద్దాం



- ఐదున్నర కోట్ల ఆంధ్రులు కలిసిరావాలి
- వికాసం నుంచి వైభవం పైపు నడిపిద్దాం
- అవకాశాలను ఆర్థిక శక్తిగా మారుద్దాం
- వచ్చే 20 ఏళ్లలో ప్రపంచాన్ని గెలవాలి
- వ్యక్తిగత విజయాలు దేశ నిర్మాణంలో భాగం
- 80వ స్వాతంత్ర్య వేడుకల్లో సీఎం చంద్రబాబు
- జాతీయత, దేశభక్తితో స్ఫూర్తిదాయక ప్రసంగం
- మువ్వన్నెల జెండా ఎగురవేసి గౌరవవందనం స్వీకరణ
- ప్రతిభ కనపర్చిన పోలీసులకు పతకాలు
- ఆకట్టుకున్న వివిధ శాఖల శకటాల ప్రదర్శన
- అలరించిన విద్యార్థుల దేశభక్తి గీతాలు, ప్రదర్శనలు

అమరావతి(చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌ను వికాసం నుంచి వైభ వం వైపు నడిపిస్తున్నామని, సుస్థిరత నుంచి స్వర్ణాంధ్ర దిశగా ముందుకు తీసుకెళు తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. 2047 స్వర్ణాంధ్ర సాధన సంకల్పం 5.5 కోట్ల మంది ఆంధ్రులు తీసుకోవాలని పిలుపునిచ్చారు. 80 స్వాతంత్ర్య దినోత్స వ వేడుకలను పురస్కరించుకుని అమరావతి రాజధానిలో ఆయన మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. పోలీసుదళాల నుంచి గౌరవవందనం స్వీకరించారు. అనంతరం ఆయన రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి జాతీయత, దేశభక్తితో కూడిన స్ఫూర్తిదాయకమైన సందేశమిచ్చారు. భారతీయులకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలు గు వారికి హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. మనకు స్వాతంత్ర్యం అంత తేలికగా ఒక్కరోజులో ఒక్కరి పోరా టంతో రాలేదు. దశాబ్దాల పోరాటం ఎందరో మహనీయుల బలి దానం..మరెందరో అమరవీరుల ప్రాణత్యాగం మనకు స్వాతం త్ర్యాన్ని అందించాయి. 80 ఏళ్ల క్రితం మన పెద్దలు చూసిన స్వప్నాన్ని సాకారం చేద్దాం. 2047 నాటికి దేశాన్ని, రాష్ట్రాన్ని నెంబర్ 1 చేద్దామన్న లక్ష్యంతో పనిచేద్దాం. హక్కులు, గౌరవాన్ని ఇచ్చిన దేశానికి మనమేం చేయాలన్న ఆలోచనతో పనిచేద్దాం. అనుకున్న లక్ష్యాన్ని సాధించడానికి వచ్చే 20 ఏళ్లు అనునిత్యం పనిచేస్తామని సంకల్పం తీసుకోవాలి. ఈ దేశానికి మనం ఏం ఇవ్వగలం అని ఆలోచించడమే 'అనే నేను...' సంకల్పం. మనం ఏ పనిచేసినా దేశ భవిష్యత్ దృష్టిలో పెట్టుకుని సమాజహితం కోసం పనిచేయాలి. విద్యార్థి ఆవిష్కరణలతో, రైతులు ప్రకృతి సాగుతో, ఉద్యోగి అంకితభావనతో, మహిళలు ఆర్థిక స్వావలం బన సాధించాలి. వ్యక్తిగత విజయాలన్నీ దేశ నిర్మాణంలో భాగం. ప్రధాని మోదీ ఇచ్చిన వికసిత్ భారత్ లక్ష్యం, మనం రూపొందిం చుకున్న స్వర్ణాంధ్ర లక్ష్యాలు వేర్వేరు కావు. ఏపీ దేశానికి బలమైన రాష్ట్రంగా ఎదగాలి. అంతా కలిసి ఐక్యంగా స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యాలను సాధిద్దాం. దీనికి దృఢమైన సంకల్పం చేద్దామని ఉద్ఘాటించారు.

## ప్రతిసారీ రాష్ట్రానికి సవాళ్లే

గత పాలనలో రాష్ట్రం ఐదేళ్ల పాటు విధ్వంసమైంది. వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయి. ఐదేళ్లు చీకటిరోజులు చూశాం. గత పాలకు ల అహంకారం, అసమర్థత, అవినీతి, అరాచకంతో రాష్ట్రం 30 ఏళ్లు వెనకబడింది. ఆర్థికంగా రాష్ట్రానికి కోలుకోలేని దెబ్బ తగిలింది. కూటమి అధికారంలోకి వచ్చాక పునర్నిర్మాణ బాధ్యత ను తీసుకున్నాం. గడచిన రెండేళ్లలో ఏపీని నిలబెట్టాం. తొలి సంతకం నుంచే సంక్షేమానికి, అభివృద్ధికి, సుపరిపాలనకు అస లైన అర్థం చెప్పాం. 26 నెలల్లోనే ప్రజలకు మార్పు కనిపించేలా చేశాం. విధ్వంసం నుంచి వికాసం వైపు...సంక్షోభం నుంచి స్థిర త్వం వైపు... అనిశ్చితి నుంచి ఆత్మవిశ్వాసం వైపు రాష్ట్రాన్ని నడిపి స్తున్నాం. హెల్త్, వెల్త్, హ్యాపీ ఏపీ ఇదే మన లక్ష్యం. దీని కోసం 10 సూత్రాలు రూపొందించుకున్నాం. అభివృద్ధి వికేంద్రీ కరణ మా ప్రభుత్వ విధానం. అన్ని ప్రాంతాల అభివృద్ధి, అన్ని వర్గాల సాధికారత లక్ష్యంగా పనిచేస్తున్నాం. విశాఖ, అమరావతి, తిరుప తి ఎకనమిక్ రీజియన్ల అభివృద్ధికి కార్యాచరణ చేపట్టాం. ప్రజల మద్దతు, కూటమి ఐక్యత, కేంద్ర ప్రభుత్వ సహకారం, ఈ మూడు రాష్ట్రానికి కొత్త ఊపిరిపోశాయి. పోలవరం, అమరావతి విశాఖ స్టీల్‌ప్లాంట్,



(తరువాయి 3లో..)

చైతన్యరథం




# స్వర్ణాంధ్ర సంకల్పం.. సాకారం చేద్దాం

(2వ పేజీ తరువాయి.. )

విశాఖ రైల్వేజోన్, అంతర్జాతీయ పెట్టుబడులు ఇలా అన్నింటిలోనూ కేంద్రం సహకారం అందిస్తోంది. అన్ని వ్యవస్థ లను తిరిగి గాడిలో పెట్టడంతో నేడు వృద్ధి రేటు 11.3 శాతానికి పెరిగింది. రాష్ట్రానికి గుదిబండగా మారిన గత పాలకులు చేసిన అప్పులను రీ షెడ్యూల్ చేసి 370 రుణాలపై వడ్డీ భారం తగ్గించ గలిగాం. ఇప్పటివరకు రూ.8,269 కోట్లు ఆదా అయ్యేలా చర్యలు చేపట్టాం. 26 నెలల్లో రూ.1.50 లక్షల కోట్లు సంక్షేమానికి రూ.1.34 లక్షల కోట్లు అభివృద్ధికి ఖర్చు చేశాం. పేదల జీవన ప్రమాణాలు పెంచేందుకు పీ4 కార్యక్రమం చేపట్టాం. యువత గ్లోబల్ లీడర్లుగా ఎదగాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం. మెగా డీఎస్సీకి అడ్డంకులు సృష్టించినా 15,941 ఉద్యోగాలు భర్తీ చేశాం. ఇకపై ఏటా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల పోస్టుల భర్తీ చేస్తాం. ఇప్పటికే 10 వేల ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్ విడు దల చేశాం. యువత ప్రతిభకు ఆకాశమే హద్దు.. వారి ఆవిష్కరణలకు ప్రపంచం జై కొట్టాలి అని ఆకాంక్షించారు.

## రాష్ట్రానికి పెట్టుబడుల వెల్లువ

పారిశ్రామికవేత్తల్లో నమ్మకం పెంచేందుకు 28 కొత్త పాలసీలు తీసుకొచ్చాం. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల లక్ష్యంతో ముందుకు వెళు న్నాం. రూ.24 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయి. వీటిలో రూ.14 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపాం. దీంతో 11 లక్షల ఉద్యోగాలు వస్తాయి. ఒక ఏడాదిలో దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 25 శాతం రాష్ట్రానికి రావడం మనపై నమ్మకాన్ని పెంచింది. రెండేళ్లలో ఎఫ్‌డీఐ ఆరున్నర రెట్లు పెరిగింది. గూగుల్ ఏఐ డాటా సెంటర్, ఆర్సెలార్ మిట్టల్, జెఎస్ డబ్ల్యు స్టీల్, దాల్మియా సిమెంట్, ఎఎం గ్రీన్ అమోనియా, హీరో, రాయల్ ఎన్ ఫీల్డ్, స్వర్ణగిరి గోల్డ్ మైన్ వంటి అనేక ప్రాజెక్టులు వచ్చాయి. 95 వేల కోట్ల విలువైన బీపీసీఎల్ వంటి భారీ ప్రాజెక్టు పట్టాలెక్కుతోంది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో 36 రోజుల్లోనే ఆమ్కా డిఫెన్స్ ప్రాజెక్టుకు అనుమతులు ఇచ్చాం. వన్ ఫ్యామిలీ-వన్ ఎంట్రప్రెన్యూర్ ప్రభుత్వ లక్ష్యం. దీని కోసం అన్ని నియోజ కవర్గాల్లో ఎంఎస్‌ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నాం. ఇప్పటికే 138 పార్కులకు శ్రీకారం చుట్టాం. సమాజంలో ప్రతీ వర్గానికి న్యాయం జరిగేలా చూస్తున్నాం. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గా లకు మేలు జరిగేలా నిర్ణయాలు తీసుకుంటున్నాం. నాణ్యమైన విద్యతో విద్యార్థుల భవితకు పునాదులు వేస్తున్నాం. ఆరోగ్యాం ధ్రప్రదేశ్ లక్ష్యంతో సంజీవని తీసుకువచ్చాం. త్వరలో రాష్ట్రవ్యాప్తం గా అమలవుతుంది. సీఎం సహాయనిధి ద్వారా ఇప్పటివరకూ రూ.1,631 కోట్లు వ్యయం చేసి పేదలను ఆదుకున్నాం. అన్నదాత సుఖీభవ కింద ప్రతి రైతుకూ రూ.20 వేలు అందిస్తున్నాం. పొగాకు, కోకూ, మామిడి రైతులను మద్దతు ధరతో ఆదుకున్నాం. వ్యవసాయంలో ఆధునిక టెక్నాలజీతో సహకారం అందిస్తున్నాం. లక్ష కోట్లతో రాయలసీమను హార్టికల్చర్ హబ్ చేస్తున్నాం. మదన పల్లెలో త్వరలో హార్టికల్చర్ హబ్‌కు శ్రీకారం చుడతాం. ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటు చేస్తాం. ఆక్వా రంగాన్ని మరింత బలోపేతం చేసేలా చెరువులకు యూనిట్ విద్యుత్ రూ.1.50కే అందిస్తున్నామని వివరించారు.

## అభివృద్ధి పథం వైపు ఏపీ

రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలనేది మా లక్ష్యం. 26 నెలల్లో సాగునీటి ప్రాజెక్టుల కోసం దాదాపు రూ.25 వేల కోట్లు ఖర్చు చేశాం. వచ్చే మూడేళ్లలో రూ.35 వేల కోట్లతో 36 ప్రధాన సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ఇరిగేషన్ క్యాలెండర్ విడుదల చేశాం. 30 ఏళ్ల కల వెలిగొండ..త్వరలోనే ఆ కలను ఫేజ్ 1 ప్రారంభంతో నిజం చేసుకుంటున్నాం. వంశధార-నాగావళి నదుల అనుసంధానం 73 శాతం పూర్తి చేశాం. నేరడి ప్రాజెక్టును పూర్తి చేస్తాం. ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని ముందుకు తీసుకు వెళ్తున్నాం. అనకాపల్లికి త్వరలో గోదావరి జలాలు తెస్తాం. పోలవరం ప్రాజెక్టులో 89 శాతం పనులు పూర్తి చేశాం. వచ్చే ఏడాది పుష్కరాలకు ముందే పోలవరాన్ని జాతికి అంకితం చేస్తాం. రాష్ట్రంలో ప్రతీ ఎకరాకూ నీరివ్వాలన్నదే మా లక్ష్యం. రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడుపుతున్నామని వివరించారు.

## లాజిస్టిక్స్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్

రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట గ్రీన్‌ఫీల్డ్ పోర్టులను శరవేగంగా నిర్మిస్తున్నాం. జువ్వలదిన్నె, నిజాంపట్నం, మచిలీప ట్నం ఉప్పాడలో ఆధునిక ఫిషింగ్ హార్బర్లను నిర్మిస్తున్నాం. ఉత్తరాంధ్రలో అల్లూరి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు ప్రారంభించాం. రాష్ట్రంలో రూ.64 వేల కోట్ల రైల్వే పనులు..రూ.38 వేల కోట్ల హైవే పనులు జరుగు తున్నాయి. పోర్టులు, ఎయిర్‌పోర్టులు, హార్బ ర్లు, హైవేలు, రైల్వే లేన్లతో రాష్ట్రం లాజిస్టిక్స్‌కు హబ్ అవుతుంది. ఐదున్నర కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీకగా రాజధాని అమ రావతి నిర్మాణం చేపట్టాం. బ్లూ, గ్రీన్ సిటీగా, డీప్‌టెక్ క్యాపిటల్ గా, కార్బన్ న్యూట్రల్, నో పోల్ సిటీగా అమరావతి ప్రపంచ స్థాయి నగరంగా నిర్మితం అవుతుంది. స్థానిక పాలనలో ఏపీ దేశా నికే ఆదర్శం. పల్లెపండుగ, అడవితల్లి బాట కింద గ్రామీణ, గిరిజ న ప్రాంతాల్లో రహదారుల నిర్మాణం చేపట్టాం. ఏపీని 50 శాతం గ్రీన్ కవర్ తెచ్చేలా ప్రయత్నం చేస్తున్నాం. చెత్త పన్ను రద్దు చేసి లెగసీ వేస్ట్ తొలగించాం. స్వచ్ఛరథం వంటి వినూత్న కార్యక్ర మాలు చేపట్టాం. విద్యుత్ రంగంలోనూ వెలుగులు తెచ్చాం. ట్రూ డౌన్ చేసి ట్రూ అప్ భారాన్ని భరిస్తున్నాం. గ్రీన్ ఎనర్జీ లక్ష్యంలో 112 గిగావాట్ల ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టామని వెల్లడించారు.

## ప్రజలే ఫస్ట్ విధానం

మహిళా సాధికారత కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. స్వయం బ్రాండ్ పేరిట వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తున్నాం. ఏపీలో పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఇవ్వటం ద్వారా పెట్టుబడులు సాధిస్తున్నాం. రెండేళ్లలో రూ.19,390 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. బీచ్ టూరిజం, టెంపుల్, హోమ్ స్టేలను ప్రోత్సహిస్తున్నాం.





ప్రజలకు పాలన దగ్గర చేసేందుకు మార్కాపురం, పోలవరం జిల్లాలను ఏర్పాటు చేశాం. అన్న మయ్య జిల్లాకు మదనపల్లెను కేంద్రంగా మార్చాం. వారసత్వంగా వచ్చిన ఆస్తులు, భూమిపై హక్కులు కాపాడేలా రెవెన్యూలో సంస్క రణలు తెచ్చాం. రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేస్తున్నాం. ఉచిత ఇసుక విధానంతో నిర్మాణ రంగాన్ని బలోపేతం చేశాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్, నాలా చట్టాన్ని రద్దు చేశాం. నకిలీ మద్యం బ్రాండ్లకు చెక్ పెట్టాం. ఎక్సైజ్ రంగాన్ని ప్రక్షాళన చేశాం. ప్రజలే ఫస్ట్ నినాదంతో పీపీపీకి ప్రాధాన్యం ఇస్తు న్నాం. ఉద్యోగుల సంక్షేమం కోసం రూ.30,849 కోట్ల బకాయిలు చెల్లించాం. రాష్ట్రంలో ఆధ్యాత్మికతను పెంచేందుకు ప్రసిద్ధ పుణ్య క్షేత్రాల పవిత్రతను కాపాడేలా చర్యలు చేపట్టాం. ప్రజా భద్రతలో పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చాం. విజిబుల్ పోలీసింగ్ ఇన్విజిబుల్ పోలీస్ అనే విధానం అనుసరిస్తున్నాం. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడే వారిపై కఠినంగా ఉంటాం. 'ఈగల్ టాస్క్ ఫోర్స్' ద్వారా గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపాం. రాష్ట్రంలో అవకాశాలను అందిపుచ్చుకుని ఏపీని స్వర్ణాంధ్రగా మారుద్దాం. దేశం గర్వించేలా రాష్ట్రాన్ని నిర్మిద్దామని పిలుపునిచ్చారు. అంతకు ముందు ఏపీఎస్పీ, సీఆర్‌పీఎఫ్, కర్ణాటక పోలీసు దళాలు, ఎన్‌సీసీ, స్కౌట్స్ విద్యార్థులు కవాతు నిర్వహించి సీఎంకు గౌరవ వందనం సమర్పించాయి. వివిధ ప్రభుత్వ శాఖల శకటాలు ప్రదర్శనలో ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అల రించాయి. అనంతరం ప్రతిభ కనపరిచిన పోలీసు అధికారులు, సిబ్బందికి పోలీసు మెడల్స్ అందజేశారు.










# అమరావతిలో మువ్వన్నెల రెపరెపలు

ప్రజా రాజధాని అమరావతిలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుక లు అత్యంత వైభవంగా నిర్వహించారు. రాయపూడి పరేడ్ గ్రౌండ్స్ లో జరిగిన వేడుకలకు ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. పోలీసుల గౌరవవందనం స్వీకరించారు. వివిధ ప్రభుత్వ శాఖల శకటాలు ప్రదర్శనలో ఆకర్షణగా నిలిచా యి. విద్యార్థుల దేశభక్తి గీతాలు, సాంస్కృతిక ప్రదర్శనలు అలరిం చాయి. అంతకుముందు సీడ్ యాక్సెస్ రోడ్డు మీదుగా సీఎం కాన్వాయ్‌తో వేదిక వద్దకు చేరుకోగా డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా, ఇతర ఉన్నతాధికారులు స్వాగతం పలికారు.




























# ఛార్జీ మిగిలింది.. ఆదాయం పెరిగింది



- సంపాదిస్తున్నాం..మరికొందరికి ఉపాధి చూపిస్తున్నాం
- ఉచిత బస్సు ప్రయాణంపై మహిళల ఆనందం
- ముఖ్యమంత్రి చంద్రబాబుతో స్త్రీశక్తిపై అభిప్రాయాలు



అమరావతి (చైతన్యరథం): గత ఏడాది ఆగస్టు 15న ప్రారంభిం చిన స్త్రీ శక్తి పథకం ఏడాది పూర్తయిన సందర్భంగా స్త్రీ శక్తికి సంవత్సరం-రెట్టింపైన ఆత్మవిశ్వాసం పేరుతో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా సీఎం చంద్రబాబు మహిళలతో ముఖాముఖి నిర్వహించారు. రాజధానిలో జెండా విష్కరణ తర్వాత అమరావతి పరేడ్ గ్రౌండ్స్ నుంచి సీఎం క్యాంప్ కార్యాలయం వరకు మహిళలతో కలిసి బస్సులో ప్రయాణించిన సీఎం మహిళ లకు తేనీటి విందు ఇచ్చారు. అనంతరం వారితో ముఖాముఖిలో కుటుంబ పరిస్థితులు, ఆదాయం, ఉపాధి, పిల్లల చదువులు, ఆరోగ్యం, ప్రభుత్వ పథకాల ద్వారా అందుతున్న ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. కాకినాడ జిల్లాకు చెందిన ఓ మత్స్యకార మహిళను చేపల విక్రయానికి ఎక్కడెక్కడికి వెళతారు.. స్త్రీశక్తి పథకం వల్ల ఎంతమేరకు ప్రయోజనం కలుగుతోందని అడిగారు. బస్సు చార్జీల కోసం గతంలో ఖర్చయ్యే డబ్బు ఇప్పుడు మిగులు తోందని.. నెలకు సుమారు రూ.4 వేలు ఆదా అవుతోందని ఆమె తెలిపారు. తనకు మధుమేహం సమస్య ఉందని, ప్రభుత్వం నుంచి అందుతున్న లబ్ధితో మందులు కొనుగోలు చేస్తున్నట్టు చెప్పడంతో సీఎం ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య అలవాట్లు మార్చుకుంటే అనారోగ్య బారినపడకుండా ఉండొచ్చని, ఆరోగ్యం బాగుంటే మందుల ఖర్చు కూడా తగ్గుతుందని ముఖ్యమంత్రి సూచించారు. నంద్యాల నుంచి వచ్చిన ముస్లిం మహిళతో సీఎం మాట్లాడారు. కుటుంబ పరిస్థితులు, పిల్ల ల వివరాలు, ప్రభుత్వ పథకాల ద్వారా అందుతున్న లబ్ధిపై ఆరా తీశారు. స్త్రీ శక్తి పథకం ద్వారా నెలకు సుమారు రూ.1,500 ఆదా అవుతోందని చెప్పారు. స్త్రీశక్తితో పాటు తనకు మొత్తం నాలు గు పథకాల ప్రయోజనాలు అందుతున్నాయని ఆమె వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని కుటుం బ ఆర్థిక పరిస్థితిని మరింత మెరుగుపరుచుకోవాలని సీఎం సూచించారు.



## విద్యార్థినులకూ స్త్రీశక్తి వరం

విద్య కోసం ప్రతిరోజూ ఎంతదూరం ప్రయాణిస్తావు..బస్సు ఛార్జీల కోసం గతంలో ఎంత ఖర్చయ్యేదని ఓ యువతని అడిగి తెలుసుకున్నారు. స్త్రీ శక్తి పథకం విద్యార్థినులకు ఎంతో ఉపయో గపడు తోందని ఆమె తెలిపారు. స్త్రీ శక్తి పథకం వల్ల తన కుటుంబ ఖర్చు తగ్గిందని చెప్పారు. ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన చేనేత మహిళతో సీఎం సంభాషించారు. చేనేత ఉత్పత్తు లకు ముడిసరుకు ఎక్కడి నుంచి తెచ్చుకుంటారని, తయారైన చీరలను ఎలా మార్కెటింగ్ చేస్తున్నారని అడిగారు. ముడిసరుకు కొనుగోలుకు వెళ్లడం, నేసిన చీరలను షాపులకు తీసుకెళ్లి విక్ర యించేందుకు ఉచిత ప్రయాణం ఎంతో ఉపయోగపడుతోందని తెలిపారు. స్త్రీ శక్తితో పాటు నేతన్న సేవలో పథకం ద్వారా అదనపు ఆదాయం వస్తోందని చెప్పారు. గతంలో తన భర్త ఒక్కరే బయటకు వెళ్లి వ్యాపారం చేసేవారని.. ఇప్పుడు తాను కూడా బయటకు వెళ్లడం ద్వారా వ్యాపారాన్ని విస్తరించుకోగలుగుతున్నా మని చేనేత మహిళ వివరించారు. ఇలా ఆదా చేసుకున్న డబ్బునే పెట్టుబడిగా మలుచుకుని వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని సీఎం సూచించారు. మరో యువతి స్త్రీశక్తి పథకం ద్వారా నెలకు సుమారు రూ.3 వేల వరకు ఆదా చేసుకుంటున్నామని తెలిపారు. ప్రయాణ ఖర్చు తగ్గడంతో మిగిలే మొత్తాన్ని కుటుంబ అవసరా లకు వినియోగించుకుంటున్నామని సంతోషం వ్యక్తం చేశారు. మహిళలు ఎక్కువగా సంపాదిస్తున్నారా? పురుషులు ఎక్కువగా సంపాదిస్తున్నారా? అని సీఎం అడగ్గా.. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వినియోగించుకుని మహిళలే ఎక్కువగా సంపాదించే స్థాయికి వస్తున్నారని, తాము మరికొందరికి ఉపాధి కూడా కల్పిం చగలుగుతున్నామని పలువురు మహిళలు తెలిపారు. స్వయం ఉపాధి, చిన్న వ్యాపారాల వైపు అడుగులు వేస్తున్నామని చెప్పారు. ఇంటికే పరిమితం కాకుండా.. ఇప్పుడు మార్కెట్లకు, వ్యాపార కేంద్రాలకు, ఉద్యోగాలకు స్వేచ్ఛగా వెళ్లగలుగుతున్నామని పలు వురు తెలిపారు.

## భవిష్యత్ లక్ష్యాలపై దృష్టి సారించండి..

స్త్రీశక్తి పథకం వల్ల ప్రస్తుతం ఎంత ఆదా అవుతోందనే విషయం తో పాటు.. రాబోయే పదేళ్లలో ఏం సాధించాలనుకుంటున్నారో కూడా సీఎం చంద్రబాబు మహిళలను అడిగారు. కడప జిల్లాకు చెందిన ఓ ముస్లిం మహిళ తన డ్వాక్రా సంఘం ద్వారా రూ.కోటి పెట్టుబడితో వ్యాపారం చేయాలన్నది తన లక్ష్యమని తెలిపారు. విశాఖకు చెందిన ఓ ఉద్యోగిని ఏఐ రంగంలో నైపుణ్యం సాధించి తాను ఎంచుకున్న సాఫ్ట్‌వేర్ రంగంలో అగ్రస్థానానికి చేరుకోవా లనుకుంటున్నట్టు వివరించారు. మహిళల సమాధానాలను ఆసక్తిగా విన్న ముఖ్యమంత్రి లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించే దిశగా కష్టపడాలని సూచించారు. పేద, మధ్య తరగతి కుటుంబాల వాస్తవ పరిస్థితులను తెలుసుకునేందుకే తాను మహి ళలతో నేరుగా మాట్లాడుతున్నానని చెప్పారు. ప్రతిఒక్కరూ 'అను నేను' అనే సంకల్పంతో ముందుకుసాగాలని సూచించారు. మహి ళలు ఆర్థికంగా ఎదిగితే కుటుంబం, సమాజం, రాష్ట్రం అభివృద్ధి చెందు తుందని తాను బలంగా నమ్ముతానని చెప్పారు.





## మహిళల ఆదాయం పెరగాలి..

# ఆరోగ్యం బాగుండాలి

- ఉచిత బస్సు ప్రయాణంతో ఆర్థిక భారం తగ్గింది
- పొదుపు ఉద్యమానికి శ్రీకారం చుట్టింది నేనే
- డ్వాక్రా మహిళల క్రమశిక్షణ దేశానికే ఆదర్శం
- గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌ల నిర్మూలనకు చొరవ తీసుకోవాలి
- రాజకీయ ముసుగులో నేరాలు చేసే వారిని దూరం పెట్టాలి
- స్త్రీ శక్తికి ఏడాది కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- పరేడ్ గ్రౌండ్స్ నుంచి మహిళలతో కలిసి బస్సు ప్రయాణం
- క్యాంపు కార్యాలయంలో వారికి తేనేటీ విందు, ముఖాముఖి





అమరావతి(చైతన్యరథం): మహిళల ఆర్థిక సాధికారతే కుటుం బాల అభ్యున్నతికి మార్గమని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నా రు. మహిళల ఆదాయం పెరగాలని.. ప్రతిఒక్కరి ఆరోగ్యం బాగుండాలని.. అప్పుడే కుటుంబాల్లో సంతోషం వెల్లివిరుస్తుందని చెప్పారు. పేద, మధ్యతరగతి కుటుంబాల స్థితిగతులను తెలుసు కుని బాగా వెనుకబడిన కుటుంబాలను ప్రత్యేక శ్రద్ధతో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. స్త్రీశక్తి ఉచిత బస్సు ప్రయాణ పథకం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భం గా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన 'స్త్రీ శక్తికి సంవత్సరం-రెట్టింపైన ఆత్మగౌరవం' కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. అమరావతి పరేడ్ గ్రౌండ్స్ నుంచి మహిళలతో కలిసి బస్సులో ప్రయాణించి తన క్యాంపు కార్యాలయంలో వారికి తేనేటీ విందు ఇచ్చారు. వివి ధ జిల్లాల నుంచి వచ్చిన వారితో ముఖాముఖి నిర్వహించారు. గతేడాది ఆగస్టు 15న ప్రారంభించిన స్త్రీశక్తి పథకం ద్వారా ఇప్పటివరకు 87 కోట్ల ఉచిత ప్రయాణాలు జరిగాయని తెలిపా రు. రోజుకు సుమారు 24 లక్షల ప్రయాణాలు జరుగుతున్నా యని చెప్పారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలు తమ డబ్బును ఆదా చేసుకుంటున్నారని.. ఆ మొత్తాన్ని కుటుంబ అవసరాలకు, వ్యాపారాలకు వినియోగించుకునే అవకాశం ఏర్పడిందని తెలి పారు. స్త్రీ శక్తి పథకం వల్ల మహిళలకు ప్రయాణ స్వేచ్ఛతో పాటు ఆర్థిక స్వాతంత్ర్యం, ఆత్మవిశ్వాసం పెరిగాయని చెప్పారు. ప్రతి ఒక్కరూ చదువుకుంటే మెరుగైన ఆలోచనలు వస్తాయి.. మంచి ఆలోచనలు వస్తే అభివృద్ధి సాధ్యమవుతుంది.. అందుకే ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికీ తల్లికి వందనం పథకం అమలు చేస్తున్నామని చెప్పారు. ప్రజారోగ్యం మెరుగుపడేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధపెడుతుందని.. ప్రజలు తీసుకోవాల్సిన ఆహారం, ఆరోగ్య అలవాట్లపైనా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. సంజీవని వంటి కార్యక్రమాలతో ప్రజారోగ్యాన్ని కాపా డుతున్నామని చెప్పారు.

**మహిళలే ఎక్కువ సంపాదించే రోజులు వచ్చాయి**

మహిళలను ఒకప్పుడు చిన్నచూపు చూసేవారు..ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది.. మహిళలే ఎక్కువగా సంపాదించే పరిస్థితి వచ్చిందని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను మహిళ లు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. డ్వాక్రా ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించుకుని ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. దీనికి ప్రభుత్వం అండగా నిలు స్తుందని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు డ్వాక్రా సంఘాల ద్వారా పొదుపు ఉద్యమానికి తానే శ్రీకారం చుట్టాననే విషయా న్ని గుర్తు చేశారు. ప్రస్తుతం డ్వాక్రా సంఘాల ద్వారా సుమారు రూ.25 వేల కోట్ల పొదుపు సొమ్ము బ్యాంకుల్లో ఉందని తెలిపారు. బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను మహిళలు క్రమం తప్ప కుండా తిరిగి చెల్లిస్తున్నారని ప్రశంసించారు. కొన్ని పెద్ద కంపెనీ లు కూడా రుణాలు ఎగవేస్తున్న పరిస్థితుల్లో.. డ్వాక్రా మహిళలు మాత్రం తీసుకున్న రుణాలను ఠంచనుగా చెల్లిస్తున్నారని కొనియా డారు. పీ4 విధానం ద్వారా పేద కుటుంబాలకు చేయూతనిస్తూ వారిని ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం పనిచేస్తోం దని వివరించారు.

'అను నేను' సంకల్పంతో ముందుకు...

ప్రతిఒక్కరూ 'అను నేను' అనే సంకల్పంతో తమ కుటుంబాన్ని, తమ గ్రామాన్ని, తమ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే బాధ్యత తీసుకో వాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయన్న సంతృప్తితో ఆగిపోకుండా వాటిని ఆధారంగా చేసుకుని ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. మహిళలు ఉద్యోగాలు, వ్యాపా రాలు, స్వయం ఉపాధి రంగాల్లో మరింత ముందుకురావాలని ఆకాంక్షించారు. రౌడీయిజం, ఫ్యాక్షనిజాన్ని నియంత్రించామని.. ఇప్పుడు గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లను పూర్తిస్థాయిలో నిర్మూలించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గంజాయి నిర్మూలనకు డ్వాక్రా సంఘాలు చొరవ తీసుకోవాలని సూచించారు. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడే వారిని మహిళలు ఒక కంట కని పెడుతూ ఉండాలని సూచించారు. రాజకీయాలను అడ్డం పెట్టుకుని సమాజంలో అశాంతి సృష్టించే వారిని దూరంగా పెట్టే చైతన్యం ప్రతిఒక్కరిలో రావాలని పిలుపునిచ్చారు.



చైతన్యరథం

# లక్షలాది మంది త్యాగఫలం స్వాతంత్ర్యం



- ప్రతి భారతీయుడి గుండెల్లో జాతీయ జెండా ఎగురుతోంది
- ఒకే రాష్ట్రం-ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం
- ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటుకు మిన్నగా బలోపేతం చేస్తాం
- అడ్రస్ లేని వాళ్లం కాదు.. మన కేరాఫ్ అడ్రస్ అమరావతి
- 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం
- కలిసికట్టుగా స్వర్ణాంధ్ర సాధిద్దామని ప్రతినబూనుదాం
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి నారా లోకేష్

విజయవాడ (చైతన్యరథం): కుల, మత, ప్రాంతాలకు అతీతంగా అందరం కలిసి స్వర్ణాంధ్ర సాధనకు ప్రతిన బూనుదామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అజిత్ సింగ్‌నగర్ మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించి అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ రోజు దేశం అంతా ఒక్కటే పండుగ. కులం లేదు, మతం లేదు, ప్రాంతం లేదు. అందరూ కలిసి జరుపుకునే ఒకే ఒక్క పండుగ జెండా పండుగ. ఈ రోజు దేశం మొత్తం జాతీయ జెండా గర్వంగా ఎగురుతుంది. ఆ జెండా మనందరి గుండె చప్పుడు. జెండా పండుగ నాకు ఒక పర్సనల్ ఎమోషన్. ఇక్కడ విద్యార్థులను చూసిన తర్వాత నా స్కూల్ డేస్ గుర్తొచ్చాయి. ఇండిపెండెన్స్ డే వస్తుంది అనగానే స్కూల్ లో హడావుడి ఉండేది. ఫ్రెండ్స్ అంతా కలిసి క్లాస్ రూమ్స్, స్కూల్ ని డెకరేట్ చేసేవాళ్లం. స్కూల్ లో పెట్టే కాంపిటీషన్స్ కోసం స్వాతంత్ర్య సమరయోధుల చరిత్ర గురించి స్టడీ చేసేవాళ్లం. ఫైనల్‌గా ఎవరైనా గెస్ట్ వచ్చి జెండా ఎగరేసినప్పుడు గూస్ బంప్స్ వచ్చేవి. జనగణమన అంటూ జాతీ య గీతం పాడుతూ జాతీయ జెండా ఎగరడం చూసినప్పుడు చాలా గర్వంగా ఉంటుంది. ఆ మూమెంట్ ఈ రోజు మళ్లీ నాకు గుర్తొచ్చింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతి ఇంటిపైన జాతీ య జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఇంటిపైనే కాదు.. ఈ రోజు ప్రతి భారతీయుడి గుండెల్లో జాతీయ జెండా ఎగురుతుందని పేర్కొన్నారు.

### ముమ్వన్నెల జెండా మన ఆత్మ గౌరవం

అహింస ఆయుధంగా స్వాతంత్ర్యం సాధించింది మహాత్మా గాంధీ. కత్తిపట్టి స్వాతంత్ర్యం కోసం పోరాడిన వీర మహిళ రాణీ ఝాన్సీ లక్ష్మీభాయ్. నాకు రక్తం ఇవ్వండి..మీకు స్వాతంత్ర్యం ఇస్తాను అంటూ యువత దేశం కోసం పోరాడేలా చేసింది నేతాజీ సుభాష్ చంద్రబోస్. కోట్లాది మంది పోరాటం మన స్వేచ్ఛ. లక్షలాది మంది త్యాగం మన స్వాతంత్ర్యం. ఎన్టీఆర్ జిల్లా స్వాతం త్ర్య వేడుకల్లో పాల్గొనడం నా అదృష్టం. ఉమ్మడి కృష్ణా జిల్లాకి చెందిన పింగళి వెంకయ్య రూపొందించిన జాతీయ జెండానే ఎగురవేయడం నాకు దక్కిన గౌరవం. బ్రిటీష్ వాళ్ల తుపాకీకి ఎదురు నిలబడిన ధైర్యం పేరు టంగుటూరి ప్రకాశం పంతులు. రంపా రెబలియన్ పేరుతో బ్రిటీష్ వాళ్లకు నిద్ర లేకుండా చేసింది మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు. ఆగస్టు 15 కేవలం ఒక తేదీ కాదు.. మన చరిత్రను గుర్తుచేసే రోజు.. మన భవిష్యత్ నిర్మించిన రోజు.. మూడు రంగుల జెండా మన ఆత్మగౌరవమని ఉద్ఘాటించారు.

### విద్య, కళలకు రాజధాని మన విజయవాడ

బెజవాడ కనకదుర్గమ్మ ఆశీస్సులు ఉంటే మనకి కొండంత బలం. ఈ జిల్లాకి ప్రకృతి ఇచ్చిన గొప్ప వరం కృష్ణా నది. మన సాగు, తాగునీటికి వరం ప్రకాశం బ్యారేజీ. మన బెజవాడ విద్య, కళలకు నిజమైన రాజధాని. ఉండవల్లి గుహలు మన చరిత్ర. కొండపల్లి బొమ్మలు మన కళ. గడిచిన రెండేళ్లు నేను గుంటూరు జిల్లాలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నాను. కానీ ఈ సంవత్సరం మీ అందరికీ అన్న గారు.. నాకు తాత గారు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు పేరు మీద ఉన్న ఎన్టీఆర్ జిల్లా వేడుకల్లో పాల్గొనడం నాకు దక్కిన అరుదైన గౌరవమని ఆనందం వ్యక్తం చేశారు.

### ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తాం

నేను విద్యాశాఖ మంత్రిని అయినప్పుడు ఒక హామీ ఇచ్చాను. ప్రభుత్వ పాఠశాలలకు పూర్వవైభవం తీసుకొస్తానని చెప్పాను. రెండేళ్లు కష్టపడ్డాను. ఇప్పుడు గర్వంగా చెబుతున్నా.. ఈ ఏడాది 1.10 లక్షల మంది విద్యార్థులు ప్రైవేటు నుంచి ప్రభుత్వ పాఠశా లల్లోకి చేరారు. కరిక్యులమ్ మార్చాం. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ పేరుతో స్టూడెంట్ కిట్స్ ఇస్తున్నాం. డొక్కా సీతమ్మ పేరుతో మధ్యా హ్న భోజన పథకం అందిస్తున్నాం. పాఠశాలల్లో రాజకీయాలకు తావులేకుండా చేశాం. పాఠ్యపుస్తకాల దగ్గర నుంచి పాఠశాలల వరకు ఎక్కడా నా ఫొటో లేదు, సీఎం ఫొటో లేదు. దేశ చరిత్రలో మొదటిసారి పదో తరగతి పరీక్షల్లో ర్యాంకులు సాధించిన ప్రభు త్వ పాఠశాలల విద్యార్థుల ఫొటోలతో ప్రకటన ఇచ్చాం. చాగంటి కోటేశ్వరరావును సలహాదారుగా నియమించి విలువలు నేర్పిస్తు న్నాం. మహిళలను గౌరవించడం నేర్పిస్తున్నాం. ఈ సందర్భంగా చాగంటి కోటేశ్వరరావు చెప్పిన ఒక మాట గుర్తొచ్చింది. అమ్మకు చెప్పలేని పని ఏమీ చేయొద్దు అని. వినడానికి సింపుల్.. కానీ చాలా పవర్ ఫుల్. మహిళలను గౌరవిస్తేనే సమాజం బాగుంటుం దని బలంగా నమ్ముతాను అని తెలిపారు.

### యువతలో నైపుణ్యాభివృద్ధికి కృషి చేస్తున్నాం

ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్పం ఉన్న యువత నాకు ఇస్తే.. దేశ తలరాతను మారుస్తానని స్వామి వివేకానంద అన్నారు. ఇప్పుడు నేను అదే ఫాలో అవుతున్నా. నాలుగేళ్లు ఇంజనీరింగ్ చేస్తే ఉద్యోగం రాదు. నాలుగు నెలలు అమీర్ పేటలో కోచింగ్ తీసుకుంటే ఉద్యోగం వస్తుంది. అదే స్కిల్ గ్యాప్. అందుకే నేను పరిశ్రమలు–కాలేజీలను అనుసంధానిస్తున్నాం. పరిశ్రమలు మన ఐటీఐలను అడాప్ట్ చేసుకుని వాళ్లకు కావాల్సిన నైపుణ్యాలను నేర్పిస్తారు. ఉద్యోగాలు వెంటనే వస్తాయి. అలానే ఉన్నత విద్యను కూడా ప్రక్షాళన చేస్తున్నాం. కరిక్యులమ్ మార్చాం. ఇన్నేళ్లుగా లేని ప్రొఫెసర్ రిక్రూట్ మెంట్ చేస్తున్నాం.

### నమో ఆశీస్సులతో రాష్ట్రాభివృద్ధి..మన బ్రాండ్ సీబీఎన్

కేంద్ర ప్రభుత్వం, మన గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ మనం అడిగిన ప్రతి కోరిక తీరుస్తున్నారు. అమరావతిని శాశ్వత రాజధా నిగా గుర్తిస్తూ చట్టం చేశారు. ఇక మనం అడ్రస్ లేనివాళ్లం కాదు.. మన కేరాఫ్ అడ్రస్ అమరావతి. ప్రజారాజధాని అమరా వతి నిర్మాణం కోసం నిధులు ఇచ్చారు. పోలవరం పూర్తిచేయడానికి

(తరువాయి 8లో..)



# లక్షలాది మంది త్యాగఫలం స్వాతంత్ర్యం
















(7వ పేజీ తరువాయి.. )

నిధులు ఇచ్చారు. స్టీల్ ప్లాంట్ కాపాడటం కోసం స్పెషల్ ప్యాకేజీ ఇచ్చారు. విశాఖలో రైల్వే జోన్ ఏర్పాటు చేశారు. స్వాతం త్ర్య దినోత్సవం రోజు మన రాష్ట్ర చరిత్ర గురించి కూడా మాట్లాడు కోవాలి. 1953కి ముందు మనం మద్రాస్ ప్రెసిడెన్సీలో ఉన్నాం. అప్పుడు మన రాజధాని చెన్నై. పొట్టి శ్రీరాములు 58 రోజులు ఆమరణ దీక్ష చేసిన తర్వాత అక్టోబర్ 1, 1953న ఆంధ్రరాష్ట్రం ఏర్పడింది. అప్పుడు మన రాజధాని కర్నూలు. 1956 నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. అప్పుడు మన రాజధాని హైదరా బాద్. 2014లో అశాస్త్రీయంగా రాష్ట్ర విభజన జరిగింది. కట్టుబట్ట లతో మన ప్రయాణం ప్రారంభించాం. ముఖ్యమంత్రి కూర్చోడానికి కనీసం కుర్చీ లేదు. రాజధాని లేదు. జీరో నుంచి ప్రయాణం మొదలుపెట్టాం. ఆ రోజు మనకున్న ధైర్యం ఒక్కటే.. మన బ్రాండ్ సీబీఎన్. 2014 నుంచి 2019 వరకు రాష్ట్రాన్ని గాడిలో పెట్టారు. రాజధాని లేని రాష్ట్రానికి అమరావతిని ఇచ్చాం. కియా, హీరో మోటార్స్, అపోలో టైర్స్ లాంటి సంస్థలను ఏపీకి తీసుకొచ్చాం. కానీ 2019 నుంచి 2024 వరకు ఏం జరిగిందో మీరంతా చూశారని తెలిపారు.

## సీబీఎన్ స్పీడ్ అందుకోలేం

2024లో ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించారు. అప్పటి నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రం కోసం కష్టపడుతున్నారు. ఆయన వయసు 76 సంవత్సరాలు. ఆయనలో ముగ్గురు 25 ఏళ్ల కుర్రాళ్లు, ఏడాది వయసున్న బాబు ఉన్నారని నేను సరదాగా అంటాను. ఆయన స్పీడ్ అందుకోవడం ఎవరివల్లా కాదు. కేబినెట్ లో చాలా మంది యువకులు ఉన్నారు కానీ సీబీఎన్ గారి బుల్లెట్ స్పీడ్ అందుకోవడం చాలా కష్టం. నేను గూగుల్ తీసుకొచ్చాను అనే ఆనందంతో ఆయన దగ్గరికి వెళ్లాను. ఈ రోజు మనకి ఫుల్ మార్క్స్ అనే ఫీలింగ్ లో వెళ్లాను. ఆయన వెరీగుడ్.. బాగా చేశారు అని నెక్స్ట్ మినిట్లే నెక్స్ట్ ఏంటి అన్నారు.

## అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం

ఎన్ని ఇబ్బందులున్నా ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటున్నాం. రెండేళ్లలో సుపరిపాలన అందించాం. సంక్షేమం–అభివృద్ధి మనకి జోడెద్దుల బండి. పెన్షన్, తల్లికి వందనం, దీపం పథకం, స్త్రీశక్తి, అన్నదాత సుఖీభవ, చేనేతలకు ఉచిత విద్యుత్, మత్స్యకార భరోసా అందిస్తున్నాం. అన్నా క్యాంటీన్లు ఏర్పాటుచేశాం. మెగా డీఎస్సీ ద్వారా 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశాం. 6 వేల కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేశాం. 10 వేల పోస్టులతో జాబ్ క్యాలెండర్ విడు దల చేశాం. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం. ప్రతి వంద రూపాయల పెట్టుబడుల్లో ఏపీకి రూ. 25 వస్తున్నాయి. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్, ఫైటర్ జెట్స్ కంపె నీలు, టీసీఎస్, ఇన్ఫోసిస్, కాగ్నిజెంట్, రాయల్ ఎన్ ఫీల్డ్.. ఇలా వెయ్యి మెగా ప్రాజెక్ట్స్ ఏపీకి చిరునామాగా చేశామని వివరించారు.

## 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనేది నా లక్ష్యం

నేను పాదయాత్రలో మోహన అనే మహిళను కలిశాను. ఆమె 30 ఏళ్లుగా రోడ్డు పక్కన బోండాలు వేస్తూ పిల్లలను చదివించారు. ప్రభుత్వం నుంచి మీరు ఏం కోరుకుంటున్నారని అడిగినప్పుడు ఆమె ఒకటే అన్నారు.. నాకు సంక్షేమ కార్యక్రమాలు వద్దు, నా ఇద్దరి పిల్లలకు ఉద్యోగాలు వచ్చేలా కంపెనీలు తీసుకురండి చాలు అన్నారు. ఆవిడ మాటల నుంచి పుట్టిన ఆలోచనే 20 లక్షల ఉద్యోగాలు. నేను, మన గౌరవ సీఎం ప్రపంచం మొత్తం తిరిగి కంపెనీలు తీసుకువస్తున్నాం. 20 లక్షల ఉద్యోగాలు కల్పించాల నేది నా లక్ష్యం. ఉద్యోగాలు కల్పించడం నా బాధ్యత. కష్టపడి పనిచేయడం మీ బాధ్యత అని పేర్కొన్నారు.

## సింగపూర్‌ను ఆదర్శంగా తీసుకుని ఎదుగుదాం

దేశభక్తి ఎంత ముఖ్యమో.. రాష్ట్ర భక్తి కూడా అంతే ముఖ్యం. మీకు ఒక చిన్న ఉదాహరణ చెబుతాను. 1965, ఆగస్టు 9న మలేషియా నుంచి సింగపూర్ విడిపోయింది. ఒక చిన్న మత్స్యకార దేశం. మన రాష్ట్రానికి ఉన్న సహజ వనరులు కూడా లేవు. కానీ ఒక నాయకుడు ఆ దేశ చరిత్రను మార్చారు. ఆయనే అప్పటి సింగపూర్ ప్రధానమంత్రి లీ క్వాన్ యూ. మన నిలబడతాం, ఈ దేశాన్ని మనమే స్వయంగా నిర్మించుకుంటాం అని లీ క్వాన్ యూ అన్నారు. ఆయన దేశ ప్రజలకి కొన్ని విషయాలు చెప్పారు. ఇతరు లను నిందించడం ఆపాలని, మరింత కష్టపడి పనిచేయాలని, క్రమశిక్షణతో ఉండాలని, దీర్ఘకాలికంగా ఆలోచించాలని, మీ దేశంపై విశ్వాసం ఉంచాలని, అందరం కలిసి దేశాన్ని నిర్మిద్దామని చెప్పారు. అక్కడి నుంచి ప్రయాణం ప్రారంభిస్తే.. ఇప్పుడు ప్రపం చంలోనే అభివృద్ధి చెందిన దేశాలలో ఒకటిగా నిలిచింది. ప్రపం చంలోనే తక్కువ జనాభా ఉన్న 28వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. అలాంటి గొప్ప ఆలోచనలు ఉన్న నాయకత్వం మనకి కూడా ఉంది. దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రంలో సీఎం చంద్రబాబు మనకోసం అహర్నిశలు కష్టపడుతున్నారని తెలిపారు.

## 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం



ఒక చిన్న దేశం అద్భుతాలు చేసినప్పుడు.. మనం చేయలేమా? ఇంకెంత కాలం మనం ఉద్యోగాలు, ఉపాధి కోసం వేరే రాష్ట్రాలు వెళ్లాలి? సింగపూర్‌ను ఆదర్శంగా తీసుకుని మనం అభివృద్ధి చెందుదాం. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై అభివృద్ధి నాలో కసి పెంచుతుంది. కేవలం హైదరాబాద్ చెన్నై కాదు.. ఒక అమరా వతి, ఒక విశాఖపట్నం, ఒక కర్నూలుని అద్భుతంగా అభివృద్ధి చేయాలని నాలో కసి ఉంది. మన ముఖ్యమంత్రికి విజన్ ఉంది. 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారడమే మన లక్ష్యం. కుల,మత, ప్రాంతాలకు అతీతంగా అందరి లక్ష్యం ఒక్కటే కావాలి.. అది స్టేట్ ఫస్ట్. అన్ని రంగాల్లో ఏపీ నెం.1 కావాలని ఆకాంక్షించారు.

## స్వర్ణాంధ్రను నిర్మిద్దాం

స్వాతంత్ర్యం పెద్దలు సాధించారు...స్వర్ణాంధ్ర మనందరం కలిసి సాధిద్దాం. ఈ జాతీయ జెండా సాక్షిగా మనం ఒక ప్రమాణం చేద్దాం. నేను కుల, మత, ప్రాంతాలకు అతీతంగా రాష్ట్ర అభివృద్ధి లో భాగస్వామిని అవుతాను, నా రాష్ట్రాన్ని నెం.1గా నిలబెట్టడానికి బాధ్యతగా ఉంటాను అని ప్రమాణం చేద్దాం. స్వర్ణాంధ్ర విజన్‌కి తగ్గట్టుగా ఎన్టీఆర్ జిల్లా అన్ని రంగాల్లో బాగా అభివృద్ధి చెందు తోందని వివరించారు.






# నర నరాన ఉప్పొంగిన దేశభక్తి

- విజయవాడలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు
- ఆకట్టుకున్న వివిధ శాఖల శకటాల ప్రదర్శన
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- విశిష్ట సేవలు అందించిన సిబ్బందికి పతకాలు
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి లోకేష్



విజయవాడ (చైతన్యరథం): ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అజిత్ సింగ్‌నగర్‌లోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆద్యంతం ఆహ్లాదభరిత వాతావరణంలో జరిగాయి. ముఖ్యఅతిథిగా మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. జెండా ఆవిష్కరణ అనంతరం వివిధ ప్రభుత్వ విభాగాల ఆధ్వర్యంలో నిర్వహించిన శకటాల ప్రదర్శన, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్ర మాలు, వివిధ విన్యాసాలు ప్రతిఒక్కరినీ ఆకట్టుకున్నాయి. ముందుగా పోలీస్, హోంగార్డ్, స్కాట్స్ అండ్ గైడ్స్, గర్ల్స్, జీఎన్‌ఎం, యూత్ రెడ్ క్రాస్, మై భారత్, యూత్ బ్రెం బ్యాంక్ కంటిజెంట్ లోకేష్‌కు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం రాష్ట్ర ప్రగతిని సూచిస్తూ వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో శకటాలు ప్రదర్శించారు. శ్రీకనకదుర్గ అమ్మవారి శకటం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శకటం, పంచాయతీ రాజ్ శాఖ శకటం, గ్రామీణాభివృద్ధి శకటం, జిల్లా నీటి యాజమాన్య సంస్థ- జలవనరుల శాఖ శకటం, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ శకటం, వ్యవసాయ శాఖ శకటం, పశుసంవర్థక, ఉద్యానశాఖ, సూక్ష్మ సేద్య పథకం శకటం, పౌరసరఫరాల శాఖ శకటం, పాఠశాల విద్యాశాఖ-సమగ్ర శిక్ష శకటం, వైద్య, ఆరోగ్యశాఖ శకటం, రవాణశాఖ శకటం, పరిశ్ర మల శాఖ శకటం, అటవీశాఖ శకటం, విజయవాడ నగరపాలక సంస్థ శకటం, ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ డ్రోన్ నిఘా శకటం ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాలల విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, వివిధ విన్యాసాలు అలరించాయి. వివిధ ప్రభుత్వ విభాగాల్లో విశిష్ట సేవలు అందించిన సిబ్బందికి పతకాలు, ప్రశంసాపత్రాలు అందజేశారు.





















## లోక్‌భవన్‌లో ఎట్ హోమ్ కార్యక్రమం

**పాల్గొన్న సీఎం చంద్రబాబు, మంత్రులు**

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడ లోక్ భవన్‌లో గవర్నర్ అబ్దుల్ నజీర్ ఎట్ హోం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులకు ఆత్మీయంగా ఆహ్వానం పలికారు. అతిథులకు గవర్నర్ దంపతులు తేనేటి విందు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు హాజరయ్యారు.





# దానయ్య కుటుంబానికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా పరామర్శ

***- పార్టీ తరపున రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందజేత***

పలాస (చైతన్యరథం): శ్రీకాకుళం జిల్లా పలాసలో ఇటీవల వైసీపీ నేత, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు కుమారుడు ఆరవ్ నడిపిన బైక్ ఢీకొని మృతి చెందిన గౌర్రెల కాపరి దానయ్య కుటుంబాన్ని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు శనివారం పరామర్శించారు. దానయ్య కుటుంబ సభ్యులను ఓదార్చి, కుటుంబానికి తెలుగుదేశం పార్టీ తరపున రూ.5 లక్షల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ బాధిత కుటుంబం కష్టాల్లో ఉన్న సమయంలో అండగా నిలవాల్సింది పోయి, నేరస్తులకు అండగా నిలిచిన జగన్ రెడ్డి తీరును ఆక్షేపించారు. గొడ్డలి పార్టీ అధినేత జగన్ రెడ్డికి మనుషుల ప్రాణాలంటే లెక్కలేనితనంగా ఉందన్నారు. అధికారంలో ఉన్నప్పుడు బాధితుల సమస్యలను పట్టించుకోని వైసీపీ నేతలు ఇప్పుడు మొసలి కన్నీరు కార్చడం ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నమేనని విమర్శించారు. దానయ్య కుటుంబానికి కూటమి ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



# ఉత్తమ ఉపాధ్యాయులకు ఫిన్లాండ్‌లో శిక్షణ



- **రేపటి నుంచి ఎనిమిది రోజుల పాటు పర్యటన**
- **టుర్కు యూనివర్సిటీలో ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్**
- **ప్రపంచస్థాయి అత్యుత్తమ బోధనా పద్ధతులపై అవగాహనే లక్ష్యం**
- **ఉత్తమ బోధనా పద్ధతులను రాష్ట్రంలో అమలు చేసేలా రోడ్ మ్యాప్**
- **ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ కోసం మంత్రి లోకేష్ వ్యూహాత్మక కృషి**

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్‌ను దేశానికే తలమానికంగా తీర్చిదిద్దేందుకు విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలోని ఉత్తమ ఉపాధ్యాయులకు విద్యారంగంలో గ్లోబల్ లీడర్లుగా తీర్చిదిద్దే ప్రక్రియను ప్రారంభించింది. ఇందులో భాగంగా ఈ ఏడాది ఏప్రిల్‌లో 37 మందిని సింగపూర్ పంపించిన రాష్ట్ర ప్రభుత్వం తాజాగా మరో 29 మందిని ఫిన్లాండ్ పంపించేందుకు ఏర్పాట్లు చేసింది. ఆగస్టు 17 నుంచి 26వ తేదీ వరకు 8 రోజుల పాటు ఉత్తమ ఉపాధ్యాయులు ఫిన్లాండ్‌లో పర్యటించనున్నారు. ఫిన్లాండ్ విద్యారంగంలోని ఉత్తమ బోధనా పద్ధతులను అధ్యయనం చేసి రాష్ట్రంలో సహ ఉపాధ్యాయులకు తర్ఫీదు ఇచ్చేలా ఈ కార్యక్రమాన్ని డిజైన్ చేశారు. అంతర్జాతీయ వృత్తిపర అభివృద్ధి కార్యక్రమం పేరిట ఏపీ ప్రభుత్వం ఒక మార్గదర్శక కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా 2026 సంవ త్సరంలో రాష్ట్రవ్యాప్తంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 29 మంది టీచర్లను ఫిన్లాండ్ టుర్కు విశ్వవిద్యాలయంలో నిర్వహించే ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లో పాల్గొనే అవకాశం కల్పించడం ద్వారా వారికి అంతర్జాతీయ అనుభవాన్ని అందించాలని నిర్ణయించారు.

### ప్రపంచస్థాయి బోధనా పద్ధతులపై అధ్యయనం

ప్రపంచస్థాయి విద్యా విధానాలు, వినూత్న బోధనా పద్ధతులను ప్రత్యక్షంగా అర్థం చేసుకోవడానికి ఉపాధ్యాయులకు అవకాశం కల్పించడం, తద్వారా రాష్ట్రంలో బోధన, అభ్యసన నాణ్యతను బలోపేతం చేయడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యం. ఫిన్లాండ్‌లోని టుర్కు విశ్వవిద్యాలయంతో కలిసి జాయ్ అండ్ ప్లే పద్ధతి ద్వారా... ప్రారంభ బాల్య విద్య, ప్రాథమిక విద్యలో వృత్తిపర శిక్షణా కార్యక్రమాన్ని రూపొందించారు. ఈ కార్యక్రమం ఫిన్లాండ్‌లోని అత్యుత్తమ విద్యా వ్యవస్థ ద్వారా మన ఉపాధ్యాయుల వృత్తిపర సామర్థ్యాలను పెంపొం దించడంపై దృష్టి సారిస్తుంది. ఇందులో బాల-కేంద్రిత అభ్యసన, ఆనందదాయక బోధన, ఆట ఆధారిత విద్య వంటి వినూత్న తరగతి గది బోధనా పద్ధతులకు ప్రాధాన్యత ఇస్తారు. మూడు దశల్లో ఈ ప్రోగ్రామ్‌ను అమలుచేసే విధంగా కార్యక్రమానికి రూపకల్పన చేశారు.

### మూడు దశల్లో ఉపాధ్యాయులకు శిక్షణ

మొదటి దశ - ఓరియంటేషన్ విజయవాడలో నాలుగురోజుల ప్రత్యక్ష శిక్షణా కార్యక్రమం ఇప్పటికే పూర్తయింది. ముగ్గురు ఫిన్నిష్ నిపుణులు ఈ శిక్షణ నిర్వహించారు. ఫిన్నిష్ విద్యా వ్యవస్థ, బోధనా పద్ధతులు, డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ వర్క్, మెంటరింగ్ కార్య కలాపాలను పరిచయం చేశారు. రెండో దశలో ఫిన్లాండ్‌లో ప్రత్యక్ష కార్యక్రమం (ఆగస్టు 17-26, 2026). ఫిన్లాండ్‌లోని టుర్కు, రౌమాలో ఎనిమిది రోజుల ప్రత్యక్ష బోధన, అభ్యసన అనుభవాలను అందిస్తారు. తరగతి గదుల పరిశీలన, ప్రదేశ సందర్శనలు, ప్రారంభ బాల్య విద్యా కేంద్రాలు, ఉపాధ్యాయ శిక్షణా పాఠశాలల్లోని విద్యావేత్తలతో సంభాషణలు ఇందులో ఉంటాయి. మూడోదశలో ఆన్‌లైన్ మెంటరింగ్, ప్రాజెక్ట్ మద్దతు ఉంటాయి. శిక్షణ అనంతరం ఆన్‌లైన్ మెంటరింగ్ సెషన్లు. పాఠశాల ఆధారిత ప్రాజెక్టుల అభివృద్ధి, అమ లు, బోధన మెరుగుదలపై దృష్టి. విశ్వవిద్యాలయ మెంటర్లు మూడు నిర్మాణాత్మక ఆన్‌లైన్ మెంటరింగ్ సెషన్ల ద్వారా నిరంతర మార్గదర్శనం చేసి, మద్దతు అందిస్తారు.

### కార్యక్రమం ముఖ్య లక్ష్యాలు

అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన విద్యా విధానాలు, బోధనా పద్ధతుల ద్వారా బేసిక్ అభ్యసన సూత్రాలు, విజ్ఞానం, నైపుణ్యాలపై అవగాహనను బలోపేతం చేయడం. అంతర్జాతీయ విద్యా విధానాలు, తరగతి గది వాతావరణాలు, సాంస్కృతిక దృక్పథాలపై అవగాహన కల్పించడం, డిజిటల్ సాధనాలు, అభ్యసన వనరులను సమర్థవంతంగా ఉపయోగించడాన్ని పెంపొందించడం. విద్యావేత్త లు, పాఠశాల విద్య లీడర్లలో నాయకత్వం, మెంటరింగ్ సామర్థ్యాలను అభివృద్ధి చేయడం, అభ్యసన, ఆనందం, శ్రేయస్సును ప్రోత్సహిం చే వినూత్న పాఠశాల సంస్కృతులను ప్రోత్సహించడం. బాల-కేంద్రిత, ఆనందదాయక బోధనా పద్ధతుల ద్వారా విద్యార్థుల అభ్యసన ఫలితాలను మెరుగుపరచడానికి ఒక రోడ్‌మ్యాప్‌ను రూపొందించడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యాలు.

### ఫిన్లాండ్ శిక్షణతో ఉపయోగం ఏమిటి?

ఈ కార్యక్రమంలో పాల్గొనే వారు ఫిన్లాండ్‌లోని ప్రారంభ బాల్య విద్య, ప్రాథమిక విద్య (ఫిన్లాండ్‌లో 1 నుంచి 6 తరగతులు) విధానంపై పరిచయం పొందుతారు. పాల్గొనే వారు శిక్షణ పూర్తయి స్వస్థలాలకు చేరుకున్నాక తమ సొంత అభివృద్ధి ప్రాజెక్ట్‌ను రూపొందిస్తారు. ఇందులో వారు ఫిన్నిష్ బోధనా విధానాలు, పద్ధతులను పరిశీలించి, వాటిని తమ పాఠశాలలు, తరగతి గదులు, అభ్యసన వాతావరణం లో అమలు చేస్తారు. కార్యక్రమంలో రూపొందించిన పాఠశాల-ఆధారిత అభివృద్ధి ప్రాజెక్టులను పాల్గొనేవారు తొలుత తమ తమ పాఠశాలల్లో అమలు చేస్తారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు జిల్లా, మండల స్థాయిలలో తోటి ఉపాధ్యాయులకు రీసోర్స్ పర్సన్లుగా, మెంటర్లుగా వ్యవహరిస్తారు. ఫిన్నిష్ విద్యావ్యవస్థ నుంచి నేర్చుకున్న ముఖ్య అంశాలను ఆంధ్రప్రదేశ్ విద్యా వాతావరణానికి అనుగుణంగా మార్చి అమలు చేస్తారు. ఎంపిక చేసిన పాఠశాలల్లో ఆటపాటలు, ఆనందదాయక అభ్యసనపై ప్రదర్శన తరగతి గదులు, ఆదర్శ పద్ధతులను ఏర్పాటు చేస్తారు. ప్రాజెక్ట్ అమలును పర్యవేక్షించడానికి, ఫలితాలను నమోదు చేయడానికి కాలానుగుణంగా సమీక్ష సమావేశాలు నిర్వహిస్తారు. విజయవంతమైన బోధనా పద్ధతులను సంకలనం చేసి వృత్తిపర అభ్యసన సంఘాల ద్వారా పాఠశాలల్లో ప్రచారం చేస్తారు. ఉపాధ్యాయులు బాల-కేంద్రిత, ఆట-ఆధారిత, కార్యాచరణ-ఆధారిత విధానాలను తరగతి గది బోధనలో అను సంధానించేందుకు ప్రోత్సహిస్తారు. రాష్ట్రవ్యాప్త ఉపయోగం కోసం వినూత్న బోధనా పద్ధతులు, అభ్యసన వనరుల డిపాజిటరీని అభివృద్ధి చేస్తారు. విద్యార్థుల నిమగ్నత, అభ్యసన ఫలితాలు, శ్రేయస్సులో మెరుగుదలపై ప్రభావవంతమైన అంచనా అధ్యయనాలు చేపడతారు. ఈ కార్యక్రమ ఫలితాలు ఫౌండేషనల్ లెర్నింగ్‌ను బలోపేతం చేయడానికి, అందరికీ ప్రపంచ ప్రమాణాలతో కూడిన, ఆనందదాయ కమైన, సమగ్ర విద్యను అందించాలనే ఆంధ్రప్రదేశ్ దార్శనికతను ముందుకు తీసుకెళ్లడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుంది.

# టీడీపీ కేంద్ర కార్యాలయంలో లాల్‌జాన్ బాషా వర్ధంతి కార్యక్రమం

**- టీడీపీ నేతల ఘన నివాళి**





అమరావతి (చైతన్యరథం): మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ ఎంపీ, సీనియర్ టీడీపీ నాయకుడు లాల్‌జాన్ బాషా వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. లాల్‌జాన్ బాషా సేవలను స్మరించుకుంటూ ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, శాసనమండలి విప్ వేపాడ చిరంజీవి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పర్చూరి అశోక్‌బాబు, ఏపీ హజ్ కమిటీ చైర్మన్ హసన్ బాషా, శ్రీశైలం ఆలయ బోర్డు సభ్యులు ఏవీ రమణ, మీడియా కోఆర్డినేటర్ ధారపనేని నరేంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. లాల్‌జాన్ బాషా తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం అనేక విధాలుగా కృషి చేసిన నిబద్ధత కలిగిన నాయకుడని కొనియాడారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తూ, ప్రజలతో మమేకమై పార్టీకి అండగా నిలిచారని గుర్తు చేశారు. టీడీపీలో సామాన్య కార్యకర్త నుంచి నాయకుడి వరకు ప్రతి ఒక్కరికీ తమ అభిప్రాయాలను వ్యక్తం చేసే స్వేచ్ఛ, స్వాతంత్ర్యం ఉంటుందని పల్లా శ్రీనివాసరావు అన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు టీడీపీ ఎప్పుడూ గుర్తింపు, గౌరవం ఇస్తుందని తెలిపారు. లాల్‌జాన్ బాషా పార్టీ పట్ల చూపిన నిబద్ధత, క్రమశిక్షణ, ప్రజా సేవా దృక్పథం నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. ముఖ్యంగా యువత ఆయన జీవితాన్ని, రాజకీయ ప్రస్థానాన్ని ఆదర్శంగా తీసుకుని ప్రజా సేవలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. టీడీపీ కోసం అంకితభావంతో పనిచేసిన నాయకుల సేవలను పార్టీ ఎప్పటికీ మరచిపోదని పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. వారి ఆశయాలను కొనసాగిస్తూ పార్టీని మరింత బలోపేతం చేయడం, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే వారికి ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. లాల్‌జాన్ బాషా పార్టీకి చేసిన సేవలను ఇతర నాయకులు కూడా ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆయనతో తమకున్న అనుబంధాన్ని, పార్టీ కోసం ఆయన చేసిన కృషిని స్మరించుకున్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పాల్గొని లాల్‌జాన్ బాషా చిత్రపటానికి నివాళులర్పించారు.









# ప్రజాస్వామ్య పరిరక్షణే స్వాతంత్ర్య సమరయోధులకు నిజమైన నివాళి



- **దేశ విభజన విషాదాన్ని, త్యాగధనుల పోరాటాన్ని మరవద్దు**
- **ప్రజాస్వామ్య విలువలను కాపాడటమే ఈ తరం కర్తవ్యం**
- **దేశభక్తి స్ఫూర్తితో స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 సాధనే లక్ష్యం**
- **టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఉద్ఘాటన**
- **టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య వేడుకలు**
- **32 మీటర్ల ఎత్తైన ఎలక్ట్రానిక్ జాతీయ జెండా ఆవిష్కరణ**

అమరావతి (చైతన్యరథం): మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. దేశభక్తి, జాతీయ స్ఫూర్తి వెల్లివిరిసేలా నిర్వహించిన ఈ వేడుకల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా ముందుగా జాతీయ భావాన్ని చాటేలా 'వందేమాతరం' గీతాన్ని ఆలపించారు. దేశంలో ఎక్కడలేని విధంగా 32 మీటర్ల ఎత్తైన ఎలక్ట్రానిక్ జాతీయ జెండాను టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆవిష్కరించారు. అనంతరం 30 మీటర్ల ఎత్తైన తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. జాతీయ జెండా ఆవిష్కరణ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు గౌరవప్రదంగా జాతీయ గీతాన్ని ఆలపించి దేశభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి విప్ వేపాడ చిరంజీవి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పర్చూరి అశోక్ బాబు, ఏపీ హజ్ కమిటీ ఛైర్మన్ హసన్ బాషా, శ్రీశైలం ఆలయ బోర్డు సభ్యులు ఏవీ రమణ, అన్నవరం దేవస్థానం డైరెక్టర్ రావిపాటి సత్యనారాయణ, మీడియా కోఆర్డినేటర్ ధారపనేని నరేంద్రబాబు, నేతలు ధారునాయక్, సుకవాసి శ్రీనివాస్, సత్యవాణి, కుక్కల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్రం కోసం తమ జీవితాలను అర్పించిన మహనీయుల త్యాగాలను ప్రతి తరం గుర్తుంచుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రతి ఏడాది స్వాతంత్ర దినోత్సవాన్ని జరుపుకోవడం వెనుక ఉన్న అసలు ఉద్దేశం వారి త్యాగాలను స్మరించుకోవడమేనని పేర్కొన్నారు. స్వాతంత్రం వచ్చిన ఆనందంతో పాటు దేశ విభజన సమయంలో కోట్లాది మంది అనుభవించిన విషాదాన్ని కూడా మరచిపోకూడదన్నారు. కట్టుబట్టలతో స్వస్థలాలు విడిచి వలస వెళ్లిన కుటుంబాలు, లక్షలాది మంది ప్రాణాలు కోల్పోయిన విషాద గాథ కూడా భారత చరిత్రలో భాగమేనని చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడటం ఈ తరానికి అతిపెద్ద బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. ఒకప్పుడు విదేశీ పాలకులతో పోరాడితే, నేడు ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ అధికారాన్నే పరమావధిగా భావించే మనస్తత్వాలతో పోరాడాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. అలాంటి వారికి ప్రజలే ప్రజాస్వామ్యబద్ధంగా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. నాయకత్వాన్ని ఎన్నుకునే సమయంలో ప్రజలు ఎంతో అప్రమత్తంగా ఉండాలని, ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం ఏ విధంగా అథోగతి పాలైందో అందరూ చూశారని అన్నారు. అధికారం ఎవరి చేతిలో పెడుతున్నామన్నది ప్రజలు లోతుగా ఆలోచించాలని సూచించారు. గత రెండేళ్లుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజాస్వామ్య విలువలను పరిరక్షిస్తూ రాష్ట్ర పునర్నిర్మాణం జరుగుతోందని పల్లా పేర్కొన్నారు.

ఇదే స్ఫూర్తితో 2047 నాటికి స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యాన్ని సాధించే వరకు టీడీపీ నిరంతరం కృషి చేస్తుందని చెప్పారు. సమసమాజ నిర్మాణం, మత సామరస్యం, ప్రజాస్వామ్య పరిరక్షణే స్వాతంత్ర సమరయోధులకు నిజమైన నివాళి అని ఆయన అన్నారు. జాతీయ జెండా కేవలం ఒక చిహ్నం కాదని, దేశం మనకు ఏమిచ్చిందన్నది కాకుండా మనం దేశానికి, రాష్ట్రానికి ఏమిచ్చామన్న ఆత్మపరిశీలనకు అది ప్రతీక అని వివరించారు. దేశ, రాష్ట్ర, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ, స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తిని కొనసాగిస్తూ స్వర్ణాంధ్ర నిర్మాణంలో ముందుండే బాధ్యతను టీడీపీ నిర్వర్తిస్తుందని పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని కార్యక్రమానికి హాజరైన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు పరస్పరం స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. జాతీయ పండుగను పురస్కరించుకుని కేంద్ర కార్యాలయంలో ఆనందోత్సాహాల మధ్య వేడుకలు ఘనంగా జరిగాయి.

చైతన్యరథం

# స్త్రీ శక్తితో మహిళలకు ఆర్థిక భరోసా

- ఏడాదిలో ఆర్టీసీలో 70 కోట్ల మంది మహిళల ఉచిత ప్రయాణం
- మహిళలతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన మంత్రి నిమ్మల రామానాయుడు



పాలకొల్లు (చైతన్యరథం): మహిళల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా రాష్ట్రంలో ఏడాది కాలంలో 70 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించారని తెలిపారు.

స్త్రీ శక్తి పథకం అమలుకు ఏడాది పూర్తయిన సందర్భంగా పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు మండలం శివదేవుని చిక్కాల గ్రామం నుంచి పాలకొల్లు ఆర్టీసీ బస్టాండ్ వరకు బస్సులో మహిళలతో కలిసి మంత్రి ప్రయాణించారు. ఈ సందర్భంగా మహిళలతో మమేకమై పథకం ద్వారా వారికి కలుగుతున్న ప్రయోజనాలు, వారి అనుభవాలు, ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉచిత ప్రయాణం వల్ల కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గడంతో పాటు, అవసరమైన పనులు, వైద్య సేవలు, ఇతర కార్యక్రమాల కోసం స్వేచ్ఛగా ప్రయాణించగలుగుతున్నామని మంత్రికి మహిళలు వివరించారు. శివదేవుని చిక్కాల గ్రామం నుంచి బయలుదేరిన బస్సు బల్లిపాడు, దగ్గులూరు, లంకలకోడేరు, భగ్గేశ్వరం, పూలపల్లి గ్రామాల మీదుగా పాలకొల్లు చేరుకుంది. ప్రతి గ్రామంలోనూ మంత్రి నిమ్మలకు మహిళలు స్వాగతం పలికి హారతులు ఇచ్చారు. పాలకొల్లు ఆర్టీసీ బస్టాండ్‌లో మహిళలను పలకరించి ప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాల అమలుపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలపై మహిళలు సంతృప్తి వ్యక్తం చేయడం ఆనందంగా ఉందని మంత్రి తెలిపారు. మహిళలు, విద్యార్థినులు మంత్రితో సెల్ఫీలు దిగారు.

**మహిళల ఆర్థిక సాధికారతకు పెద్దపీట వేస్తూ..**

మహిళల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని నిమ్మల పేర్కొన్నారు. మహిళల అభివృద్ధికి నాడు ఎన్టీఆర్ నుంచి నేడు చంద్రబాబు వరకు అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేశారని తెలిపారు. నాడు ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారని, ప్రపంచంలోనే తొలిసారిగా మహిళల ఆర్థిక సాధికారతకు డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసిన ఘనత చంద్రబాబుకు దక్కుతుందని అన్నారు.

మహిళలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు రాజకీయంగా ప్రాతినిధ్యం కల్పించేలా రిజర్వేషన్లను అమలు చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా ప్రతి కుటుంబానికి, ప్రతి మహిళకు చేరినప్పుడే వాటికి నిజమైన అర్థం ఉంటుందన్నారు.

**అరాచక రాజకీయాలకు చరమగీతం పాడాలి**

రాష్ట్రంలో అధికారంలోకి వస్తే 'రప్పా రప్పా' అంటూ గొడ్డలితో పొట్టేలు తలకాయ నరికినట్లు నరుకుతామంటూ అరాచక వ్యాఖ్యలు చేస్తున్నది గొడ్డలి పార్టీ అని మంత్రి విమర్శించారు. జగన్ రాష్ట్రంలో అరాచక శక్తిగా తయారయ్యారని ఆరోపించారు. దాడులకు పాల్పడిన గొడ్డలి పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులను, బ్లేడ్, గంజాయి, బెట్టింగ్ వ్యవహారాల్లో ఉన్నవారిని ఆ పార్టీ అధినేత పరామర్శిస్తున్నారని విమర్శించారు. గొడ్డలి పార్టీ, ఆ పార్టీ అధ్యక్షుడు జగన్ తమకు అవసరం లేదని ప్రజలే తిరస్కరించాలని పిలుపునిచ్చారు. మహిళలకు ఉచిత ప్రయాణం నుంచి ఆర్థిక సాధికారత వరకు.. కూటమి ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

# బాలుడి కోరిక మేరకు పార్కు ఏర్పాటు

- రూ.1.40 కోట్లతో రేబాల పార్కు, ఏసీ కమ్యూనిటీ హాల్, జిమ్ ప్రారంభం
- మాది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం
- మంత్రి నారాయణ స్పష్టీకరణ
- పార్కులో చిన్నారులతో సరదాగా గడిపిన మంత్రి
- కోలాటంతో స్వాగతం పలికిన చిన్నారులు



నెల్లూరు (చైతన్యరథం): ఎన్నికల ప్రచారంలో ఓ చిన్నారి చేసిన విజ్ఞప్తిని గుర్తుపెట్టుకుని అధికారంలోకి వచ్చిన తరువాత పార్కును ఏర్పాటు చేసి రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట నిలబెట్టుకున్నారు. నెల్లూరు సిటీ నియోజకవర్గంలో కొనసాగుతున్న "పార్కుల పండుగ"లో భాగంగా 8వ డివిజన్‌లో రూ.1.40 కోట్లతో అభివృద్ధి చేసిన రేబాల పార్కు, ఏసీ కమ్యూనిటీ హాల్, ఏసీ జిమ్‌ను శనివారం ప్రారంభించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పార్కు వద్ద ఏర్పాటు చేసిన కేక్‌ను మంత్రి కట్ చేశారు. అనంతరం చిన్నారులతో కలిసి ఆటలాడుతూ, వారికి చాక్లెట్లు పంచుతూ సరదాగా గడిపారు. తమ ప్రాంతంలో పార్కు ఏర్పాటు చేయాలన్న కోరికను నెరవేర్చిన మంత్రికి చిన్నారులు కోలాటంతో ఘన స్వాగతం పలికారు. స్థానిక మహిళలు బూడిద గుమ్మడికాయలతో మంత్రికి దిష్టి తీసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు సర్వేపల్లి కాలువ కట్టపై ప్రచారం నిర్వహించిన సమయంలో పండు అనే బాలుడు శిథిలావస్థలో ఉన్న రేబాల చిన్నపిల్లల ఆసుపత్రి స్థానంలో పార్కు ఏర్పాటు చేయాలని కోరాడని గుర్తు చేసుకున్నారు. ఆ బాలుడి కోరికను అప్పుడే మనసులో పెట్టుకున్నాను. అధికారంలోకి వచ్చిన వెంటనే పార్కు ఏర్పాటుకు శ్రీకారం చుట్టాను. ఊహించని విధంగా అధికారులు, సిబ్బంది ఈ ప్రాంతాన్ని అద్భుతమైన పార్కుగా తీర్చిదిద్దారని తెలిపారు. పార్కు ఏర్పాటు చేయాలని కోరిన చిన్నారి చేతుల మీదుగానే పార్కును ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. నెల్లూరు నగరంలో 46 పార్కుల అభివృద్ధికి శ్రీకారం చుట్టామని, ఇప్పటికే 35 పార్కులను ప్రారంభించామని మంత్రి వెల్లడించారు. నగర ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడంతో పాటు పిల్లలు, యువత, వృద్ధులు ఆరోగ్యంగా ఉండేలా పార్కుల్లో అన్ని వసతులు కల్పిస్తున్నామని తెలిపారు.

పార్కులతో పాటు ఏసీ కమ్యూనిటీ హాళ్లు, ఏసీ జిమ్‌లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. తక్కువ ఖర్చుతో పేద, మధ్యతరగతి కుటుంబాలు తమ పిల్లల పుట్టినరోజులు, చిన్న చిన్న వేడుకలు నిర్వహించుకునేందుకు కమ్యూనిటీ హాళ్లు ఉపయోగపడతాయని తెలిపారు. ప్రజల ఆరోగ్యం మెరుగుపడాలంటే నగరంలో పచ్చదనం పెరగాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు. 50 శాతం గ్రీనరీ ఉండాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పమని, అందుకు అనుగుణంగా నెల్లూరు నగరంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టామని తెలిపారు. తొలి దశలో 12,500 చెట్లను నాటామని, రెండో దశలో మరో 12 వేల చెట్లను నాటనున్నట్లు చెప్పారు. నెల్లూరు నగరాన్ని మరింత ఆహ్లాదకరంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దేందుకు అడ్వెంచర్, వాటర్ స్పోర్ట్స్ పార్కులు, ఐస్‌ల్యాండ్‌లను కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నగర అభివృద్ధిలో భాగంగా రూ.50 కోట్లతో నెక్లెస్ రోడ్డును అభివృద్ధి చేస్తున్నామని మంత్రి తెలిపారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను కూడా వేగవంతం చేశామని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం సమాన ప్రాధాన్యత ఇస్తోందని, నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

**వైసీపీపై నారాయణ ఫైర్**

నెల్లూరు నగరం అభివృద్ధి చెందుతుంటే ఓర్వలేక కొందరు వైసీపీ నాయకులు విషం చిమ్ముతున్నారని మంత్రి విమర్శించారు. సీఎస్ఆర్ నిధులతో నగరంలో చెట్లు నాటిస్తుంటే అవగాహన లేకుండా ఆరోపణలు చేశారని మండిపడ్డారు. ప్రభుత్వానికి ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి ఈర్ష్య పడుతున్నారన్నారు. రాజకీయంగా వారి ఉనికిని కాపాడుకునేందుకు కుతంత్రాలు చేస్తున్నారని, వారు ఎన్ని కుట్రలు చేసినా నెల్లూరు అభివృద్ధి ఆగదని తేల్చి చెప్పారు. మాది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వం అని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తామన్నారు. ప్రజలు కొంత ఓపిక పడితే అభివృద్ధి ఫలాలను పూర్తిగా అందిస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో నారాయణను కలిసి ఈ ప్రాంతంలో పార్కు ఏర్పాటు చేయాలని ఓ చిన్నారి కోరాడని తెలిపారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం అద్భుతమైన పార్కును నిర్మించి ప్రారంభించారన్నారు. పార్కులో పిల్లలు, పెద్దలకు అవసరమైన అన్ని హంగులు ఏర్పాటు చేశారని, ముఖ్యంగా పార్కు కోరిన బాలుడితోనే పార్కును ప్రారంభింపజేయడం మంత్రి నారాయణ ప్రత్యేకతకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ దేవరకొండ సుజాత, కమిషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనూరాధ, మాజీ జెడ్పీటీసీ విజేతా రెడ్డి, నగర పార్టీ అధ్యక్షుడు మామిడాల మధు, డివిజన్ నాయకులు తిరుమల నాయుడు, హేమంత్ కుమార్, బీసీ బాబు, తదితరులు పాల్గొన్నారు.

### స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల అనంతరం...

# 20 రోజూ జోరుగా 'ఇంటింటికీ తెలుగుదేశం'

- 2.10 లక్షల ఇళ్లను సందర్శించిన టీడీపీ శ్రేణులు
- 20 రోజుల్లో 59.01 లక్షల కుటుంబాలతో మమేకం
- కూటమి రెండేళ్ల అభివృద్ధి-సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరిస్తున్న పార్టీ శ్రేణులు

అమరావతి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు.. ప్రజల అభిప్రాయాలు, స్థానిక సమస్యలను నేరుగా తెలుసుకునే లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న "ఇంటింటికీ తెలుగుదేశం – 2ఏళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమం 20వ రోజు శనివారం కూడా కొనసాగింది. భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా జెండా వందనాలు, స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించడంతో 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం సాధారణ రోజులతో పోలిస్తే ఆలస్యంగా ప్రారంభమైంది. దీంతో సమయం పరిమితంగా ఉన్నప్పటికీ టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా క్షేత్రస్థాయిలో పర్యటించి 2.10 లక్షల ఇళ్లను సందర్శించారు. దీంతో ఇప్పటివరకు 20 రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా 59.01 లక్షల కుటుంబాలతో టీడీపీ శ్రేణులు నేరుగా మమేకమయ్యారు. ప్రతి ఇంటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను



వివరిస్తున్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలతో ఉదయం సమయం గడిచిపోయినప్పటికీ.. కార్యక్రమం ప్రారంభమైన అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలను కలిశారు. ప్రజలకు ప్రభుత్వం చేసిన మంచిని వివరించడంతో పాటు.. ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కార దిశగా ముందుకు తీసుకెళ్లే వారధిగా 'ఇంటింటికీ తెలుగుదేశం' కొనసాగుతోంది.

# మహిళలకు స్వాతంత్ర్య దినోత్సవ కానుక

- 40 మంది మెప్మా మహిళలకు ఎగ్ కార్ట్స్ పంపిణీ
- ఒక కుటుంబం-ఒక వ్యాపారవేత్త లక్ష్యంతో కూటమి ప్రభుత్వం
- మహిళలకు ఉపాధి.. కుటుంబాలకు ఆర్థిక భరోసా
- పురపాలక మంత్రి నారాయణ ఉద్ఘాటన
- నెల్లూరు జిల్లాలో రెండు విడతల్లో 47 ఎగ్ కార్ట్స్ పంపిణీ



నెల్లూరు (చైతన్యరథం): స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నెల్లూరు నగరంలోని మెప్మా మహిళలకు కూటమి ప్రభుత్వం స్వయం ఉపాధి కానుక అందించింది. గోమతినగర్ క్యాంపు కార్యాలయంలో శనివారం రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ 40 మంది మెప్మా మహిళలకు ఎగ్ కార్ట్ బండ్లను పంపిణీ చేశారు. ఎగ్ కార్ట్స్ అందుకున్న మహిళలు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్దేశించిన 'ఒక కుటుంబం-ఒక వ్యాపారవేత్త' లక్ష్యంలో భాగంగా మెప్మా-నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ (ఎన్ఈసీసీ) మధ్య కుదిరిన ఒప్పందం ద్వారా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎగ్ కార్ట్ అనేది కేవలం ఒక బండి పంపిణీ కార్యక్రమం కాదని, ఒక మహిళ చేతిలో ఉపాధి సాధనం పెట్టి ఒక కుటుంబానికి ఆదాయ మార్గం చూపించే కార్యక్రమమని పేర్కొన్నారు. ఒక్కో ఎస్‌హెచ్‌జీ మహిళకు సుమారు రూ.50 వేల విలువైన ఎగ్ కార్ట్‌ను ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని చిన్న వ్యాపారంగా ప్రారంభించి, కష్టపడి పనిచేస్తే ప్రతిరోజూ ఆదాయం పొందే అవకాశం ఉంటుందన్నారు. మహిళ చేతిలో సంపాదన ఉంటే కుటుంబం ఆర్థికంగా బలపడుతుంది. కుటుంబం బలపడితే సమాజం బలపడుతుంది. అందుకే మహిళా సాధికారతే కుటుంబ సాధికారత అని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 300 మంది మహిళలకు ఎగ్ కార్ట్స్ పంపిణీ చేశామని మంత్రి వెల్లడించారు. నెల్లూరు జిల్లాలో తొలి విడతలో ఏడు ఎగ్ కార్ట్స్ పంపిణీ చేయగా, రెండో విడతలో భాగంగా శనివారం 40 మందికి అందించినట్లు తెలిపారు. రెండు విడతల్లో కలిపి జిల్లాలో మొత్తం 47 ఎగ్ కార్ట్స్ పంపిణీ చేసినట్లు చెప్పారు. నెల్లూరు నగరానికి చెందిన 20 మంది మహిళలకు తాజాగా ఎగ్ కార్ట్స్ అందించడం జరిగిందన్నారు. మహిళలను కేవలం సంక్షేమ పథకాల లబ్ధిదారులుగా కాకుండా వ్యాపారవేత్తలుగా, ఆర్థికంగా స్వావలంబన కలిగిన శక్తిగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.

ఎస్‌హెచ్‌జీ మహిళలకు ఇప్పటికే పొదుపు, ఆర్థిక నిర్వహణ, బ్యాంకింగ్ వంటి అంశాల్లో అనుభవం ఉందని, ఇప్పుడు ఆ అనుభవానికి వ్యాపార నైపుణ్యాన్ని జోడిస్తున్నామని చెప్పారు. ప్రతి ఇంట్లో ఒక ఉద్యోగి అనే ఆలోచనను దాటి ప్రతి కుటుంబంలో ఒక వ్యాపారవేత్త ఉండాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తోందని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున మహిళలకు స్వయం ఉపాధి కల్పించే కార్యక్రమాన్ని చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. దేశానికి రాజకీయ స్వాతంత్ర్యం వచ్చినట్లే ప్రతి కుటుంబం, ప్రతి మహిళ ఆర్థికంగా స్వతంత్రంగా నిలబడే పరిస్థితి రావాలని ఆకాంక్షించారు. సీఎం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధి, ఉపాధి, సంపద సృష్టికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మహిళా సంఘాలను మరింత బలోపేతం చేసి వారికి మార్కెట్, బ్యాంకు రుణాలు, శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. మహిళలకు పంపిణీ చేసిన ఎగ్ కార్ట్స్‌ను కేవలం ప్రభుత్వ కానుకగా భావించవద్దని మంత్రి సూచించారు. మీ చేతిలోకి వచ్చిన ఎగ్ కార్ట్ మీ కుటుంబ భవిష్యత్తుకు పెట్టుబడి. దీన్ని సద్వినియోగం చేసుకుని మీ ఆదాయాన్ని పెంచుకోవాలి. మీ పిల్లల చదువుకు, కుటుంబ అవసరాలకు అండగా నిలవాలని మహిళలకు సూచించారు. ప్రస్తుతం ఎగ్ కార్ట్‌తో ప్రారంభించిన ప్రయాణం రేపు సొంత దుకాణం, సొంత వ్యాపారంగా ఎదగాలని, భవిష్యత్తులో మరింత మంది మహిళలకు ఉపాధి కల్పించే స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం మీకు చేయూత ఇస్తుంది.. మీరు మీ కష్టంతో విజయాన్ని సాధించాలని మంత్రి నారాయణ పిలుపునిచ్చారు.

మెప్మా, ఎన్ఈసీసీ, ఎస్‌హెచ్‌జీ మహిళలు సమన్వయంతో పనిచేస్తే ఈ కార్యక్రమం మరింత విజయవంతమై, రాష్ట్రవ్యాప్తంగా వేలాది కుటుంబాలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేలా విస్తరించగలదని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ కిరణ్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ, మాజీ జెడ్పీటీసీ విజేతా రెడ్డి, నగర పార్టీ అధ్యక్షుడు మామిడాల మధు, టీడీపీ ముఖ్యనేతలు పాల్గొన్నారు.

## భవితకు భరోసాగా ప్రధాని, ముఖ్యమంత్రుల ప్రసంగాలు

- ప్రగతి నిరోధక 'మానసిక తీవ్రవాదుల' పట్ల ప్రధాని హెచ్చరిక
- జగన్‌రెడ్డి ఆ కోవలోని వ్యక్తే
- వైద్యారోగ్య శాఖా సత్యకుమార్ యాదవ్



దేశ 80వ స్వతంత్ర దినోత్సవ ప్రసంగంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రగతి వ్యతిరేక 'మానసిక తీవ్రవాదుల' పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారని, మన రాష్ట్రంలో కూడా అలాంటి వ్యక్తులున్నారని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు. గత 12 ఏళ్లుగా కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఎంతో వ్యయప్రయాసలకోర్చి దేశ ప్రగతి కోసం పలు విజయాలు, సత్ఫలితా సాధించినా...ఏమీ జరగలేదంటూ ప్రజల్లో నిరాశ, నిస్పృహలకు పురికొల్పే 'మానసిక తీవ్రవాదులు' (దిమాగీ టెర్రరిస్టులు) నిరంతం పొంచి ఉన్నారని శనివారంనాడు ఢిల్లీలోని ఎర్రకోట ప్రసంగంలో ప్రధాని వివరించారన్నారు.

### ఆ కోవలోని వ్యక్తే జగన్ రెడ్డి

ప్రధాని పేర్కొన్న ప్రగతి వ్యతిరేక 'మానసిక తీవ్రవాదానికి' నిలువెత్తు సాక్షాత్కారం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు. 2024 ఎన్నికల్లో ప్రజలు కూటమి ప్రభుత్వానికి అఖండ విజయాన్ని కలిగించినప్పటి నుండి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజల ఉజ్వల భవితకు బహుముఖ వ్యూహాలతో నిరంతరం శ్రమిస్తూ పలు సత్ఫలితాలు సాధిస్తున్నప్పటికీ ప్రజల్లో అపోహలు సృష్టించడానికి జగన్‌రెడ్డి నానా పాట్లు పడుతున్నారని, మానసిక తీవ్రవాద చర్యలకు జగన్‌రెడ్డి నాయకత్వం వహిస్తున్నారని మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్రంగా దుయ్యబట్టారు.

### జగన్‌రెడ్డి వైఖరి మారాలి

తన పార్టీ సీనియర్ నాయకుల నేర, అక్రమ చర్యలకు బాధితులైనవారిని పట్టించుకోకుండా తప్పులు చేసిన వారిని పరామర్శించడంలో నిత్యం బిజీగా ఉంటున్న జగన్ రెడ్డి మధ్య మధ్యలో వీలు చూసుకొని రాష్ట్ర అభివృద్ధి పనులను కూడా సందర్శిస్తే వాస్తవాలు తెలుస్తాయని మంత్రి హితవు పలికారు. పూర్తికావడానికి సిద్ధంగా ఉన్న పోలవరం, శరవేగంతో దూసుకుపోతున్న రాజధాని అమరావతి పునర్నిర్మాణం, వెల్లువలా రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులు, భోగాపురం నుండి గగనతలంలోకి ఎగురనున్న విమానాలు, రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో రూపుదిద్దుకుంటున్న ఎకనమిక్ రీజియన్లు వంటి పలు అభివృద్ధి పనులు, పెద్ద ఎత్తున అమలవుతున్న సంక్షేమ పథకాలతో రాజకీయ కక్ష, ఈర్ష్యలతో జగన్‌రెడ్డి కనుచూపు, మనసు మందగించాయని మంత్రి అన్నారు. ఈ వైకల్యాలతో అణువంత అవినీతి లేని డీఎస్సీపై పెద్దఎత్తున దుష్ప్రచారానికి జగన్‌రెడ్డి దిగజారారని మంత్రి ధ్వజమెత్తారు.

### సాకులతో అసంబ్లీకి డుమ్మా

తనను మరోసారి ముఖ్యమంత్రిని చేయమని అభ్యర్థిస్తే....చేసింది చాలు, ప్రతిపక్ష నాయకుని అర్హత కూడా లేదంటూ ప్రజలు నిర్ద్వందంగా తిరస్కరిస్తే, నియమాలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ జగన్‌రెడ్డి అసెంబ్లీకి రావడంలేదని మంత్రి దుయ్యబట్టారు. బహుశా..కనీసం ప్రతిపక్ష నాయకుని హోదా కల్పించమని వేడుకుంటే ప్రజలు కొంతమేర కనికరించేవారేమోనని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఎద్దేవా చేశారు.

### జగన్‌రెడ్డి మైండ్ బ్లాంక్

16,000 మంది ఉపాధ్యాయుల నియామకానికి కారణమైన డీఎస్సీపై విష ప్రచారానికి కంకణం కట్టుకున్న జగన్‌రెడ్డికి తన హయాంలో జరిగిన గ్రూప్-1 పరీక్షల్లో జరిగిన కుంభకోణం వెల్లడవడంతో మైండ్ బ్లాంక్ అయ్యిందని, దమ్మ్ముంటే సోమవారం నుంచి జరుగనున్న అసెంబ్లీ సమావేశాలకు హాజరై తన వాదన వినిపించాలని మంత్రి డిమాండ్ చేశారు. అలా కాకుండా...పత్రికా సమావేశాల ద్వారా తన వాణిని వినిపిస్తాననడం జగన్ పలాయనవాదానికి, అప్రజాస్వామ్య ధోరణికి నిదర్శనమని మంత్రి సత్యకుమార్ ఘాటుగా విమర్శించారు.

### స్ఫూర్తిదాయక ప్రసంగాలు

ప్రధాని ఎర్రకోట ప్రసంగం 2047 నాటికి 'వికసిత భారత 'నిర్మాణ దిశగా ప్రజల్లో భరోసా నింపిందని, 'సప్తధార' సంకల్పంతో రానున్న 20 సంవత్సరాలు కృషి చేసే దిశగా దేశ ప్రజల్లో చైతన్యాన్ని నింపిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ కొనియాడారు. గత 12 ఏళ్ల కృషితో సాధించిన సత్ఫలితాల ఆధారంగా ప్రజల్లో విశ్వాసాన్ని పెంచే విధంగా ప్రధాని ప్రసంగం సాగిందని మంత్రి అన్నారు.

మొదటిసారిగా అమరావతిలో జరిగిన స్వాతంత్రోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగం అదే రీతిన రాష్ట్ర ప్రజల్లో భవిత పట్ల నమ్మకాన్ని కలిగించిందని మంత్రి అన్నారు. 'చేతిలో జండా-మదిలో ఎజెండా' ఇతివృత్తంగా ముఖ్యమంత్రి ప్రసంగం ప్రేరణాత్మకంగా ఉందని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.

## వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర-2047 లక్ష్య సాధనలో

## ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- ఏపీఎస్డీపీఎస్ ఈడీ వీఆర్ ఆలపర్తి పిలుపు
- ఏపీఎస్డీపీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



అమరావతి (చైతన్యరథం): దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో సమరయోధులు ఉద్యమాలు, పోరాటాలు చేసి ప్రాణాలర్పించారని, వారి త్యాగాలను స్మరిస్తూ దేశ ప్రగతికి అంకితభావంతో పనిచేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆంధ్రప్రదేశ్ స్టేట్ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ (ఏపీఎస్‌డీపీఎస్) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి.ఆర్. ఆలపర్తి పేర్కొన్నారు. ఏపీఎస్డీపీఎస్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు. భారతదేశం స్వాతంత్ర్యం సాధించి 79 వసంతాలు పూర్తి చేసుకున్న శుభవేళ, నాటి పోరాట యోధుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం మనందరి ప్రాథమిక కర్తవ్యమని తెలిపారు.

కేంద్ర ప్రభుత్వ 'వికసిత్ భారత్-2047' లక్ష్యానికి అనుగుణంగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన 'స్వర్ణాంధ్ర విజన్-2047' దిశగా రాష్ట్రం వేగంగా ముందంజ వేస్తోందని ఆయన స్పష్టం చేశారు. 2047 నాటికి రాష్ట్రాన్ని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడం, జీరో పావర్టీ (పేదరిక నిర్మూలన), సాంకేతికత ఆధారిత పాలన, నైపుణ్యాభివృద్ధి, సమ్మిళిత వృద్ధి సాధించడమే ఈ విజన్ ముఖ్య ఉద్దేశమని వివరించారు. ఈ బృహత్తర అభివృద్ధి ప్రయాణంలో ముఖ్యంగా యువత మరింత క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు.

ప్రజలందరూ సమష్టిగా కృషి చేస్తే ఆంధ్రప్రదేశ్‌తో పాటు యావత్ భారతదేశం అన్ని రంగాల్లోనూ అగ్రగామిగా నిలుస్తుందని, రాబోయే రోజుల్లో మన రాష్ట్రం మరియు దేశం మరింత శక్తివంతమైన ఆర్థిక, సాంకేతిక శక్తులుగా ఎదుగుతాయని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో సంస్థ ఉన్నతాధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రణాళికా విభాగం పరిధిలో పనిచేసే ఏపీఎస్డీపీఎస్, రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి అవసరమైన డేటా ఆధారిత ప్రణాళికలు, వాతావరణ సమాచార విశ్లేషణ, జియో-స్పేషియల్ (జీఐఎస్) డేటా నిర్వహణ, వివిధ సంక్షేమ పథకాల పర్యవేక్షణ మరియు విధాన రూపకల్పనలో కీలక సాంకేతిక, పరిశోధనా విభాగంగా సేవలందిస్తోంది.

# వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర దిశగా అడుగులు వేద్దాం

- **రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాలలో వైభవంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**
- **జాతీయ జెండా ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించిన మంత్రి దుర్గేష్**
- **కూటమి పాలనలో తూర్పుగోదావరి జిల్లాలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించిన మంత్రి కందుల దుర్గేష్ పిలుపు**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): పరాయి పాలన దాస్య శృంఖలాలను తెంచి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను మనకు అపురూప కానుకలుగా అందించిన త్యాగధనులకు కృతజ్ఞతాంజలి ఘటిస్తూ, దేశ సమగ్రతకు, ప్రగతికి ప్రతి ఒక్కరం పునరంకితం కావాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో శనివారం మంత్రి కందుల దుర్గేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతకుముందు శకటాల ప్రదర్శనను తిలకించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ తెలుగు సాహితీ, సంస్కృతుల వికాసానికి, సంఘసంస్కరణ ఉద్యమాలకు పట్టుగొమ్మ అయిన తూర్పుగోదావరి జిల్లా దేశ స్వాతంత్ర్యోద్యమంలో ప్రముఖ పాత్ర పోషించిందని, ఎందరో మహనీయుల నేతృత్వంలో జిల్లా ప్రజలు స్వాతంత్ర్య సమరంలో కదంతొక్కారని మంత్రి దుర్గేష్ స్మరించుకున్నారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర దిశగా అడుగులు వేస్తున్నాయంటూ.. ప్రజలను ఉద్దేశించి కేంద్ర సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ పాలనలో తూర్పుగోదావరి జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను తన సుదీర్ఘ ప్రసంగం ద్వారా వివరించారు.

అన్నదాత సుఖీభవ ద్వారా వ్యవసాయ రంగంలో 1,33,056 రైతుల కుటుంబాలకు రూ.66.58 కోట్ల లబ్ధి చేకూర్చామన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద రైతులకు డ్రోన్లతో పాటు కౌలు రైతులకు రుణాలు పంపిణీ చేశామన్నారు. ఎల్ నినో ప్రభావాన్ని అధిగమించేందుకు రైతాంగానికి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఉద్యానశాఖ ద్వారా ఆయిల్ పామ్ తోటలు, పండ్ల తోటల విస్తరణకు చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. పశు సంవర్ధక శాఖ ద్వారా మెరుగైన పశుపోషణ సదుపాయాల కల్పనకు జిల్లాలో 1587 గోకులం షెడ్డులు కేటాయించి 1072 నిర్మాణాలు పూర్తి చేశామన్నారు. ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్‌ను రూ.1.50 కే అందిస్తున్నామని చెప్పారు. తల్లికి వందనం క్రింద 2,62,218 మంది పాఠశాల విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.341 కోట్లు జమ చేశామన్నారు. డొక్కా సీతమ్మ భోజన పథకం ద్వారా ఇంటర్మీడియట్ విద్యార్థుల వరకు నాణ్యమైన, పౌష్టికాహారం అందిస్తున్నామని వెల్లడించారు. డాక్టర్ సర్వేపల్లి విద్యామిత్ర కింద రూ.20.89 కోట్ల విలువైన కిట్లను పంపిణీ చేశామన్నారు. డా.ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా పేదలకు ఉచితంగా వైద్య సేవలను అందిస్తున్నామని అన్నారు. డ్వాక్రా మహిళల ఆదాయం పెంపొందించేందుకు సాయం చేస్తున్నామని, సీఎస్ఆర్ నిధులతో సంక్షేమ వసతిగృహాల్లో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మైనార్టీ సంక్షేమంలో భాగంగా ఇమామ్‌లు, మౌజమ్‌లకు, ఫాస్టర్ లకు గౌరవ వేతనంతో పాటు విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి చర్యలు తీసుకున్నామన్నారు. అంగన్ వాడీల ద్వారా చిన్నారుల విద్యకు, గర్భిణులు, బాలింతల పోషణకు పోషకాహారం అందిస్తున్నామన్నారు. నేతన్నల సేవలో పథకం ద్వారా చేనేతకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. గృహనిర్మాణం ద్వారా జిల్లాలో 63031 గృహాల నిర్మాణం చేపట్టగా అందులో 38,837 పూర్తయ్యాయని అన్నారు. ఇప్పటికే 12,199 మంది లబ్ధిదారులకు ఇళ్లను అప్పగించామని స్పష్టం చేశారు. రాజమహేంద్రవరం, కొవ్వూరు, మండపేట, నిడదవోలు పట్టణాల్లో గృహాల నిర్మాణం పూర్తి చేశామన్నారు. నిడదవోలు పట్టణంలో 1152 ఇళ్లు నిర్మించి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. జిల్లాలో 6 లక్షలకు పైగా రేషన్ కార్డుదారులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్నామన్నారు. దాదాపు 20 లక్షలకు పైగా ఉచిత సిలిండర్లను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఎన్టీఆర్ భరోసా ద్వారా జిల్లాలో 2,67,217 మందికి ప్రతి నెలా ఒకటో తేదీనే రూ.118 కోట్ల విలువైన సామాజిక భద్రతా పెన్షన్లను అందిస్తున్నట్లు తెలిపారు. విబిజిరామ్ జీ, ఉపాధి కల్పన పనులను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. స్త్రీశక్తి ద్వారా 2 కోట్ల 89 లక్షల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణాన్ని వినియోగించారని తద్వారా రూ.46.43 లక్షల లబ్ధి జరిగినట్లు చెప్పారు. జిల్లాలో 308 కి.మీల పొడవునా ఆర్ అండ్ బి రోడ్లు వేశామన్నారు. మరిన్ని రోడ్ల పనులు పురోగతిలో ఉన్నాయని పేర్కొన్నారు. పంచాయతీ రాజ్ ద్వారా పల్లె పండుగ 1.0, 2.0ల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో రూ.262 కోట్లతో 655 కి.మీల సీసీ రహదారులు నిర్మించాలని లక్ష్యం పెట్టుకోగా రూ.198 కోట్లతో 496 కి.మీల రహదారి పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులు పురోగతిలో ఉన్నాయని పేర్కొన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా రూ.128 కోట్లతో 66,744 గృహాలకు కుళాయిలు ఏర్పాటు చేసి మంచినీరును అందించాం.. ప్రస్తుతం రూ.3050 కోట్లతో ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు ఫేజ్ 1 పనులు పురోగతిలో ఉన్నాయని స్పష్టం చేశారు. ఇవేగాక రుడా నిధులతో రాజమహేంద్రవరంలో అభివృద్ధి పనులు చేపట్టామని, నెడ్ క్యాప్, గనులు, భూగర్భ, పరిశ్రమలు, విద్యుత్, రెవెన్యూ, ప్రజారోగ్యశాఖల ద్వారా ప్రజలకు మేలు చేస్తున్నామన్నారు. జిల్లాలో శాంతి భద్రతలకు పెద్దపీట వేస్తున్నామన్నారు. క్రీడారంగ అభివృద్ధికి ఇండోర్ స్టేడియంల నిర్మాణం చేపడుతున్నామన్నారు.

2027 జూన్ 26 నుండి జులై 7 వరకు జరిగే గోదావరి పుష్కరాలను కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, ఇప్పటికే స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగుతున్నామన్నారు. గోదావరి పుష్కర ఏర్పాట్లకు రూ.2643 కోట్లతో 1612 పనులు ప్రతిపాదించగా ఇప్పటికే రూ.428 కోట్ల విలువైన 362 పనులు పురోగతిలో ఉన్నాయని వెల్లడించారు.

తూర్పుగోదావరి జిల్లాను ప్రపంచ పర్యాటక పటంలో నిలపాలన్న సంకల్పంతో కేంద్ర ప్రభుత్వ సహకారంతో రూ.94.44 కోట్లతో అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టును చేపట్టామని తద్వారా 125 ఏళ్ల చరిత్ర గలిగిన హేవలాక్ వంతెనను పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దుతున్నామన్నారు. అదే విధంగా పుష్కర్ ఘాట్‌కు అధ్యాత్మిక శోభ, కడియం నర్సరీ ఎక్స్‌పీరియన్స్ సెంటర్, నిడదవోలులో కోట సత్తెమ్మ ఆలయ యాత్రికులకు సౌకర్యాల కల్పన, శెట్టిపేట వద్ద బోటింగ్ యాక్టివిటీ, రెస్టారెంట్, వాష్ రూమ్స్, చిల్డ్రన్ ప్లే ఏరియా, తదితర వే సైడ్ ఎమినిటీస్, చినకాశీరేవు వద్ద హారతి ఘాట్ అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. తద్వారా ప్రత్యక్షంగా వెయ్యి మందికి, పరోక్షంగా మరో 8 వేల మందికి ఉద్యోగాలు చేకూరనున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు.

స్వర్ణాంధ్ర 2047 లక్ష్య సాధనకు గత వారంగా సాగిన చైతన్య కార్యక్రమాలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ మంత్రి దుర్గేష్ అభినందనలు తెలిపారు. జిల్లా వికాసానికి కృషి చేస్తున్న ప్రజాప్రతినిధులకు, అధికారులకు, పోలీసు సిబ్బందికి, బ్యాంకు అధికారులకు, పీ4 మార్గదర్శకులకు, ప్రశంసా పత్రాలు పొందిన వారికి, సామాజిక బాధ్యతతో సహకరిస్తున్న ప్రైవేట్ సంస్థలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రత్యేకించి గత వారం రోజులుగా వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాల సాకారానికి విస్తృత స్థాయిలో పలు కార్యక్రమాల ద్వారా ప్రజలందరినీ చైతన్యపరిచామని, ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ మంత్రి దుర్గేష్ అభినందనలు తెలిపారు. అందరం కలసికట్టుగా తూర్పుగోదావరి జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు నడిపి 'స్వర్ణాంధ్ర ప్రదేశ్' సాధన దిశగా పురోగమిద్దామని మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. వేడుకల్లో స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు జిల్లా కలెక్టర్, ఎస్పీ, మున్సిపల్ కమిషనర్ , వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## 108 సిబ్బంది ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




- **జాతీయ జెండా ఎగురవేసి దేశభక్తిని చాటుకున్న అత్యవసర సేవల సిబ్బంది**
- **ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడటం కూడా దేశభక్తే అంటూ ప్రతిజ్ఞ**

అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర వ్యాప్తంగా 108 అత్యవసర సేవల సిబ్బంది 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఎగురవేసి సైరన్ మోగించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ సేవకు తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జాతీయ సమైక్యత, సేవా స్ఫూర్తి, మానవతా విలువలను ప్రతిబింబించేలా పలు కార్యక్రమాలు నిర్వహించారు.

### ఆపదలో ఆదుకోవడమూ దేశభక్తే

స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తితో ప్రజల ప్రాణాలను రక్షించడమే మా బాధ్యతగా భావిస్తున్నామని, ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడేందుకు సమయస్ఫూర్తితో స్పందించడం కూడా దేశభక్తిలో భాగమేనని 108 సిబ్బంది అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో బాధితులను సకాలంలో ఆసుపత్రులకు తరలించడం, మార్గమధ్యంలో అవసరమైన ప్రాథమిక వైద్య సహాయం అందించడం, గర్భిణులు, ప్రమాద బాధితులకు తక్షణ సహకారం అందించడం వంటి సేవలను మరింత సమర్థవంతంగా కొనసాగించేందుకు కట్టుబడి ఉన్నామని సిబ్బంది తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే అంకితభావంతో సేవలను కొనసాగిస్తామని అన్నారు.

### ఒక్క కాల్‌తో ప్రాణానికి కొత్త ఊపిరి

రోడ్డు ప్రమాదాలు, గుండెపోటు, ప్రసవ అత్యవసర పరిస్థితులు, ప్రకృతి వైపరీత్యాలు, ఇతర ప్రాణాపాయ పరిస్థితుల్లో ప్రజలకు తక్షణ వైద్య సహాయం అందిస్తూ 108 సిబ్బంది నిరంతరం సేవలందిస్తున్నారు. పండుగలు, సెలవులు, రాత్రింబవళ్లు అనే తేడా లేకుండా అత్యవసర కాల్స్‌కు స్పందిస్తూ, ప్రమాదంలో ఉన్న వారి ప్రాణాలను కాపాడేందుకు అంకితభావంతో పనిచేస్తున్నారు.

చైతన్యరథం

2 ఏళ్ల నమ్మకం
అభివృద్ధి, సంక్షేమం

# ఏపీ ఆర్థిక వ్యవస్థకు 'మత్స్య' శక్తి

- తీర ప్రాంతంలో నవశకం: మత్స్య రంగానికి మహర్దశ
- వేట నిషేధ భృతి పెంపు నుంచి విద్యుత్ సబ్సిడీ వరకు...
- మత్స్యకారులకు అండగా కూటమి ప్రభుత్వం
- ఆక్వా రంగంలో విప్లవాత్మక సంస్కరణలు






**ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థలో మత్స్య రంగం ఒక కీలక శక్తిగా నిలిచింది. రాష్ట్రంలోని సుమారు 16.5 లక్షల మంది ప్రజలకు ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి కల్పిస్తూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలమైన ఆధారంగా కొనసాగుతోంది. దేశంలో మొత్తం చేపల ఉత్పత్తిలో 30.1 శాతం వాటాతో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉండటమే కాకుండా భారత సముద్ర ఆహార ఎగుమతుల్లో 34 శాతం వాటాతో జాతీయ స్థాయిలో కీలక పాత్ర పోషిస్తోంది. రాష్ట్ర వ్యవసాయ స్థూల విలువ (Agriculture GVA)లో 25.3 శాతం, మొత్తం రాష్ట్ర GVAలో 9.1 శాతం వాటా ఈ రంగానిదే. గత రెండేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమం, ఉత్పత్తి వ్యయాల తగ్గింపు, ఆధునిక సాంకేతికత వినియోగం, సముద్ర, అంతర్గత మత్స్య సంపద పరిరక్షణ, విలువ ఆధారిత మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించింది. ఉత్పత్తి పెంపు మాత్రమే కాకుండా మత్స్యకారుల ఆదాయం పెరగడం, భద్రత, స్థిరమైన జీవనోపాధి కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగింది.**

మత్స్యకారుల జీవితాల్లో అతి పెద్ద మార్పు తీసుకొచ్చిన నిర్ణయాల్లో సముద్ర చేపల వేట నిషేధ కాల భృతి పెంపు ఒకటి. గతంలో కుటుంబానికి రూ.10వేలు ఉన్న సహాయాన్ని ప్రభుత్వం రూ.20వేలకు రెట్టింపు చేసింది. 2025-26 సంవత్సరంలోనే 1,21,433 మత్స్యకార కుటుంబాలకు రూ.242.86 కోట్లను నేరుగా డీబీటీ ద్వారా అందించింది. ఈ నిర్ణయం మత్స్యకార కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే కాకుండా ప్రభుత్వం వారి పట్ల ఉన్న నిబద్ధతను చాటిచెప్పింది.

### డీజిల్ సబ్సిడీతో ఉత్పత్తి వ్యయాల తగ్గింపు

సముద్ర మత్స్యకారుల ప్రధాన వ్యయం డీజిల్‌పై ఉంటుంది. ఈ భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం డీజిల్ సబ్సిడీ కార్యక్రమాన్ని మరింత విస్తరించింది. 2025-26లో 23,047 పడవలకు సబ్సిడీ అందించేందుకు రూ.50కోట్లు కేటాయించింది. యాంత్రిక, మోటరైజ్డ్ పడవలకు సబ్సిడీని కొనసాగించడం ద్వారా మత్స్యకారుల లాభదాయకతను పెంచే చర్యలు చేపట్టింది.




### సముద్ర భద్రతకు ఆధునిక సాంకేతికత

మత్స్యకారుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం PMMSY పథకం కింద వేలాది పడవలకు ట్రాన్స్‌పాండర్ వ్యవస్థను ఏర్పాటు చేస్తోంది. ఇప్పటివరకు 2,728 ట్రాన్స్‌పాండర్లు అమర్చగా... మిగిలిన వాటి ఏర్పాటు కొనసాగుతోంది. ఈ పరికరాల ద్వారా ద్విముఖ సమాచార వ్యవస్థ, అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన స్పందన, వాతావరణ హెచ్చరికలు అందేలా ఆధునిక భద్రతా వ్యవస్థను అమలు చేసింది.

### సముద్ర సంపద పరిరక్షణకు వినూత్న చర్యలు

భవిష్యత్తు తరాలకు సముద్ర జీవ వైవిధ్యాన్ని పరిరక్షించేందుకు ప్రభుత్వం కృత్రిమ రీఫ్‌ల ఏర్పాటు చేపట్టింది. రూ.7.70 కోట్ల వ్యయంతో సముద్రంలో 22 కృత్రిమ ఆవాసాలను ఏర్పాటు చేశారు. నేషనల్ ఫిషరీస్ డెవలప్‌మెంట్ బోర్డు సహకారంతో రూ.3కోట్ల వ్యయంతో సముద్ర రాంచింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించి 10 లక్షల చేప పిల్లలను సముద్రంలో విడుదల చేసే చర్యలు చేపట్టింది.

### వాతావరణ అనుకూల తీర గ్రామాల అభివృద్ధి

వాతావరణ మార్పుల ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రూ.30 కోట్ల వ్యయంతో 15 క్లైమేట్ రెసిలియెంట్ తీర గ్రామాల అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు జీవనోపాధి కార్యక్రమాలను కూడా ఇందులో భాగం చేశారు. దీనిద్వారా తీర ప్రాంత మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగుపడనున్నాయి.



### సీవీడ్ సాగుకు కొత్త దిశ

భవిష్యత్తు సముద్ర ఆర్థిక వ్యవస్థలో సీవీడ్ కీలక పాత్ర పోషిస్తుందని గుర్తించిన ప్రభుత్వం నాలుగు ప్రాంతాల్లో పైలట్ ప్రాజెక్టులను ప్రారంభించింది. ఇప్పటికే 1,250 మహిళా స్వయం సహాయక సంఘాలకు శిక్షణ అందించింది. తీరం వెంబడి పెద్ద ఎత్తున సీవీడ్ సాగును విస్తరించేందుకు కార్యాచరణ సిద్ధమైంది. మహిళలకు ఉపాధి, ఎగుమతులకు అవకాశాలు, సముద్ర పర్యావరణ పరిరక్షణ... మూడు లక్ష్యాలను ఈ కార్యక్రమం నెరవేర్చనుంది.

### అంతర్గత మత్స్య రంగానికి కొత్త ఊపు

మంచినీటి మత్స్యకారుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. జీవో ఎంఎస్ నెం.27 ద్వారా గతంలో ఉన్న వివాదాస్పద ఉత్తర్వులను రద్దు చేసి మత్స్యకారుల హక్కులను పునరుద్ధరించింది. 102 ప్రాథమిక మత్స్యకార సహకార సంఘాలను ఫిష్ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ (FFPOs)గా అభివృద్ధి చేసింది. దీనిద్వారా మార్కెటింగ్, విలువ ఆధారిత ఉత్పత్తులు, సమిష్టి వ్యాపార అవకాశాలు విస్తరించనున్నాయి. 2025-26లో 3,458 జలాశయాల్లో చేప పిల్లల విడుదల కార్యక్రమాన్ని చేపట్టి 2.17 లక్షల మంది మత్స్యకారులకు ప్రయోజనం చేకూరేలా ప్రణాళిక రూపొందించింది.

### మత్స్య మౌలిక వసతుల విస్తరణ

PMMSY పథకం కింద 519 పడవలు, వలలు, ఇంజిన్లను లబ్ధిదారులకు అందించింది. ప్రాసెసింగ్, నిల్వ, రవాణా వంటి విలువ శృంఖలలను బలోపేతం చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయి. భవిష్యత్తులో ఎగుమతుల సామర్థ్యాన్ని మరింత పెంచే మౌలిక వసతులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోంది.

### మత్స్యకార కుటుంబాలకు సామాజిక భద్రత

గత రెండేళ్లలో ప్రమాదాల్లో మరణించిన 63 మత్స్యకార కుటుంబాలకు రూ.3.15 కోట్ల ఎక్స్‌గ్రేషియా అందించి ప్రభుత్వం అండగా నిలిచింది. సంక్షేమాన్ని కేవలం పథకాలకే పరిమితం చేయకుండా అవసరమైన ప్రతి సందర్భంలోనూ కుటుంబాలకు భరోసా కల్పించే విధంగా చర్యలు చేపట్టింది.

### స్థిరమైన అభివృద్ధి దిశగా అడుగులు

ప్రస్తుత ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు కేవలం ఉత్పత్తి పెంపునకే పరిమితం కాలేదు. సాంకేతికత, భద్రత, పర్యావరణ పరిరక్షణ, మహిళా సాధికారత, రైతుల వ్యయాల తగ్గింపు, విలువ ఆధారిత మార్కెటింగ్, మత్స్యకారుల సామాజిక భద్రత... ఈ అన్ని అంశాలనూ సమన్వయం చేస్తూ సమగ్ర అభివృద్ధి నమూనాను రూపొందించింది.

మత్స్య రంగాన్ని ప్రపంచ స్థాయి పోటీకి సిద్ధం చేయడంలో ప్రభుత్వం దూరదృష్టితో ముందుకు సాగుతోంది. సముద్ర ఆహార ఎగుమతుల విస్తరణ, ప్రాసెసింగ్ పరిశ్రమల బలోపేతం, సీవీడ్ వంటి నూతన రంగాల అభివృద్ధి, వాతావరణ అనుకూల మత్స్య విధానాలు, డిజిటల్ సాంకేతికత వినియోగం ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే కాదు ప్రపంచ స్థాయిలో కూడా ఆదర్శ మత్స్య రాష్ట్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోంది.

రెండేళ్లలో అమలుచేసిన ఈ సంస్కరణలు మత్స్యకారుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే కాకుండా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసి రాష్ట్ర అభివృద్ధికి మత్స్య రంగాన్ని మరింత శక్తివంతమైన వృద్ధి ఇంజిన్‌గా మార్చాయి. సంక్షేమం, సాంకేతికత, సుస్థిరాభివృద్ధి అనే మూడు సూత్రాలతో ముందుకు సాగుతున్న ఆంధ్రప్రదేశ్ మత్స్య శాఖ దేశానికే ఆదర్శంగా నిలుస్తోంది.

**శశికుమార్**
తెలుగుదేశం సైనికుడు






## ఆక్వా రైతులకు భారీ విద్యుత్ రాయితీ

ఆక్వా కల్చర్ రంగం ప్రపంచ స్థాయి పోటీని ఎదుర్కొంటున్న సమయంలో ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం విద్యుత్ సబ్సిడీని మరింత విస్తరించింది. గతంలో జోన్‌లు, భూ విస్తీర్ణం ఆధారంగా పరిమితులు ఉండగా... ప్రస్తుతం అర్హులైన అన్ని ఆక్వా రైతులకు యూనిట్‌కు రూ.1.50 చొప్పున విద్యుత్ అందించే నిర్ణయం తీసుకుంది. 2024-25లో 50,092 కనెక్షన్లకు రూ.803.20 కోట్ల విద్యుత్ సబ్సిడీ అందించడం ద్వారా రైతుల ఉత్పత్తి వ్యయాన్ని గణనీయంగా తగ్గించింది. ఈ చర్య ఆక్వారంగ పోటీతత్వాన్ని పెంచడంలో కీలకంగా మారింది.

## స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 'స్త్రీ శక్తి' బస్సులో మహిళలతో ఎమ్మెల్యే గొండు శంకర్ 'మాటామంతీ'



శ్రీకాకుళం (చైతన్యరథం): దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవం మరియు రాష్ట్రంలో అత్యంత ప్రజాదరణ పొందిన 'స్త్రీ శక్తి' (మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం) పథకం విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ ప్రభుత్వ ఆర్టీసీ బస్సులో ప్రయాణించి మహిళలతో 'మాటామంతీ' కార్యక్రమం నిర్వహించారు. బస్సులో ప్రయాణిస్తున్న మహిళా ప్రయాణికులతో ఎమ్మెల్యే గొండు శంకర్ ఆత్మీయంగా ముచ్చటించారు. స్త్రీ శక్తి పథకం ద్వారా వారు ఎంత మేర ఆర్థిక లబ్ధి పొందుతున్నారో స్వయంగా అడిగి తెలుసుకున్నారు. చాలామంది మహిళలు ఈ పథకం వల్ల నెలకు వందల రూపాయలు (ఒక ప్రయాణానికి సుమారు రూ.620 వరకు) ఆదా అవుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. ఉద్యోగినులు, విద్యార్థినులు, కూలీలు మరియు పుణ్యక్షేత్రాలకు వెళ్లే మహిళలకు ఈ పథకం ఒక వరంగా మారిందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా గుర్తుచేశారు. ముఖ్యమంత్రి మహిళా సాధికారత మరియు భద్రత పట్ల ఉన్న చిత్తశుద్ధితోనే ఇంతటి బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే గొండు శంకర్ తెలిపారు. అంతేకాకుండా, ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో ఏసీ మరియు ఎలక్ట్రిక్ బస్సులను కూడా అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని ఆయన వెల్లడించారు. స్త్రీ శక్తి పథకం ద్వారా తమ కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గిందని, మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్న ప్రభుత్వానికి బస్సులోని మహిళా ప్రయాణికులంతా ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి



ఎస్.కోట (చైతన్యరథం): తహసీల్దార్ కార్యాలయంలో కాపు సోంపురం గ్రామానికి చెందిన 588 మంది రైతులకు, భూ యజమానులకు అధికారిక రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసుపుస్తకాలను ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి స్వయంగా అందజేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో ప్రజల సొంత ఆస్తులు, సరిహద్దు రాళ్లపై సైతం జగన్ తన ఫొటోలు వేయించుకుని స్వార్థ ప్రచారం చేసుకున్న నీచ చరిత్రను తుడిచిపెడుతూ.. మన కూటమి ప్రభుత్వంలో కేవలం అధికారిక రాజముద్రతోనే భూ హక్కు పత్రాలను పంపిణీ చేస్తున్నాం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో ప్రజల ఆస్తుల పరిరక్షణ, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా మా ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## వీఎంఆర్‌డీఏలో ఘనంగా స్వాతంత్ర్యదినోత్సవం



విశాఖపట్నం (చైతన్యరథం): వీఎంఆర్‌డీఏ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం సిరిపురందరి వీఎంఆర్‌డీఏ కార్యాలయంలో వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ఎం.వి.ప్రణవ్‌గోపాల్ పాల్గొని ముందుగా మహనీయులు మహాత్మాగాంధీ, నెహ్రూ, అంబేద్కర్‌ల చిత్రపటాలకు పూలమాలంకరణ చేసి, నివాళు లర్పించారు. అనంతరం ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మనం ఈ రోజు ఇంత సురక్షిత జీవనం సాగిస్తున్నాం అంటే, ఎందరో మహనీయుల ప్రాణత్యాగాలు, పోరాటాలు, దేశభక్తి మరియు అంకితభావం ఫలితమే అని. వారి త్యాగాలను స్మరించుకోవడం, వారి ఆశయాలకు అనుగుణంగా దేశాభివృద్ధికి మన వంతు కృషి చేయడం భారతీయులుగా మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిర్దేశకత్వంలో విశాఖపట్నం మహానగర ప్రాంతం సమగ్రంగా, సుస్థిరంగా, పర్యావరణహితంగా అభివృద్ధి చెందేలా వీఎంఆర్‌డీఏ నిరంతరం కృషి చేస్తోందని, అలానే గ్రామీణ ప్రాంతాలను పట్టణాలుగా తీర్చిదిద్దేందుకు నిదులు కేటాయించటం జరుగుతుందన్నారు. ఈ లక్ష్య సాధనలో సంస్థ అధికారులు, ఉద్యోగులు మరియు సిబ్బంది అందిస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, సౌకర్యాలు మరియు పారదర్శకమైన సేవలు అందించేందుకు మరింత అంకితభావంతో పనిచేయాలని సూచించారు. వీఎంఆర్‌డీఏ ద్వారా ఇటీవల అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి అనుకున్న సమయంలో వాటిని పూర్తి చేసి విశాఖ అభివృద్ధి పట్ల మనయొక్క నిబద్ధతను చాటామని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టబోతున్నామని పేర్కొన్నారు.

## ఎందరో త్యాగమూర్తుల పుణ్యఫలమే స్వాతంత్ర్యం : మంత్రి సంధ్యారాణి



పార్వతీపురం (చైతన్యరథం): మన్యం జిల్లా కేంద్రం పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో 80వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు సందర్భంగా జాతీయ పతాక ఆవిష్కరణలో ముఖ్య అతిథిగా రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ, గిరిజన శాఖా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పాల్గొన్నారు. మొదటిగా పేరేడ్ గ్రౌండ్‌లో పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన ఆమె... 80వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతం ఆలపించారు. భారతదేశ ప్రజలందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సంధ్యారాణి... జిల్లాలో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. చిన్నారి విద్యార్థులు చేసిన నృత్యాలు, కోలాటం, థింసా, పిరమిడ్ వంటి ప్రదర్శనలు తిలకించి, వారిని అభినందించారు. ప్రభుత్వ పనితీరుకి నిదర్శనంగా ఆయా శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శకటాలను పరిశీలించారు. దేశాభివృద్ధే మన లక్ష్యంగా, ఐకమత్యమే మన బలంగా, త్రివర్ణ పతాకం స్ఫూర్తితో వికసిత భారత్ – వికసిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో ప్రతి ఒక్కరం భాగస్వాములం అవుదామని ఈ సందర్భంగా సంధ్యారాణి పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్ర్య ఎందరో త్యాగధనుల త్యాగఫలంగా లభించిన ఈ స్వేచ్ఛను రక్షించడం ప్రతి భారతీయుడి బాధ్యత అని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పేర్కొన్నారు.

## 80 ఏళ్ల స్వతంత్ర భారతదేశ ఔన్నత్యాన్ని గుర్తించి పౌరులు బాధ్యతగా మెలగాలి

**●పార్వతీపురంలో జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర**



పార్వతీపురం (చైతన్యరథం): స్వతంత్ర భారతదేశం 80 సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. పార్వతీపురంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నియోజకవర్గ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రపంచంలోనే భారతదేశం నేడు అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఒకటిగా, అపారమైన అవకాశాలకు నిలయంగా ఎదుగుతోందన్నారు. రాబోయే రోజుల్లో అన్ని రంగాల్లోనూ దేశ ప్రజలకు విస్తృత అవకాశాలు అందుబాటులోకి రానున్నాయని పేర్కొన్నారు. కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో సమర్థవంతమైన పాలన, రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు కల్పించే దిశగా పాలన కొనసాగుతోందని తెలిపారు. మహిళలు పురుషులతో సమానంగా ఉద్యోగ, వ్యాపార, పారిశ్రామిక రంగాలతో పాటు రాజకీయ రంగంలోనూ మరింత ఉన్నత స్థాయికి ఎదిగేందుకు విస్తృత అవకాశాలు లభిస్తున్నాయని ఎమ్మెల్యే అన్నారు.

## జీసీసీ ప్రధాన కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**●పాల్గొన్న రాష్ట్ర గిరిజన సహకార సంస్థ ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్**



విశాఖపట్నం (చైతన్యరథం): 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని విశాఖపట్నంలోని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ (జీసీసీ) ప్రధాన కార్యాలయంలో ఎండీ శోభిక ఐఏఎస్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర గిరిజన సహకార సంస్థ ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించి, అనంతరం జీసీసీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు "బెస్ట్ ఎంప్లాయి" మెడల్‌తో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. జీసీసీ ఏర్పాటైన అనంతరం ప్రధాన కార్యాలయంలో ఉద్యోగులకు ఈ విధంగా బెస్ట్ ఎంప్లాయి అవార్డులు అందించడం ఇదే తొలిసారి అని ఉద్యోగులు పేర్కొన్నారు. ఉద్యోగుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తున్న ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, ఎండీ శోభిక ఐఏఎస్‌లకు ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగుల్లో మరింత ఉత్సాహం, బాధ్యత పెంచేలా ప్రతిభను గుర్తించి అవార్డులు అందించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

## ప్రజలు సంతోషమే ప్రభుత్వానికి ముఖ్యం : సియ్యారి దొన్నుదొర

**● అరకులో ఘనంగా స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు... జెండాను ఆవిష్కరించిన టీడీపీ నేతలు**



అరకు (చైతన్యరథం): ప్రజల ముఖాల్లో సంతోషం చూసేందుకు ప్రభుత్వం ఎంతవరకు అయినా శ్రమిస్తుందని ఆ విషయంలో వెనకడుగు వేయబోమని తెలుగుదేశం పార్టీ అరకు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం ప్రాంతీయ జోన్ ఛైర్మన్ సియ్యారి దొన్ను దొర పేర్కొన్నారు. ప్రజల జీవనస్థితిగతులు మార్చేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని దానిలో భాగంగానే అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. అరకు వేలి మండలం ఎండపల్లి వలస ఏపీఆర్ స్కూల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు దొన్ను దొర ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం స్వీకరించారు. అనంతరం పిల్లలతో కలిసి సహా పంక్తి భోజనం చేసి వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు నిరంతరం శ్రమిస్తుందన్నారు. దానికోసం అన్ని విధాలుగా శక్తివంచన లేకుండా కృషి చేస్తుందని చెప్పారు. విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చారని గిరిజన ప్రాంతంలో డోలిరహిత సమాజ నిర్మాణం కోసం కృషి చేస్తుందని చెప్పారు. ప్రభుత్వ లక్ష్యాలు నెరవేరాలంటే ప్రజల సహకారం కూడా అవసరం అన్నారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న ప్రతిపక్షాలు చేస్తున్న ప్రచారాన్ని నమ్మి వారి మాదిరిగానే ప్రజలకు ద్వారా ప్రవర్తిస్తే నష్టపోయేది గిరిజన ప్రజలే అన్నారు. అభివృద్ధి లేకపోతే జరిగే పరిణామం ఎలా ఉంటుందో గత ఐదేళ్ల పాలనలో చూశామన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కనీసం ఒక్క రోడ్డు అయినా గిరిజన ప్రాంతానికి వేశారా? అని ఆయన ప్రశ్నించారు. ఈరోజు గిరిజనుల కష్టాలను తెలుసుకొని నేరుగా ప్రభుత్వం వాటికి పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు.

## మహిళల భద్రత, అభ్యున్నతే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయం

**◆ఎంపీ కలిశెట్టి, ఎమ్మెల్యే ఈశ్వరరావు**



ఎచ్చెర్ల (చైతన్యరథం): భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా, కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో "రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి – సంక్షేమం"పై, మహిళల భద్రత, అభ్యున్నతకై కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి పథకం అమలుపై రణస్థలం మండల కేంద్రం నుంచి లావేరు మండలం బొంతుపేట వరకు మహిళలతో కలిసి పల్లె వెలుగు బస్సులో విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, ఎచ్చెర్ల నియోజకవర్గ శాసనసభ్యులు నడికుదుటి ఈశ్వరరావు ప్రయాణించారు. మహిళల భద్రత, ఆర్థిక స్వావలంబన, సాధికారతే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని పేర్కొంటూ, మహిళల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, భద్రతా చర్యలపై మహిళలతో ప్రత్యక్షంగా చర్చించారు. ముఖ్యంగా "స్త్రీ శక్తి" పథకం ప్రారంభమై సంవత్సరం పూర్తయిన సందర్భంగా, ఈ పథకం ద్వారా మహిళలకు కలుగుతున్న ప్రయోజనాలు, ప్రజా రవాణాలో మహిళలకు అందుతున్న సౌకర్యాలు, మహిళల సాధికారత కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలను మహిళలకు వివరించారు. మహిళల అభిప్రాయాలను, సమస్యలను స్వయంగా తెలుసుకుంటూ వారితో మమేకమై సాగిన ఈ బస్సు ప్రయాణం మహిళా సాధికారతకు కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనంగా నిలిచింది. "మహిళల భద్రతే మా బాధ్యత – మహిళల అభ్యున్నతే మా లక్ష్యం" అనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలియజేశారు.

## ఉత్తమ సమాజ సేవకులకు ప్రశంసా పత్రాలు పంపిణీ చేసిన మంత్రి కొల్లు



మచిలీపట్నం (చైతన్యరథం): విద్య, వైద్యం, స్వయం ఉపాధి రంగాల్లో ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ వంటి అనేక సామాజిక సేవలు అందిస్తున్న పురిటిగడ్డకు చెందిన ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు డాక్టర్ వేమూలపల్లి సురేష్ – రోజా దంపతులకు 'ఉత్తమ సమాజ సేవకులు' అవార్డు అందుకున్నారు. మచిలీపట్నంలో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, ఇన్చార్జ్ కలెక్టర్ పి. నవీన్, ఎస్పీ విద్యాసాగర్ నాయుడు చేతులమీదుగా అవార్డు, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా వారికి పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

## మహిళల ఆర్థిక స్వావలంబనకు 'స్త్రీ శక్తి' ఉచిత బస్సు ప్రయాణం

**● ప్రయాణికులతో స్వయంగా మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్న బొడ్డు వెంకటరమణ చౌదరి**



రాజానగరం (చైతన్యరథం): మహిళలకు ప్రజా రవాణాను మరింత చేరువ చేయడంతో పాటు వారి ప్రయాణ ఖర్చును తగ్గించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న 'స్త్రీ శక్తి' ఉచిత బస్సు ప్రయాణ పథకంపై రాజానగరం నియోజకవర్గ ఇన్ఛార్జ్, రూడా ఛైర్మన్, తూర్పుగోదావరి జిల్లా టీడీపీ అధ్యక్షులు బొడ్డు వెంకటరమణ చౌదరి మహిళా ప్రయాణికుల నుంచి నేరుగా అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు ఏ మేరకు ఉపయోగపడుతున్నాయో తెలుసుకునే ఉద్దేశంతో ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన బొడ్డు.. మహిళా ప్రయాణికులు, కండక్టర్లతో మాట్లాడారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల కలుగుతున్న ప్రయోజనాలు, రోజువారీ ప్రయాణాల్లో ఎదురవుతున్న ఇబ్బందులు, గతంలో అయ్యే ఖర్చుతో పోలిస్తే ప్రస్తుతం లభిస్తున్న ఆర్థిక వెసులుబాటు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహిళా ప్రయాణికులు మాట్లాడుతూ.. ఉద్యోగాలు, విద్య, వైద్యం, మార్కెట్లు, ఇతర అవసరాల కోసం ప్రతిరోజూ ప్రయాణించే తమకు 'స్త్రీ శక్తి' పథకం ఎంతో ఉపయోగకరంగా ఉందని తెలిపారు. ప్రయాణ ఖర్చు తగ్గడంతో కుటుంబ ఆర్థిక భారం కూడా కొంత మేర తగ్గుతోందని పేర్కొన్నారు.

**మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న పథకం**

ఈ సందర్భంగా బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా వారి కుటుంబాలపై పడే ప్రయాణ ఖర్చు తగ్గుతుందని అన్నారు. మహిళలు తమ అవసరాల కోసం స్వేచ్ఛగా, భద్రంగా ప్రయాణించేందుకు ఈ పథకం దోహదపడుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలితాలు ప్రజలకు వాస్తవంగా అందుతున్నాయా లేదా అనేది తెలుసుకోవడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని బొడ్డు అన్నారు. అందుకే ప్రజల మధ్యకు వెళ్లి వారి అనుభవాలను నేరుగా తెలుసుకుంటున్నామని తెలిపారు.

## కాకినాడ టీడీపీ జిల్లా కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



కాకినాడ (చైతన్యరథం): కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నాయకులు, కార్యకర్తలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, కాకినాడ జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా, ప్రొఫెషనల్ వింగ్ జిల్లా అధ్యక్షులు వనమాడి మోహన్ వర్మ, టౌన్ పార్టీ అధ్యక్షులు మల్లిపూడి వీరు హాజరై మువ్వన్నెల జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. జెండా ఆవిష్కరణ తర్వాత నాయకులు, కార్యకర్తలు ఒకరికొకరు మిఠాయిలు పంచిపెట్టి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణంలో జాతీయ స్ఫూర్తి, దేశభక్తి వెల్లివిరిసింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ... భారతదేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో సమరయోధులు తమ ప్రాణాలను త్యాగం చేశారని, వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని గుర్తుచేశారు. దేశం కోసం పోరాడిన మహనీయుల ఆశయాలు, స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. యువత దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావంతో ముందుకు సాగుతూ దేశాభివృద్ధిలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. దేశ సమగ్రత, జాతీయ ఐక్యతను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడుతూ సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ప్రజా సేవే ప్రధాన లక్ష్యంగా, అమరవీరుల స్ఫూర్తితో నిరంతరం ప్రజలకు సేవ చేయాలని నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

## ఎందరో త్యాగమూర్తుల ఫలితం మనందరికీ స్వాతంత్రం

**●అమరవీరుల త్యాగాలు నేటి యువతరానికి స్ఫూర్తి...**

**●డి.బ్లాక్ నందు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గోరంట్ల**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): ఎందరో త్యాగమూర్తుల ఫలితమే మనందరికీ ఈరోజు స్వాతంత్ర్య దినోత్సవమని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పురస్కరించుకుని హుకుంపేట పంచాయతీ, డి.బ్లాక్ నందు జెండా వందన కార్యక్రమంలో ఎమ్మెల్యే గోరంట్ల పాల్గొన్నారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ... ఆనాటి అమరవీరుల త్యాగాలు నేటి యువతరానికి స్ఫూర్తిదాయకమని, వారందరూ ఎన్నో పోరాటాలు చేసి మనకి స్వతంత్రాన్ని అందించారని తెలిపారు. స్వాతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరాలు గడిచినప్పటికీ కూడా పేదరికం పూర్తిగా పోలేదని, ఇంకా అక్షరాస్యత పెరగాల్సిన అవసరం ఉందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ వైపు దృష్టి సారించి ప్రజలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని తెలిపారు. మన రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తుందని, అనేక నూతన విధానాలను అమలు చేస్తూ ముందుకు వెళుతుందని, ఒకవైపు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తూనే ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తున్నామని తెలిపారు. అనంతరం హర్ ఘర్ తిరంగా అంటూ నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన ఎమ్మెల్యే పితాని



ఆచంట (చైతన్యరథం): మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'స్త్రీ శక్తి' పథకం ఏడాది పూర్తైన సందర్భంగా 'స్త్రీ శక్తికి సంవత్సరం– రెట్టింపైన ఆత్మగౌరవం' పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ పాల్గొన్నారు. స్వాతంత్ర్య వేడుకల అనంతరం మార్టేరు వేణుగోపాల ఆడిటోరియం నందు ఏర్పాటు చేసిన అభినందన సభలో అత్యుత్తమ సేవలందించిన మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ– డిఆర్డిఏ వెలుగు శాఖ మహిళా సిబ్బందిని శాలువా కప్పి సన్మానించారు. అనంతరం మార్టేరు సెంటర్ నుంచి పెనుమంట్ర వరకూ పల్లెవెలుగు బస్సులో మహిళలతో కలిసి ప్రయాణించారు.

## 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు



గోపాలపురం (చైతన్యరథం): డా.బిఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో శనివారం నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను అర్పించిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ అభివృద్ధిలో యువత, విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, దేశ సేవకు అంకితభావంతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

## స్త్రీ శక్తికి సంవత్సరం - రెట్టింపైన ఆత్మగౌరవం



నిడదవోలు (చైతన్యరథం): మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న 'స్త్రీ శక్తి' పథకం విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన "స్త్రీ శక్తికి సంవత్సరం – రెట్టింపైన ఆత్మగౌరవం" కార్యక్రమంలోఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఛైర్మన్... నిడదవోలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్ఛార్జ్ బూరుగుపల్లి శేషారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేలివెన్ను నుంచి కాల్దరి వరకు పల్లె వెలుగు బస్సులో మహిళలతో కలిసి ప్రయాణించి, స్త్రీ శక్తి పథకం ద్వారా వారికి కలుగుతున్న ప్రయోజనాలు, ఆదా అవుతున్న ప్రయాణ ఖర్చులు, పథకం పట్ల వారి అభిప్రాయాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.

## విద్యార్థుల్లో బాధ్యత, స్ఫూర్తి పెరగాలి

- స్వాతంత్ర్య ఫలాలను దేశ ప్రగతికి ఇంధనంగా మార్చాలి
- మహనీయుల పోరాటాలను ఆదర్శంగా తీసుకోవాలి
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



గుంటూరు (చైతన్యరథం): స్వాతంత్ర్య దినోత్సవ వేళ గుంటూరు తూర్పు నియోజకవర్గంలో జాతీయ జెండా రెపరెపలాడింది. ప్రతి గుండెలో దేశభక్తి ఉప్పొంగింది. నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ పాల్గొని జాతీయ జెండాను ఎగుర వేశారు. మువ్వన్నెల జెండాకు వందనం చేశారు. తొలుత స్థానిక తూర్పు కార్యాలయం, తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయం, అంజుమన్ పాఠశాల, బీఆర్ స్టేడియం కాంప్లెక్స్, కల్ప అసోసియేషన్ ఆధ్వర్యంలో సంగడిగుంట చాకలిబజారు, నల్లచెరువు మినీ లారీ స్టాండ్, ఇక్బాల్ మసీద్ కాంప్లెక్స్, బేరింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాయాబజార్, పల్నాడు బస్టాండ్ ఆటోస్టాండ్, తారకరామనగర్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాకాని రోడ్డు, ముస్లిం కబరస్తాన్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో పాత బస్టాండ్, పూల మార్కెట్, బ్రైట్ హారిజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంజుమన్ షాదీఖానా వద్ద జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే నసీర్ హాజరయ్యారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ... దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా దేశ చరిత్ర, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, రాజ్యాంగ విలువలను తెలుసుకోవాలని సూచించారు. విద్య ద్వారా పొందే అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

## ఎందరో మహనుభావుల త్యాగఫలం వల్లనే దేశానికి స్వాతంత్రం : ఎంపీ కేశినేని

- 2047 వికసిత్ భారత్, వికసిత్ ఏపీ లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం
- తన కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ




విజయవాడ (చైతన్యరథం): 80వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకుని విజయవాడ గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్ (ఎంపీ కార్యాలయం) నందు వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ ముఖ్యఅతిథిగా పాల్గొని జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... ముందుగా దేశ ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎందరో మహనుభావుల త్యాగఫలం ఈరోజు ఈ దేశానికి స్వాతంత్రం లభించిందని బ్రిటిష్ వారి కబంధహస్తాల నుండి ఈ దేశ స్వాతంత్ర కోసం పోరాడిన ప్రతి ఒక్క స్వాతంత్ర సమరయోధుడు పోరాటాన్ని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని ఎంపీ చిన్ని అన్నారు వారి స్ఫూర్తితో ప్రజలందరికీ మేలు చేసేలా అనేక కార్యక్రమాలను ఎన్డీఏ రూపొందించి అమలు చేస్తుందని అన్నారు ప్రధాని మోదీ సీఎం చంద్రబాబుల సారథ్యంలో ఏపీ అభివృద్ధిలో పరుగులు పెడుతుందని తెలియజేశారు.

## ఏపీఐడీసీ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- జెండాను ఆవిష్కరించిన చైర్మన్ దేగల ప్రభాకర్...



తాడేపల్లి (చైతన్యరథం): 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఐడీసీ) ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. తాడేపల్లిలోని ఏపీఐడీసీ ప్రధాన కార్యాలయంలో శనివారం ఉదయం నిర్వహించిన వేడుకల్లో కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపిస్తూ జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ దేగల ప్రభాకర్ మాట్లాడుతూ... స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ ప్రగతికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి, పెట్టుబడుల ప్రోత్సాహం, ఉపాధి అవకాశాల కల్పనలో ఏపీఐడీసీ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు.

## మహిళల ఆర్థిక సాధికారతకు స్త్రీ శక్తి చిహ్నంగా నిలిచింది

- మహిళలతో కలిసి స్త్రీశక్తి పథకం తొలి వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట (చైతన్యరథం): రాష్ట్ర మహిళల ఆర్థిక సాధికారతకు స్త్రీ శక్తి పథకం చిహ్నంగా నిలిచిందని, పథకం అమలుతో ముఖ్యమంత్రి చంద్రబాబు మహిళల జీవనభద్రతకు నమ్మకమైన భరోసా అందించారని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. కూటమి ప్రభుత్వం స్త్రీ శక్తి పథకం ప్రారంభించి ఏడాది పూర్తయిన సందర్భంగా చిలకలూరిపేట ఆర్టీసీ డిపోలో మహిళలు నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి ప్రత్తిపాటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి పథకంపై మహిళలతో మాట్లాడి, వారి అభిప్రాయాలు, స్త్రీ శక్తి ప్రయోజనాల గురించి తెలుసుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు.

**ఏడాదిలో 87 కోట్ల ఉచిత ప్రయాణాలు.. ప్రతి కుటుంబానికి నెలకు రూ.1,500 నుంచి రూ.2 వేల ఆదా**



స్త్రీ శక్తి పథకానికి ప్రభుత్వం ఇప్పటికే రూ.3వేల కోట్లకు పైగా ఖర్చుచేసిందని, కేవలం ఏడాదిలోనే 87 కోట్ల ఉచిత ప్రయాణాలు నమోదు అయ్యాయని, ఇంతటి అద్భుతమైన పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తున్నందుకు ప్రజాప్రతినిధులుగా తాము గర్విస్తున్నామని ప్రత్తిపాటి పేర్కొన్నారు. సగటున రోజుకు 24 లక్షల మంది మహిళలు స్త్రీ శక్తి పథకంద్వారా ఆర్టీసీలో ఉచితంగా ప్రయాణిస్తున్నారని, ప్రతి కుటుంబానికి నెలకు రూ.1,500 నుంచి రూ.2వేల వరకు ఆదా అవుతోందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. విద్యార్థినులు, గృహిణులు, చిరువ్యాపారాలు చేసుకునే మహిళలకు పథకం ఎంతగానో ఉపయోగపడుతోందని, ఉచిత బస్సు ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకుంటున్న మహిళలు విరివిగా ఆలయాల సందర్శన చేస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మరోసారి దాతృత్వం చాటుకున్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు

- సైనిక్ స్కూల్ అభివృద్ధికి రూ.25 లక్షల విరాళం
- ఆర్చరీ అకాడమీకి మరో రూ.5 లక్షలు
- కేతనకొండలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




మైలవరం (చైతన్యరథం): దేశభక్తి, క్రమశిక్షణతో కూడిన విద్యార్థులను తీర్చిదిద్దడంలో సైనిక్ స్కూల్స్‌ది కీలక పాత్ర అని మైలవరం ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణప్రసాదు అన్నారు. విద్యా రంగం అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తూ మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్న ఆయన, ఇబ్రహీంపట్నం మండలం కేతనకొండలో మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ గుర్తింపు పొందిన విద్యాభారతి ఆంధ్రప్రదేశ్ యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నేతాజీ సైనిక్ స్కూల్ అభివృద్ధికి రూ.25 లక్షల విరాళాన్ని ప్రకటించారు. అలాగే విల్లువిద్యను ప్రోత్సహించడానికి చెరుకూరి ఓల్గా ఆర్చరీ అకాడమీకి రూ.5లక్షలు ప్రకటించారు. ఇబ్రహీంపట్నం మండలం కేతనకొండలోని నేతాజీ సైనిక్ స్కూల్ ప్రాంగణంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ హోంమంత్రి వసంత నాగేశ్వరరావు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ విద్యార్థులు దేశభక్తి గీతాలు, ప్రసంగాలు నిర్వహించారు. పాఠశాల ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది.

## అన్న క్యాంటీన్ల సేవలకు అవార్డులు... పురస్కారం అందుకున్న సంస్థ ప్రతినిధులు



ఆనందపురం (చైతన్యరథం): అన్న క్యాంటీన్లను గత రెండేళ్లుగా నిర్విరామంగా నిర్వహిస్తూ పేదలకు సేవలందిస్తున్న విశాఖపట్నం హరేకృష్ణ మూవ్మెంట్ ఛారిటబుల్ ఫౌండేషన్‌కు పురస్కారం లభించింది. స్వాతంత్ర్య దినోత్సవంలో భాగంగా ప్రభుత్వం తరఫున ఈ అవార్డును అందజేశారు. ఫౌండేషన్ ప్రతినిధులు గోస్వామి భక్త దాస, మేనేజర్ శ్రీరామ్ ప్రసాద్.. మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా కలెక్టర్ అభిషిక్త కిషోర్ చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని స్వీకరించారు. హరేకృష్ణ మూవ్మెంట్ జిల్లా అధ్యక్షుడు నిష్కించన భక్తి దాస ఆధ్వర్యంలో అక్షయపాత్ర, టచ్‌స్టోన్ ఫౌండేషన్ సంస్థల ద్వారా విశాఖ జిల్లాలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా అన్న క్యాంటీన్ల ద్వారా పేదలు, నిరుపేదలకు అందిస్తున్న సేవలను గుర్తించి ఈ పురస్కారం అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ గౌరవం భవిష్యత్తులో మరింత అంకితభావంతో ప్రజాసేవ చేసేందుకు స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. అవార్డు అందించిన ప్రభుత్వానికి, జిల్లా అధికారులకు, సేవా కార్యక్రమాలకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ ఫౌండేషన్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆమదాలవలస మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా పేడాడ రామ్మోహన్



ఆమదాలవలస (చైతన్యరథం): ఆమదాలవలస మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా జనసేన పార్టీ ఆమదాలవలస నియోజకవర్గ సమన్వయకర్త పేడాడ రామ్మోహన్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమదాలవలస ఎమ్మెల్యే, రాష్ట్ర పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ పాల్గొని పేడాడ రామ్మోహన్, డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలిపారు. మార్కెట్ కమిటీ ద్వారా రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు, మార్కెటింగ్ సౌకర్యాలు, రైతులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో మార్కెట్ కమిటీలు కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. ఆమదాలవలస మార్కెట్ కమిటీ అభివృద్ధికి, రైతులకు అందుబాటులో ఉండేలా సేవలను బలోపేతం చేసేందుకు చైర్మన్ కృషి చేయాలని ఆకాంక్షించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం పేడాడ రామ్మోహన్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని మార్కెట్ కమిటీని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, మార్కెట్ కమిటీ అధికారులు, సిబ్బంది, రైతులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

జోన్-4
(ఒంగోలు, నెల్లూరు, రాజంపేట, తిరుపతి, చిత్తూరు)
చైతన్యరథం

# భారతదేశంలో పుట్టడం అందరికీ గర్వకారణం



## స్వాతంత్ర్య వేడుకల్లో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

ముత్తుకూరు (చైతన్యరథం): సర్వేపల్లి నియోజకవర్గంలో 80వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముత్తుకూరులోని ఈదూరు ఈశ్వరమ్మ జెడ్పీ హైస్కూల్‌లో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. శ్రీచైతన్య పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని, విద్యార్థులతో కలిసి ముత్తుకూరు బస్టాండ్ వరకు తిరంగా ర్యాలీలో పాల్గొన్నారు. బస్టాండ్ నుంచి ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన ఎమ్మెల్యే.. స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు అందుతున్న ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యంపై మహిళా ప్రయాణికులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఉచిత ప్రయాణంతో తమకు ఎంతో ప్రయోజనం కలుగుతోందని మహిళలు తెలిపారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీ, భగత్‌సింగ్, సుభాష్‌చంద్రబోస్, సర్దార్ వల్లభాయ్ పటేల్, బాలగంగాధర్ తిలక్ వంటి మహనీయులతో పాటు లక్షలాది మంది చేసిన త్యాగాలను స్మరించుకోవాలన్నారు. నెల్లూరు జిల్లాకు చెందిన పొట్టి శ్రీరాములు, పొనకా కనకమ్మ, బెజవాడ గోపాల్‌రెడ్డి, ఆనం చెంచుసుబ్బారెడ్డి, వెన్నెలకంటి రాఘవయ్య, సోమిరెడ్డి ఆదినారాయణరెడ్డి, ముత్తుకూరు వాసి ఈదూరు సుందరరామిరెడ్డి తదితరులు స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. భారత్ ఆర్థికంగా ప్రపంచంలో నాలుగో స్థానానికి చేరుకోవడం దేశ ప్రగతికి నిదర్శనమని, సుస్థిర అభివృద్ధి దిశగా భారత్ వేగంగా ముందుకు సాగుతోందన్నారు. గొప్ప చరిత్ర, విలువలు, సంస్కృతి కలిగిన భారతదేశంలో జన్మించడం ప్రతి ఒక్కరికీ గర్వకారణమని పేర్కొంటూ దేశ ప్రజలకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. పై కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జీలు జలదంకి సుధాకర్, సాబీర్ ఖాన్, నెల్లూరు రూరల్ నియోజకవర్గం టీడీపీ యువత అధ్యక్షుడు నందిపాటి శ్యామ్, టీడీపీ నాయకులు మునీర్ సుభాష్ తదితరులు ఉన్నారు.

# ఒంగోలులో భారీ జాతీయ పతాక ప్రదర్శన

## కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల తదితరులు



ఒంగోలు (చైతన్యరథం): నగరంలోని అద్దంకి బస్ స్టాండ్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద నుండి కర్నూల్ రోడ్డు ఫ్లైఓవర్ వరకు కూటమి పార్టీల ఆధ్వర్యంలో భారతదేశ స్వాతంత్ర్యం సిద్ధించి 80 సంత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన "తిరంగా యాత్ర" ర్యాలీ లో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు, పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఉడా చైర్మన్ రియాజ్, బీజేపీ జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. 900 అడుగుల జాతీయ జెండా కూటమి పార్టీ నాయకులు విద్యార్థులతో కలిసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ "భారతీయులకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ నా హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు" అని తెలిపారు.

జాతీయ జెండా మన స్వాతంత్ర్యానికి ప్రతీక మాత్రమే కాకుండా, మన ఆత్మగౌరవానికి ప్రతిబింబం, ఐక్యతకు చిహ్నం, భవిష్యత్‌కు మార్గదర్శకమని అన్నారు. ఎన్నో దశాబ్దాల పోరాటం, ఎందరో మహనీయుల త్యాగాలు, అమరవీరుల ప్రాణత్యాగాల ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం లభించిందన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 100 సంవత్సరాలు పూర్తయ్యే 2047 నాటికి భారతదేశాన్ని, ఆంధ్రప్రదేశ్‌ను నెంబర్ వన్‌గా నిలపాలనే సంకల్పంతో అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ తమ రంగంలో బాధ్యతగా పనిచేయడమే దేశ నిర్మాణంలో భాగమని తెలిపారు. విద్యార్థులు నైపుణ్యంతో ఆవిష్కరణలు చేయాలని, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని, ఉద్యోగులు అంకితభావంతో పనిచేయాలని, మహిళలు అవకాశాలను అందిపుచ్చుకుని సాధికారత సాధించాలని పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ గారు నిర్దేశించిన వికసిత్ భారత్ లక్ష్యం, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలు పరస్పరం అనుసంధానమై ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ సీనియర్ నాయకులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# దివ్యాంగులకు త్రిచక్రవాహనాల పంపిణీ

దర్శి (చైతన్యరథం): ముండ్లమూరు మండలం, పురిమెట్ల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న 18 మంది విద్యార్థులకు దర్శి టీడీపీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ 18 మంది విద్యార్థులకు సైకిళ్లను అందించిన దాత వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డిని అభినందించారు. దర్శి మార్కెట్ కమిటీ కార్యాలయంలో శనివారం 20 మంది విభిన్న ప్రతిభావంతులకు త్రిచక్ర వాహనాలు (ట్రై సైకిళ్ళు) పంపిణీ చేశారు. వారితో పాటు టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ గారు, దర్శి సొసైటీ అధ్యక్షుడు కలువకొలను చంద్రశేఖర్, దర్శి ఏఎంసి చైర్మన్ దారం నాగవేణి, సుబ్బారావు, దర్శి టౌన్ టిడిపి పుల్లలచెరువు సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్లు తలారి కోటయ్య, సందు వెంకట్రావు, పూసల ఓబయ్య, సానే సుబ్బయ్య, కర్నా శ్రీను, కౌన్సిలర్లు, దర్శి నియోజకవర్గంలోని వివిధ హోదాల్లో ఉన్న టీడీపీ నాయకులు, క్లస్టర్లు, యూనిట్, బూత్ ఇంచార్జిలు, కౌన్సిలర్లు, వార్డ్ టీడీపీ అధ్యక్షులు పాల్గొన్నారు.



యర్రగొండపాలెం పట్టణంలోని స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం ప్రారంభించి ఒక సంవత్సరం అయిన సందర్భంగా మహిళలతో మాట్లాడి స్వయంగా బస్సు ఎక్కి మహిళలతో మాట్లాడిన యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు గారు. ఈ సందర్భంగా స్త్రీ శక్తి పథకం చాలా ఉపయోగకరంగా ఉందని మహిళలు హర్షం వ్యక్తం చేసారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య వేడుకల దృశ్యమాలిక









# ఉచిత బస్సు ప్రయాణంతో మహదానందం

## శ్రీశక్తి పథకంపై నాయకుల ఎదుట సంతోషం వ్యక్తం చేసిన మహిళలు



కదిరి (చైతన్యరథం): నియోజకవర్గం కదిరి ఆర్టీసీ బస్టాండ్ వద్ద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'స్త్రీ శక్తి' పథకం ఏడాది పూర్తైన సందర్భంగా 'స్త్రీ శక్తికి సంవత్సరం రెట్టింపైన ఆత్మగౌరవం' పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక శాసనసభ సభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ కడప ఆర్టీసీ రీజియన్ చైర్మన్ పూలనాగరాజుతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'స్త్రీ శక్తి' పథకం ద్వారా చేకూరుతున్న ప్రయోజనాల గురించి మహిళలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీలను నిలబెట్టుకుంటూ... రాష్ట్ర మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తూ అమలులోకి తెచ్చిన స్త్రీశక్తి పథకం అన్ని ప్రాంత మహిళలకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తోందని ఆర్థికంగా ఇబ్బందులుండే మహిళలకు ఎక్కడకు వెళ్లాలన్నా ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు కూటమి ప్రభుత్వం కు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.

# బీసీ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## గురుకుల పాఠశాల ప్రారంభోత్సవంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



కదిరి (చైతన్యరథం): మండలంలో మహాత్మా జ్యోతిరావు పూలే (ఎంజేపీ) బీసీ బాలుర నూతన గురుకుల పాఠశాలను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, ఆర్టీసీ కడప రీజియన్ చైర్మన్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ.. బీసీ, పేద, వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించి, వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. విద్య ద్వారానే సామాజిక, ఆర్థిక సాధికారత సాధ్యమని, ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే ప్రభుత్వ సంకల్పమని తెలిపారు.. మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలల ద్వారా బీసీ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు వసతి, భోజనం, క్రీడలు, డిజిటల్ విద్య వంటి సౌకర్యాలను అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం బీసీ సంక్షేమానికి పెద్దపీట వేస్తూ విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి, ఆర్థిక సాధికారత రంగాల్లో అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు.బీసీ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని గురుకుల విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఎంజేపీ గురుకుల పాఠశాలల్లో మౌలిక వసతుల మెరుగుదల, నాణ్యమైన భోజనం, పరిశుభ్రమైన వాతావరణం, అవసరమైన విద్యా సౌకర్యాల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా 80వ స్వాతంత్ర్య వేడుకలు

## పాల్గొన్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల

మడకశిర (చైతన్యరథం): ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మొదట ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు గాంధీ విగ్రహానికి పూలమాలవేసి, అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. మిగిలిన ప్రభుత్వ కార్యాలయాల్లో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పే స్వామితో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటుతూ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు.



## గిద్దలూరులో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

గిద్దలూరు (చైతన్యరథం): పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి జెండాకు వందనం చేశారు. తదుపరి మున్సిపాలిటీ పరిధిలో ప్రజారోగ్యం, పరిశుభ్రత కోసం నిరంతరం సేవలందిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను ఎమ్మెల్యే శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారికి నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పట్టణ పరిశుభ్రతను కాపాడటంలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎంతో కీలకమని, ఎండా వానలను లెక్కచేయకుండా ప్రజల ఆరోగ్యం కోసం వారు అందిస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు.



పెనుకొండలోని టీడీపీ కార్యాలయంలో రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత,జౌళి, శాఖల మంత్రి సవిత 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పతాకావిష్కరణ చేసి ప్రజలందరికీ 80 వ స్వాతంత్ర్య దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆలూరు టీడీపీ ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం శ్రీశక్తి వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు.

# తాడిపత్రిలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

## పాల్గొన్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి, దివాకర్‌రెడ్డి, ప్రభాకరరెడ్డి

తాడిపత్రి (చైతన్యరథం): 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శాసనసభ్యులు జేసీ అష్మిత్ రెడ్డి ఆధ్వర్యంలో తాడిపత్రి పట్టణంలోని కొత్త బ్రిడ్జి వద్ద 115 అడుగుల ఎత్తు 30 అడుగుల పొడవు ఉన్న మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జేసీ అష్మిత్ రెడ్డి పట్టణ ప్రముఖులు, విద్యార్థులతో కలిసి వందేమాతరం, జాతీయ గీతాలాపన చేశారు. స్వాతంత్ర్య దినోత్సవాన మువ్వన్నెల జెండాలతో విద్యార్థులు ఉత్సాహంగా గడిపారు... ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, జేసీ దివాకర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.





# ఖండాంతరాల్లో మిన్నంటిన భారత స్వాతంత్ర్య వేడుకలు

- దుబాయ్, అబుదాబి, సౌదీ అరేబియా, ఒమాన్, ఖతార్, కువైట్‌ల్లో సంబరాలు
- రాయబార కార్యాలయాల్లో 'వందేమాతరం' గీతాలాపన, త్రివర్ణ పతాకావిష్కరణ
- 'సూర్యపథ్ తిరంగా' గ్లోబల్ రిలేలో ఉత్సాహంగా పాల్గొన్న ప్రవాస భారతీయులు






**దుబాయ్/అబుదాబి/సౌదీ అరేబియా/ కువైట్:** గల్ఫ్ దేశాల్లోని ప్రవాస భారతీయులు 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కేంద్ర ప్రభుత్వ తాజా మార్గదర్శకాలను అనుసరించి భారతీయ ఎంబసీల వేడుకల్లో పూర్తి ఆరు చరణాల వందేమాతర గేయాన్ని ఆలపించారు. సౌదీ అరేబియా, యూఏఈ తదితర దేశాల్లో జాతీయ జెండా ఎగురవేసిన సందర్భంగా భారత్‌మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. ఈసారి దుబాయిలో భారతీయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 'హర్ ఘర్ తిరంగా', 'భారత్ కో జానియే' కార్యక్రమాలకు కూడా విదేశాల్లో విశేష స్పందన లభించింది.

కాలమానం ప్రకారం సూర్యపథ్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ఒక దేశం తర్వాత మరో దేశంలోని ఎంబసీలు క్రమంగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. సమయ పీఠిక ప్రకారం సెంట్రల్ ఆసియాలోని ఉజ్బెకిస్థాన్ మొదలు గల్ఫ్‌లోని ఒమాన్, సౌదీ అరేబియాల్లో.. ఆపై ఇథియోపియాలో వేడుకలు జరిగాయి.

దుబాయిలో నూతన కాన్సుల్ జనరల్ డాక్టర్ ఇ.విష్ణువర్ధన్ రెడ్డి మువ్వన్నెల జెండాను ఎగురవేసి రాష్ట్రపతి ప్రసంగ పాఠాన్ని చదివి వినిపించారు. పాస్‌పోర్టుల జారీలో గత కొంత కాలంగా పెండింగులో ఉన్న అన్ని దరఖాస్తులను పరిష్కరించామని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. ప్రవాసీయుల సంక్షేమం, భారతీయ వాణిజ్య సంబంధాల బలోపేతానికి తాము ప్రాధాన్యం ఇస్తున్నామని విష్ణువర్ధన్‌రెడ్డి చెప్పారు. తెలుగు రసమయి పక్షాన ఎస్వీ రెడ్డి, తెలుగు అసోసియేషన్ పక్షాన మసీయోద్దీన్, దినేష్, జాఫర్, భీం, తౌఫీఖ్, సౌజన్య, ఉషా, అరుణ్, వలీ, శివ, మోహన్, అభిషేక్ ఆయన్ను కలుసుకున్నారు.

అబుదాబిలో రాయబారి దీపక్ మిట్టల్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఎంబసీ, కాన్సులేట్‌కు చెందిన సీనియర్ అధికారులు వివిధ ఎమిరేట్లలోని భారతీయ సంఘాలు, భారతీయ పాఠశాలల్లో జరిగిన కార్యక్రమాల్లో త్రివర్ణ పతాకాలను ఎగురవేశారు.

సౌదీ అరేబియాలోని రియాద్‌లో భారత రాయబారి విపుల్ జాతీయ జెండాను ఎగురవేశారు. భారత-సౌదీ మైత్రిలో ప్రవాసీయుల పాత్రను ఆయన ప్రశంసించారు. జెడ్డాలో కాన్సుల్ జనరల్ ఫహాద్ ఖాన్ సూరి జెండాను ఎగురవేసి రాష్ట్రపతి ప్రసంగ పాఠాన్ని చదివారు.

కువైట్‌లో భారత రాయబారి పరమిత త్రిపాఠి స్వాతంత్ర్య సమరయోధుల స్మారక శిలాఫలకం, మహాత్మా గాంధీ విగ్రహం వద్ద పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ప్రవాసులంతా కలిసి 'వందేమాతరం' గీతాన్ని ఆలపించారు. త్రిపాఠి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా హాజరైన వారంతా 'జనగణమన' ఆలపించి పతాకానికి వందనం సమర్పించారు. "మై ఇండియా, మై స్టోరీ" క్రియేటివ్ క్యాంపెయిన్, "ఇండియా త్రూమై లెన్స్" ఫొటోగ్రఫీ పోటీలు, "పెయింట్ యువర్ విజన్ ఆఫ్ వికసిత్ భారత్-2047" పోటీల్లో విజేతలకు సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. 'భారత్ కో జానియే' క్విజ్ విజేతలను సత్కరించారు. ఒమాన్, ఖతర్, బహ్రెయిన్‌లలో కూడా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.







## యునైటెడ్ కింగ్‌డమ్‌లో మువ్వన్నెల రెపరెపలు

**లండన్ (యూకే):** యునైటెడ్ కింగ్‌డమ్ (యుకే)లో ఎన్ఆర్ఐ టీడీపీ ఆధ్వర్యంలో భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. భారతమాత చిత్రపటానికి, దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన అమరవీరులు, సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎన్ఆర్ఐ టీడీపీ యూకే కో-ఆర్డినేటర్ లింగా రవితేజ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. హాజరైన ప్రవాసాంధ్రులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్ఆర్ఐ టీడీపీ నాయకులు, ఏపీఎన్ఆర్‌టీ సభ్యులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తెలుగు కమ్యూనిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.





# కువైట్‌లో ఎన్ఆర్ఐ టీడీపీ రోడ్ షో

### గల్ఫ్ కో-ఆర్డినేటర్ సుధాకర్‌రావు నేతృత్వంలో కూటమి రెండేళ్ల పాలనపై విస్తృత ప్రచారం

### ప్రవాసాంధ్ర భరోసా బీమా, టీడీపీ సభ్యత్వ నమోదులపై ప్రవాసాంధ్రులకు అవగాహన





**మాలియా:** కువైట్‌లోని మాలియాలో యూటీసీ బిల్డింగ్, గోల్డ్ సూక్ ప్రాంతాల్లో ఎన్ఆర్ఐ టీడీపీ గల్ఫ్ కో-ఆర్డినేటర్ కుదరవల్లి సుధాకరరావు ఆధ్వర్యంలో రోడ్ షో నిర్వహించారు. శుక్రవారం సెలవు కావడంతో తెలుగు వారు ముఖ్యంగా కలుసుకునే ప్రాంతాల్లో పర్యటించి ఏపీఎన్ఆర్‌టీ ప్రవాసాంధ్ర బీమా, ఎన్ఆర్ఐ టీడీపీ సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాల కాలంలో అందించిన సుపరిపాలన, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ఆకర్షించిన పెట్టుబడులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రవాసాంధ్రులకు వివరంగా తెలియజేశారు. ఏపీఎన్ఆర్‌టీ ద్వారా కూటమి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, ముఖ్యంగా 'ప్రవాసాంధ్ర భరోసా బీమా' వల్ల కలిగే ప్రయోజనాలను వివరించి అందరూ ఇందులో నమోదు చేసుకోవాలని కోరారు. రోడ్ షోకు ప్రవాసాంధ్రుల నుంచి అపూర్వమైన స్పందన లభించడంపై కుదరవల్లి సుధాకర్‌రావు హర్షం వ్యక్తం చేశారు. ప్రతి శుక్రవారం వివిధ ప్రాంతాల్లో ఇదే విధంగా రోడ్ షోలు నిర్వహిస్తామని చెప్పారు. తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకుడు ఖాదరున్, ఏపీఎన్ఆర్‌టీ కో-ఆర్డినేటర్లు షేక్ బాషా, కొల్లి ఆంజనేయులు, గాజులపల్లి సుబ్బారెడ్డి, చిన్నా రాజు, శంకర్ చౌదరి, చీకటి రమేష్‌నాయుడు, వేణు రాజు, కుసుమే కుటుంబరావు, జిలానీ బాషా, పెరూరి రాజేష్, మహేష్ గౌడ్, టీడీపీ నాయకులు తిరుపతిరాజు, సుజన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# నాకో సాయం చేయండి : యువతను కోరిన ప్రధాని మోదీ



80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ జాతిని ఉద్దేశించి ప్రసంగిస్తూ... 'దిమాగీ నక్సల్స్' పై సంచలన వ్యాఖ్యలు చేశారు. అడవుల్లో ఆయుధాలు పట్టిన నక్సలిజాన్ని విజయవంతంగా నిర్మూలించామని, సాయుధ నక్సల్స్ కనుమరుగైనా.. 'దిమాగీ నక్సల్స్' మిగిలి ఉన్నారని ప్రధాని అన్నారు. 'దిమాగీ నక్సల్స్' ఒక అవకాశం కోసం ఎదురుచూస్తున్నారని, సమాజాన్ని తప్పుడు మార్గంలోకి లాగడానికి వారు కొత్త ఎత్తుగడలు వేస్తున్నారని ప్రధాని మోదీ తెలిపారు. మనం వారిని గుర్తించి.. ఏకాకిని చేయాలని మోదీ సూచించారు. 3,500 మందికి పైగా భద్రతా సిబ్బంది నక్సలిజం పోరాటంలో అమరులయ్యారని, ఇది యుద్ధాల్లో ప్రాణాలు కోల్పోయిన వారికంటే ఎక్కువని ఈ సందర్భంగా గుర్తుచేశారు. అలాగే ప్రస్తుతం దేశంలో జరుగుతోన్న జనగణన గురించి ప్రస్తావించారు. దానిలో యువత చురుగ్గా పాల్గొనాలని మోదీ పిలుపునిచ్చారు. 'నేను అందరినీ ఒక సాయం చేయాలని అడుగుతున్నాను. జనగణన విషయంలో ఒక గంటా, రెండు గంటల సమయం కేటాయించండి. అది దేశానికి ఎంతో ఉపయోగపడుతుంది. గణన అంటే లెక్కలన్నీ ఒక దగ్గర రాసుకోవడం కాదు. జనాభా లెక్కల సమయంలో మీరు ఇచ్చే వివరాల ఆధారంగానే జాతీయ విధానాలు, పథకాలు రూపుదిద్దుకుంటాయి. దేశ ప్రగతికి ఆ లెక్కలు సూచీగా ఉంటాయి. అందుకే కచ్చితమైన, స్పష్టమైన సమాచారం ఇవ్వడం అత్యంత కీలకం' అని మోదీ పేర్కొన్నారు. ఎర్రకోట వేదికగా ప్రధాని మోదీ యువతకు తీపి కబురు చెప్పారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థుల కోసం ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ సదుపాయాన్ని అందిస్తున్నట్లు ప్రకటించారు. గడిచిన కొన్నేళ్లలో దేశంలో 650కి పైగా కొత్త విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేశామని తెలిపారు. జాతీయ విద్యా విధానం ద్వారా విదేశీ విశ్వవిద్యాలయాలు కూడా భారత్‌లోకి వస్తున్నాయని, మన యువత స్వదేశంలోనే విదేశీ డిగ్రీలు పొందే అవకాశం లభించిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

## శ్రద్ధగా పని చేయండి : నిర్మలా సీతారామన్ పిలుపు

ఏ పని చేసినా ఎంతో జాగ్రత్తగా, కచ్చితత్వంతో చేయాలని యువ ఇంటర్న్‌లకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సూచించారు. ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ పథకం కింద ఇంటర్న్‌షిప్ చేస్తున్న యువతతో న్యూఢిల్లీలో నిర్మలా సీతారామన్ తాజాగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పని పట్ల బాధ్యత, నిబద్ధత, కచ్చితత్వం ఎంత ముఖ్యమో వివరించారు. 'మీరు ఏ పని చేస్తున్నా జాగ్రత్తగా చేయండి. దాన్ని అత్యంత కచ్చితంగా చేయడానికి ప్రయత్నించండి. ఎందుకంటే మీరు చేసే చిన్న పొరపాటు తర్వాత మరొక వ్యక్తికి తీవ్ర పరిణామాలను కలిగించవచ్చు' అని నిర్మలా సీతారామన్ అన్నారు. ఒక వాహనంలోని చిన్న భాగాన్ని తయారు చేసే సమయంలో జరిగిన పొరపాటు చివరకు ఆ వాహనాన్ని కొనుగోలు చేసిన వ్యక్తిపై ప్రభావం చూపవచ్చని అన్నారు. అది ప్రాణాలకు ప్రమాదం కలిగించవచ్చని, లేదా మరమ్మతుల కోసం వినియోగదారుడు నిరంతరం డబ్బు ఖర్చు చేయాల్సి రావచ్చని వివరించారు.




బ్యాంకింగ్ రంగంలో పొరపాటున రూ. 1,000 బదులు రూ. 1 లక్ష బదిలీ చేస్తే ఆ నష్టాన్ని ఎవరు భరిస్తారని ఆమె ప్రశ్నించారు. అదేవిధంగా డిజిటల్ సమాచారాన్ని నిర్వహించే సమయంలో ఒక వ్యక్తి పేరు, ఖాతా లేదా ఇతర వివరాల్లో చిన్న తప్పు జరిగినా ఆ వ్యక్తికి కొత్త సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. బాధ్యతలు నిర్వర్తించే సమయంలో తమ పని వల్ల ప్రయోజనం పొందే వినియోగదారుడిని దృష్టిలో ఉంచుకోవాలని నిర్మలా సీతారామన్ సూచించారు.

## అరుణాచల్‌ప్రదేశ్‌లో భారీ వర్షాలు

అరుణాచల్‌ప్రదేశ్‌లో భారీ వర్షాలు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. ఎగువ సుబన్‌సిరి, దిబాంగ్ వ్యాలీ జిల్లాల్లో కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదల కారణంగా నలుగురు ప్రాణాలు కోల్పోగా, ఐదుగురు ఆర్మీ సిబ్బంది గల్లంతైనట్లు అధికారులు వెల్లడించారు. ఎగువ సుబన్‌సిరి జిల్లాలో భారీ వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడటంతో నలుగురు మృతి చెందారు. ఘటన జరిగిన ప్రాంతంలో సహాయక చర్యలు మొదలయ్యాయి. భారీ వర్షాలు, ప్రతికూల వాతావరణ పరిస్థితులు సహాయక బృందాలకు సవాలుగా మారాయి. ఇక, దిబాంగ్ వ్యాలీ జిల్లాలో ఆకస్మిక వరదలు సంభవించడంతో



ఐదుగురు ఆర్మీ సిబ్బంది గల్లంతైనట్లు సమాచారం. వారిని గుర్తించేందుకు సైన్యం, స్థానిక యంత్రాంగం గాలింపు చర్యలు చేపట్టాయి. వరద ప్రవాహం తీవ్రంగా ఉండటంతో పలు ప్రాంతాల్లో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వర్షాల కారణంగా నదులు, వాగుల్లో నీటిమట్టం పెరిగే అవకాశం ఉండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. గల్లంతైన సైనికుల కోసం గాలింపు కొనసాగుతోంది.



# అటవీశాఖ అధికారుల కాల్పుల్లో ముగ్గురు వేటగాళ్లు మృతి

చామరాజనగర్ జిల్లాలో అటవీశాఖ అధికారుల కాల్పుల్లో ముగ్గురు వేటగాళ్లు మృతి చెందడం సంచలనంగా మారింది. జంతువులను వేటాడి వేటగాళ్లు తిరిగి వెళ్తుండగా ఇరువర్గాల మధ్య కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ముగ్గురు వేటగాళ్లు మృతిచెందడం కలకలం రేపుతోంది. కావేరీ వన్యప్రాణుల అభయారణ్యానికి అనుబంధంగా ఉన్న హనూర్ రేంజ్‌లో ఇవాళ శనివారం తెల్లవారుజామున ఏడుగురు అటవీశాఖ సిబ్బంది గస్తీ కాస్తున్నారు. అయితే వారికి నాటు తుపాకులతో వేట ముగించుకుని, వన్యప్రాణుల మాంసంతో వెళ్తున్న నలుగురు వేటగాళ్లు కనిపించారు. వారిని పట్టుకునేందుకు అటవీశాఖ అధికారులు ప్రయత్నించగా కాల్పులకు తెగబడ్డారు. దీంతో అధికారులు ఎదురుకాల్పులు జరపాల్సి వచ్చింది. ఈ క్రమంలో ముగ్గురు వేటగాళ్లకు బుల్లెట్ గాయాలై అక్కడికక్కడే నేలకూలారు. మరో వేటగాడు అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ దాడిలో శివరాజ్ అనే అటవీశాఖ అధికారికీ గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలిస్తుండగా ముగ్గురు వేటగాళ్లు మార్గమధ్యంలోనే ప్రాణాలు కోల్పోయారు. మరోవైపు, పారిపోయిన నిందితుడి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. కాగా, హనూర్ రేంజ్‌లోని షగ్యా ప్రాంతంలో నిందితులు జింకలను వేటాడి తిరిగి వెళ్తుండగా అటవీశాఖ సిబ్బందికి ఎదురుపడ్డారని అధికారులు తెలిపారు. ఎదురుకాల్పుల అనంతరం వారి నుంచి మాంసాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. అయితే స్వాధీనం చేసుకున్న మాంసం జింకదా లేక మరేదైనా జంతువుదా అనేది తేల్చేందుకు ఫోరెన్సిక్ నిపుణులను రంగంలోకి దించినట్లు అధికారులు చెప్పారు. వేటగాళ్లు కావేరి వన్యప్రాణుల అభయారణ్యం చుట్టుపక్కల గ్రామాలకు చెందినవారని వెల్లడించారు. మృతులను గుర్తించేందుకు అటవీ, పోలీసు సిబ్బంది సంయుక్తంగా ప్రయత్నాలు చేస్తున్నారు.

## అవినీతి రహిత పాలనే నిజమైన స్వాతంత్ర్యం : తమిళనాడు సీఎం విజయ్

తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ చెన్నైలోని చరిత్రాత్మక ఫోర్ట్ సెయింట్ జార్జ్ ప్రాంగణంలో నిర్వహించిన తన తొలి స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రసంగం ప్రారంభంలోనే జెన్ జీ యువతను ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ 'వణక్కమ్ జెన్ జీ' అని పలకరించడం అందరి దృష్టినీ ఆకర్షించింది. 'ప్రపంచవ్యాప్తంగా ఉన్న నా తమిళ బంధువులకు, జెన్ జీ మిత్రులకు నా వణక్కమ్' అని విజయ్ పేర్కొన్నారు. ఈ వేడుకలో విజయ్ తల్లిదండ్రులు ఎస్‌ఏ చంద్రశేఖర్, శోభలతో పాటు నటి త్రిష మొదటి వరుసలో ఆసీనులయ్యారు. కేంద్ర ప్రభుత్వానికి పరిపాలనాపరమైన అంశాల్లో పూర్తి సహకారం అందిస్తూనే, రాష్ట్ర హక్కులకు భంగం కలిగించే విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తామని స్పష్టం చేశారు. అవినీతి రహిత పాలనే నిజమైన స్వాతంత్ర్యమని, ప్రభుత్వ ఆదాయం ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా అడ్డుకున్నామని తెలిపారు. అవినీతిని అంతమొందించేందుకు తమ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని చెప్పారు. తమ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్న శక్తులను, కుట్రలను కచ్చితంగా తిప్పికొడతామని హెచ్చరించారు. ప్రజలకు ఉపయోగపడే పాత పథకాలను తాము కొనసాగిస్తున్నామని చెప్పారు. ఏఐఏడీఎమ్‌కే ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'అమ్మ ఉణవగం' (అమ్మ క్యాంటీన్లు), తీసుకొచ్చిన పాఠశాల విద్యార్థుల 'టిఫిన్ పథకం' వంటి వాటిని ఉదాహరణగా ప్రస్తావించారు.

# టీహెచ్‌డీసీ సొరంగ ప్రమాదం.. ఎనిమిదికి చేరిన మృతుల సంఖ్య




చమోలి జిల్లా పిపల్‌కోటిలోని టీహెచ్‌డీసీ సొరంగంలో శుక్రవారం భారీ ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో మృతుల సంఖ్య ఎనిమిదికి చేరింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు బిర్హి నది సమీపంలో కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో నిర్మాణంలో ఉన్న సొరంగంలోకి పెద్దఎత్తున వరదనీరు, శిథిలాలు వచ్చి చేరాయి. ఈ ప్రమాదంలో ఏడుగురు కార్మికులు ప్రాణాలు కోల్పోగా.. మరో ముగ్గురు శిథిలాల కింద చిక్కుకుపోయారు. వారి కోసం సహాయక బృందాలను అధికారులు రంగంలోకి దించారు. నిన్నటి నుంచి భారీగా చేరిన నీరు, శిథిలాలను తొలగిస్తూ.. నేడు మరో మృతదేహాన్ని వెలికితీశారు. దీంతో

### సహాయక చర్యలు ముమ్మరం

మృతుల సంఖ్య ఎనిమిదికి చేరింది. మరోవైపు, శిథిలాల కింద చిక్కుకుపోయిన మరో ఇద్దరి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ఘటనపై ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి ఈరోజు ఉదయం స్పందించారు. టీహెచ్‌డీసీ సొరంగంలోకి అకస్మాత్తుగా శిథిలాలు, నీరు చేరడంతో విధుల్లో ఉన్న కార్మికులు చిక్కుకుపోయారని తెలిపారు. ఈ ప్రమాదంలో ఏడుగురు మృతిచెందగా.. చిక్కుకుపోయిన కార్మికుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్, ఉత్తరాఖండ్ ప్రభుత్వ జిల్లా యంత్రాంగంతో సహా అన్ని ఏజెన్సీలు పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నాయని ఆయన వెల్లడించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే, ఈ ప్రమాదానికి కచ్చితమైన కారణాన్ని తెలుసుకునేందుకు సమగ్ర దర్యాప్తు జరుగుతోందని సీఎం పుష్కర్ సింగ్ ధామి చెప్పారు. ఏ నిర్మాణ ప్రాజెక్టులోనైనా పని చేసే సిబ్బంది భద్రతే తొలి ప్రాధాన్యంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారమే ఆదేశాలు జారీ చేసినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. కాగా, సొరంగం లోపల భారీగా చేరిన నీరు, బురద కారణంగా సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోందని అధికారులు చెబుతున్నారు.





# భారత్‌తో బంధం.. బలోపేతం

## స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రపంచ దేశాల శుభాకాంక్షలు

భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో శుభాకాంక్షలు తెలిపారు. భారత్–అమెరికా సంబంధాలు మునుపెన్నడూ లేనంత బలంగా ఉన్నాయని పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రధాని నరేంద్ర మోదీ మధ్య ఉన్న వ్యక్తిగత సాన్నిహిత్యమే ఇందుకు కారణమన్నారు. రక్షణ, ఇంధన భద్రత, కీలక ఖనిజాలు, కృత్రిమ మేధ, అంతరిక్షం, వాణిజ్య రంగాల్లో ఇరు దేశాల సహకారం మరింత విస్తరిస్తోందని తెలిపారు. భారత్, అమెరికా ప్రజల మధ్య ఉన్న స్నేహం ద్వైపాక్షిక భాగస్వామ్యానికి పునాదిగా నిలుస్తోందని రూబియో వ్యాఖ్యానించారు. ఈ భాగస్వామ్యం కేవలం రెండు దేశాల ప్రయోజనాలకే పరిమితం కాదని, అంతకు మించి విస్తరించి ఉందని స్పష్టం చేశారు. హిందూ మహాసముద్ర ప్రాంతంలో ఢిల్లీతో పరస్పర సహకారానికి వాషింగ్టన్ అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. భవిష్యత్తులోనూ భారత్‌తో కలిసి పనిచేసేందుకు అమెరికా ఎదురుచూస్తోందని తెలిపారు.

ఇజ్రాయెల్ అధ్యక్షుడు ఐజాక్ హెర్జోగ్.. భారత్‌కు, ప్రధాని నరేంద్ర మోదీకి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఇరు దేశాల మధ్య ఉన్న స్నేహ బంధం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. సింగపూర్ ప్రభుత్వం భారత్‌తో తమకున్న వ్యూహాత్మక, ఆర్థిక బంధాన్ని గుర్తుచేసుకుంటూ అభినందనలు తెలిపింది. ఈ సందర్భంగా ప్రత్యేక సందేశాన్ని విడుదల చేస్తూ.. ఇరు దేశాల మధ్య డిజిటల్ కనెక్టివిటీ, గ్రీన్ ఎనర్జీ, రక్షణ రంగాల్లో భాగస్వామ్యం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించింది.

ప్రత్యేక గౌరవాన్ని సంపాదించుకుంది: పుతిన్

భారత్ సాధిస్తున్న ప్రగతిని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రశంసించారు. ఆర్థిక, సామాజిక, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో భారత్ అద్భుతమైన విజయాలు సాధిస్తోందన్నారు. ప్రపంచ వేదికపై భారత్ తనకంటూ ప్రత్యేక గౌరవాన్ని సంపాదించుకుందని పేర్కొన్నారు. భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీకి పుతిన్ శుభాకాంక్షలు తెలిపారు. భారత్, రష్యా దేశాల మధ్య సంబంధాలు ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్య స్ఫూర్తితో ముందుకు సాగుతున్నాయన్నారు. ఐక్యరాజ్యసమితి, ఎస్‌సీఓ, బ్రిక్స్‌వంటి అంతర్జాతీయ వేదికల్లో రెండు దేశాలు కలిసి పనిచేస్తున్నాయని తెలిపారు. ఇరుదేశాల ప్రజల ప్రయోజనాల కోసం ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు. అంతర్జాతీయ భద్రత, స్థిరత్వానికి కూడా ఈ భాగస్వామ్యం ఉపయోగపడుతుందని అన్నారు. భారత అభివృద్ధి ప్రయాణానికి రష్యా అండగా ఉంటుందని రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్ చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భారత ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భారత్ ముందుకు సాగుతున్న తీరును చూస్తే ప్రజల కలలన్నీ నెరవేరుతాయనే నమ్మకం ఉందన్నారు. రష్యా మద్దతు భవిష్యత్తులోనూ కొనసాగుతుందని స్పష్టంచేశారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుంచి రష్యా వ్యోమగాములు ప్యోటర్ దుబ్రోవ్, అన్నా కికీనా, ఆండ్రే ఫెద్యాయెవ్ కూడా భారత ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

# పరస్పరం.. అపనమ్మకం

**భారత్, పాక్ ప్రజల మధ్య సంబంధాలపై అమెరికన్ సంస్థ ప్యూ రీసెర్చ్ సర్వే వెల్లడి**

భారతీయులు, పాకిస్థానీలలో అత్యధికులు ఒకరినొకరు అతిపెద్ద ముప్పుగా పరిగణిస్తున్నారు. ఇది రెండు పొరుగు దేశాల మధ్య లోతుగా వేళ్లూనుకున్న అపనమ్మకాన్ని ప్రతిబింబిస్తోందని అమెరికన్ సంస్థ ప్యూ రిసెర్చ్ సర్వే వెల్లడించింది. ఈ సర్వేలో పాల్గొన్న భారతీయ వయోజనులలో 54 శాతం పాకిస్థాన్‌ను అతిపెద్ద రాజకీయ ముప్పుగా అభివర్ణించారు. 21 శాతం చైనాను ప్రమాదంగా పరిగణించారు. 36 శాతం భారతీయులు రష్యా అగ్ర మిత్రదేశమని చెప్పగా, 16 శాతం అమెరికాకు ఆ హోదా ఇచ్చారు. మరోవైపు 43 శాతం పాకిస్థానీలు భారతదేశాన్ని అతిపెద్ద ముప్పుగా భావిస్తున్నారు. 75 శాతం పాకిస్థానీలు చైనాను ముఖ్యమైన మిత్రదేశంగా చూస్తుంటే, 12 శాతం సౌదీ అరేబియాకు మొగ్గు చూపారు. 15 శాతమే పాకిస్థానీలు అమెరికా పట్ల సానుకూల అభిప్రాయాన్ని వ్యక్తంజేశారు. చైనాపట్ల 90 శాతం పాకిస్థానీలు సానుకూలత కలిగి ఉన్నారు. శ్రీలంకలో అత్యధికంగా 79 శాతంమంది భారతదేశంపట్ల సానుకూల అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్‌లో ఇది 42 శాతంగా, పాకిస్థాన్‌లో 7 శాతంగా ఉంది. శ్రీలంకలో 63 శాతం మంది భారతదేశాన్ని తమ అత్యంత ముఖ్యమైన మిత్రదేశంగా పేర్కొనగా, బంగ్లాదేశీలు, పాకిస్థానీలు భారతదేశాన్ని తమ అతిపెద్ద ముప్పుగా పేర్కొంటున్నారు.





# కంపించిన ఫ్లోరెస్

- 7.7 తీవ్రతతో భారీ భూకంపం
- దెబ్బతిన్న పలు భవనాలు.. ఇద్దరి మృతి

తూర్పు ఇండోనేషియాలోని ఫ్లోరెస్ దీవి సమీపంలో శనివారం తెల్లవారుజామున 7.7 తీవ్రతతో సంభవించిన భూకంపం భయాందోళనకు గురిచేసింది. భూకంపం ధాటికి పలు భవనాలు దెబ్బతినగా.. ఇద్దరు మృతి చెందారు. బలమైన ప్రకంపనల నేపథ్యంలో కొద్దిసేపు సునామీ హెచ్చరిక జారీ చేయడంతో వందలాది ప్రజలు ఎత్తైన ప్రాంతాలకు పరుగులు తీశారు. అమెరికా జియోలాజికల్ సర్వే ప్రకారం.. ఫ్లోరెస్ దీవి ఉత్తర తీరానికి సమీపంలో భూకంప కేంద్రం నమోదైంది. ఎండె నగరానికి వాయువ్యంగా సుమారు 68 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్టు గుర్తించారు. భూకంపం చాలా తక్కువ లోతులో సంభవించడంతో ప్రకంపనలు తీవ్రంగా కనిపించాయి.

# అమెరికాకు.. అంత సీన్ లేదు!

## యుద్ధ నౌకలతో హర్మూజ్‌ను ఆక్రమించలేరు: ఇరాన్ కౌంటర్

హర్మూజ్ జలసంధిపై పూర్తి నియంత్రణ అమెరికాదేనని ట్రంప్ చేసిన వ్యాఖ్యలను ఇరాన్ తీవ్రంగా ఖండించింది. జలసంధి ఎప్పటికీ తమ నియంత్రణలోనే ఉంటుందని.. దానిని ఎవరూ ఆక్రమించుకోలేరని కౌంటరిచ్చింది. హర్మూజ్‌ను మూసి ఉంచాలా? తెరవాలా? అనేది తమ నిర్ణయంపై ఆధారపడి ఉంటుందని ఇరాన్ ఉప విదేశాంగ మంత్రి కాజెమ్ తెలిపారు. యుద్ధ నౌకల మోహరింపు ద్వారా జలసంధిని స్వాధీనం చేసుకోలేరని ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. అగ్రరాజ్యం తన భ్రమలను విడిచిపెట్టి.. ఓటమిని అంగీకరించే వరకూ హర్మూజ్‌పై ఇరాన్ దిగ్బంధనాన్ని అమలు చేస్తూనే ఉంటుందని పేర్కొన్నారు. తాము బెదిరింపులకు భయపడబోమని.. సైనిక ప్రదర్శనలకు లొంగబోమని స్పష్టం చేశారు. హర్మూజ్ ద్వారా నౌకలు స్వేచ్ఛగా ప్రయాణిస్తున్నాయని అమెరికా చెబుతున్న మాటల్లో నిజం లేదని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ పేర్కొన్నారు. గతంలో మాదిరిగానే.. జలసంధి పూర్తిగా తమ నియంత్రణలోనే ఉందన్నారు. తమ సాయుధ దళాల అనుమతి లేకుండా ఏ వాణిజ్య నౌక కూడా ఈ మార్గంలో ప్రయాణించబోదని స్పష్టం చేశారు. హర్మూజ్ విషయంలో అమెరికా తప్పుడు అంచనాలు వేస్తోందన్నారు.



ట్రంప్ ఏమన్నారంటే..?

యుద్ధంలో ఇరాన్‌ను ఓడిస్తామని.. ఆ దేశం ఓటమిని చవిచూసిన అనంతరం హర్మూజ్‌ను అమెరికా భూభాగంగా ప్రకటిస్తామని శనివారం జరిగిన మీడియా సమావేశంలో ట్రంప్ పేర్కొన్నారు. ఆ దేశం వద్ద అణ్వాయుధ సామర్థ్యం ఉండడం ఎప్పటికైనా ప్రమాదమేనని.. అందుకే దానిని నాశనం చేయాలనే లక్ష్యంతో యుద్ధానికి దిగినట్టు వెల్లడించారు.

# మీర్ కాన్వాయిపై దుండగుల కాల్పులు



బలోచిస్థాన్ హోంమంత్రి మీర్ జియావుల్లా కాన్వాయిపై దుండగులు జరిపిన కాల్పుల్లో ఇద్దరు భద్రతా సిబ్బంది మృతిచెందారు. ఆరుగురు గాయాలపాలయ్యారు. హోంమంత్రి సురక్షితంగా బయటపడ్డారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మీర్ జియావుల్లా కలత్ ప్రాంతం నుంచి క్వెట్టాకు వెళ్తుండగా.. ఖడ్కోచా గోరు ప్రాంతంలో కొందరు సాయుధ దుండగులు కాన్వాయిని లక్ష్యంగా చేసుకున్నారు. పాక్ స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. ఈ కాల్పుల్లో కాన్వాయిలోని పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. ఈ దాడులకు ఇప్పటివరకు ఏ ఉగ్రవాద సంస్థ బాధ్యత వహిస్తున్నట్టు ప్రకటన చేయలేదు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టామని స్థానిక పోలీసులు వెల్లడించారు. నిందితుల కోసం గాలిస్తున్నామని.. వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ దాడి వెనుక బలోచ్ లిబరేషన్ ఆర్మీ హస్తం ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. దీనిని పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థగా ప్రకటించింది.



# బోణీ కొట్టిన భారత్!

### కొత్త జెర్సీతో చెలరేగిన టీమిండియా.. ఎఫ్ఐహెచ్ పురుషుల హాకీ వరల్డ్‌కప్

నెదర్లాండ్స్‌లో జరుగుతున్న ఎఫ్ఐహెచ్ పురుషుల హాకీ వరల్డ్‌కప్‌లో భారత జట్టు అదిరే బోణీ కొట్టింది. కొత్త జెర్సీ (కాషాయం రంగు)తో తొలిసారి మెగా టోర్నీలో ఆడుతున్న టీమిండియా శనివారం వేల్స్ జట్టును చిత్తుగా ఓడించింది. తొలి అర్ధ భాగంలోనే రెండు గోల్స్‌తో స్పష్టమైన ఆధిపత్యం చెలాయించింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ ఏకంగా రెండు గోల్స్ సాధించగా 3-1తో జయభేరి మోగించింది భారత్. ఆరంభంనుంచి గోల్ కోసం ముమ్మరంగా ప్రయత్నించిన వేల్స్ ఆఖరి నిమిషంలో సఫలమై పరువు కాపాడుకుంది. పురుషుల హాకీ ప్రపంచకప్‌ను భారత జట్టు విజయంతో ఆరంభించింది. గ్రూప్ డీ లీగ్ దశ తొలి మ్యాచ్‌లో వేల్స్‌పై తొలి క్వార్టర్లో సంజయ్ (8వ నిమిషం) గోల్ చేయడంతో భారత్ ఖాతా తెరిచింది. పెనాల్టీ కార్నర్‌ను అతడు సూపర్‌గా డ్రాగ్ ఫ్లిక్ చేశాడు. అనంతరం కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ కూడా (11వ నిమిషం) డ్రాగ్ ఫ్లిక్‌తో గోల్ అందించగా తొలి అర్ధ భాగంలోనే 2-0తో టీమిండియా స్పష్టమైన ఆధిక్యంలో నిలిచింది. రెండో క్వార్టర్లో ఇరుజట్లూ ఒక్క గోల్ చేయలేకపోయాయి. రెండో అర్ధ భాగంలో వేల్స్ ఆటగాళ్లను సమర్థంగా నిలువరించారు భారత డిఫెండర్లు. మూడో క్వార్టర్లో హర్మన్ ప్రీత్ తన రెండో గోల్ (43వ నిమిషం) చేయడంతో భారత్ తిరుగులేని ఆధిక్యం సంపాదించింది. వేల్స్ తరపున 56వ నిమిషంలో సామ్ వెల్ష్ గోల్ చేశాడు. ఆగస్టు 17న ఇంగ్లాండ్ భారత్ తలపడనుంది.

# శ్రీలంకపై సెంచరీ

### అరుదైన ఘనత సాధించిన దేవదత్ పడిక్కల్



టీమ్ ఇండియా బ్యాటర్ దేవదత్ పడిక్కల్ అరుదైన ఘనత సాధించాడు. శ్రీలంకతో జరుగుతున్న తొలి టెస్టు మొదటి ఇన్నింగ్స్‌లో పడిక్కల్ సెంచరీ చేశాడు. టెస్టుల్లో అతడికిది తొలి శతకం. అంతేకాదు ఈ ఇన్నింగ్స్‌కు మరో ప్రత్యేకత ఉంది. భారత క్రికెట్ చరిత్రలో స్వాతంత్ర్య దినోత్సవం రోజున టెస్టుల్లో శతకం చేసిన తొలి బ్యాటర్‌గా పడిక్కల్ రికార్డు సృష్టించాడు. ఇక.. స్వాతంత్ర్య దినోత్సవం రోజున సెంచరీ చేసిన తొలి భారత బ్యాటర్ విరాట్ కోహ్లి. అతను 2019లో వెస్టిండీస్‌తో జరిగిన వన్డే మ్యాచ్‌లో విరాట్ (114*; 99 బంతుల్లో) శతకం చేశాడు. పోర్ట్ ఆఫ్ స్పెయిన్ వేదికగా జరిగిన ఆ మ్యాచ్ ఆగస్టు 14న ప్రారంభమైనప్పటికీ భారత కాలమానం ప్రకారం ఆగస్టు 15 తెల్లవారుజామున కోహ్లి ఈ సెంచరీని పూర్తి చేశాడు. గణతంత్ర దినోత్సవం రోజున టెస్టుల్లో తొలి సెంచరీ చేసిన రికార్డు కూడా కోహ్లి పేరిటే ఉంది. 2012లో ఆస్ట్రేలియాపై ఈ ఘనత సాధించాడు. ఇక, శ్రీలంకతో తొలి టెస్టు విషయానికొస్తే.. మొదటి ఇన్నింగ్స్‌లో భారత్ 63 ఓవర్లు ముగిసేసరికి 239/2 స్కోరుతో ఉంది. పడిక్కల్ (107*; 147 బంతుల్లో), రిషభ్ పంత్ (3*) క్రీజులో ఉన్నారు. కేఎల్ రాహుల్ (77) రిటైర్డ్ హర్ట్ మైదానం వీడాడు. ఓపెనర్ యశస్వి జైస్వాల్ (32) పరుగులు చేశాడు. కెప్టెన్ శుభ్మన్ గిల్ (16) నిరాశపర్చాడు.





## రెండో ఇన్నింగ్స్‌లోనూ
# కంగారూలకు కష్టాలే

సొంత మైదానంలో బంగ్లాదేశ్‌ను కట్టడి చేద్దామని భావించిన ఆస్ట్రేలియా చివరికి కష్టాల్లో పడింది. మొదటి ఇన్నింగ్స్‌లో 198 పరుగులకే కుప్పకూలిన జట్టు.. బౌలింగ్‌లోనూ విఫలమైంది. తన్జిద్ హసన్ (101) సెంచరీ, నజ్ముల్ షాంటో (84), మెహిదీ హసన్ మిరాజ్ (65) అర్ధశతకాలు సాధించడంతో బంగ్లా తొలి ఇన్నింగ్స్ 426 పరుగులు చేసింది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి ఆసీస్ రెండో ఇన్నింగ్స్ స్కోరు 161/4. ఇంకా 67 పరుగులు వెనుకబడే ఉంది. ప్రస్తుతం క్రీజ్‌లో కామెరూన్ గ్రీన్ (43*), అలెక్స్ కేరీ (19*) ఉన్నారు.

బంగ్లాదేశ్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో ఆస్ట్రేలియా బ్యాటర్లు ఇబ్బంది పడ్డారు. 228 పరుగుల భారీ లోటుతో రెండో ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన ఆస్ట్రేలియా అప్పుడే నాలుగు వికెట్లను కోల్పోయి కష్టాల్లో పడింది. జేక్ వెదర్లాండ్ (0) డకౌట్ కాగా.. ట్రావిస్ హెడ్ (17), మార్నస్ లబుషేన్ (31), స్టీవ్ స్మిత్ (44) పరుగులు చేశారు. హసన్ మహ్మూద్ 2.. తైజుల్ ఇస్లామ్, మెహిదీ చెరో వికెట్ తీశారు. ఓవర్‌నైట్ 351/6 స్కోరుతో మూడో రోజు ఆటను ప్రారంభించిన బంగ్లా 400 పరుగులు దాటడంలో మెహిదీ హసన్ కీలక పాత్ర పోషించాడు. ఆసీస్ బౌలర్లలో జోష్ హేజిల్ వుడ్ (6/89) కాస్త ప్రభావం చూపించాడు. బంగ్లాపై ఫైఫర్ తీసిన తొలి ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్‌గా ఘనత సాధించాడు. ఆసీస్ తరపున 300 అంతకంటే ఎక్కువ వికెట్లు తీసిన తొమ్మిదో బౌలర్‌గానూ హేజిల్ వుడ్ నిలిచాడు. ప్రస్తుతం అతడి ఖాతాలో 301 వికెట్లు ఉన్నాయి.

# ఫస్ట్ డౌన్ కష్టాలకు తెర

టెస్టు క్రికెట్‌లో మూడో స్థానంలో (ఫస్ట్ డౌన్) సెంచరీ కొట్టి భారత జట్టుకు రెండున్నరేళ్ల దాటింది. ఈ ఒక్క విషయం చాలు, ఆ స్థానం కోసం టీమ్ ఇండియా ఎంతగా తంటాలు పడిందో అర్థం కావడానికి. ఎట్టకేలకు ఈ సమస్యకు తెరపడింది. ఈ ఘనత సాధించింది దేవదత్ పడిక్కల్. ఎక్కడ విమర్శలు ఎదుర్కొన్నాడో, ఎక్కడ విఫలమయ్యాడో.. అక్కడే సెంచరీతో సమాధానం చెప్పిన కుర్రాడితను.

రెండేళ్ల క్రితం భారత టెస్టు జట్టులో ఫస్ట్ డౌన్ బ్యాటర్‌గా ఆడిన పడిక్కల్ ఆశించిన ప్రదర్శన ఇవ్వలేకపోయాడు. వరుసగా 65, 0, 25 పరుగులకే పరిమితమై నిరాశపరిచాడు. దీంతో మళ్లీ జట్టులోకి రావడానికి అతనికి సుమారు రెండున్నరేళ్లు పట్టింది. సాయి సుదర్శన్ గాయపడటంతో అవకాశం దక్కించుకున్న పడిక్కల్.. రావడంతోనే శ్రీలంకపై శతకంతో (131 పరుగులు, ఆటింకా కొనసాగుతోంది) విరుచుకుపడ్డాడు. నిజానికి అతని ఫామ్ గురించి లంకేయులకు ఇప్పటికే తెలుసు- ఇటీవలి ప్రాక్టీస్ మ్యాచ్‌లోనూ అతను సెంచరీ బాదాడు.

కేరళలోని మలప్పురం జిల్లా ఎడప్పాల్‌లో 2000, జులై 7న దేవదత్ పడిక్కల్ జన్మించాడు. తల్లిదండ్రులు బాబును కున్నత్, అంబిలి పడిక్కల్. బిజినెస్‌మ్యాన్ అయిన బాబును కున్నత్ చిన్నతనంలోనే కుటుంబంతో సహా హైదరాబాద్‌కు మకాం మార్చాడు. కొడుకులోని క్రికెట్ ఆసక్తిని గుర్తించి శిక్షణ ఇప్పించాలని భావించారు. దేవదతికి పదేళ్ల వయసు వచ్చేసరికి మరింత మెరుగైన శిక్షణ కోసం కుటుంబం కర్ణాటకకు తరలివెళ్లింది. అక్కడే అతని ప్రొఫెషనల్ క్రికెట్ కెరీర్ ఆరంభమైంది. ప్రస్తుతం అదే రాష్ట్రానికి, ఐపీఎల్‌లోనూ ప్రాతినిధ్యం వహిస్తున్నాడు.



**రెండున్నరేళ్లుగా టీమ్ ఇండియాను వేధిస్తున్న ఫస్ట్ డౌన్ సమస్యకు దేవదత్ పడిక్కల్ చెక్ పెట్టాడు. కేరళ నుంచి హైదరాబాద్, అక్కడి నుంచి కర్ణాటక వరకు సాగిన అతని ప్రయాణం.. శ్రీలంకపై సెంచరీతో సరికొత్త మలుపు తిరిగింది.**

శ్రీలంక బౌలర్లను నిలువరించిన తీరును తలపించేలా.. స్కూల్ క్రికెట్‌లోనూ పడిక్కల్ అదరగొట్టాడు. ఆర్మీ పబ్లిక్ స్కూల్ తరపున ఆడుతూ, కర్ణాటక స్కూల్ క్రికెట్ ఛాంపియన్‌గా పేరున్న సెయింట్ జోసెఫ్స్ బాయ్స్ హైస్కూల్ జట్టును ఒంటిచేత్తో ఓడించి కన్నడ నాట సంచలనం సృష్టించాడు. మరో ఆసక్తికర విషయం- తొలి రోజుల్లో పడిక్కల్ కుడిచేతి వాటం ఉన్నా, బ్యాటింగ్‌కు వచ్చేసరికి ఎడమచేతి వాటం అలవర్చుకున్నాడు.

2018లో దేశవాళీ క్రికెట్‌లోకి అడుగుపెట్టిన పడిక్కల్‌కు 2019-20 సీజన్ ప్రత్యేకమైనది. ఆ సీజన్‌లో విజయ్ హజారే ట్రోఫీలో 609, సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో 580 పరుగులు చేసి, కర్ణాటక దేశవాళీ ఆధిపత్యంలో కీలకపాత్ర పోషించాడు. 2020 ఐపీఎల్‌లో 479 పరుగులు సాధించి ఎమర్జింగ్ ప్లేయర్ అవార్డు అందుకున్నాడు. ఈ ప్రదర్శనలే అతనికి భారత జట్టు తలుపులు తెరిచాయి. 2021లో శ్రీలంకపైనే టీ20 అరంగేట్రం చేసిన పడిక్కల్, 2024లో ఇంగ్లాండ్‌పై తొలి టెస్టు ఆడాడు.

శ్రీలంకపై తొలి టీ20 ఆడినప్పుడు పడిక్కల్ మరో రికార్డు కూడా నమోదు చేశాడు- భారత జట్టులో స్థానం సంపాదించిన తొలి జెన్ ఆల్ఫా (2000 తర్వాత జన్మించిన) క్రికెటర్‌గా గుర్తింపు పొందాడు. ఇప్పుడు 19 మ్యాచ్‌ల తర్వాత ఫస్ట్ డౌన్‌లో సెంచరీ సాధించి కొత్త అధ్యాయం లిఖించాడు. ఈ స్థానంలో చివరిసారి శుభ్‌మన్ గిల్ (110) 2024 మార్చిలో శతకం సాధించాడు. ఈ లెక్కన భారత జట్టు ఫస్ట్ డౌన్ కష్టాలు ఇక తీరినట్టేనని అభిమానులు భావిస్తున్నారు.

చైతన్య రథం సినిమా
ఆదివారం 16 ఆగస్టు 2026 X

## లోకేష్ సక్సెస్.. అల్లు అర్జున్ సెలబ్రేషన్స్

టాలెంటెడ్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ ప్రధాన పాత్రలో నటించిన 'డిసి' బాక్సాఫీస్ వద్ద విజయాన్ని సొంతం చేసుకుంది. సినిమా సక్సెస్ కొట్టిన నేపథ్యంలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, 'ఏఏ23' నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ అధినేతలు.. డైరెక్టర్ లోకేష్ కనగరాజ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. 'డిసి' మూవీ బ్లాక్‌బస్టర్ సక్సెస్‌ను పురస్కరించుకుని చిత్ర యూనిట్ ఘనంగా వేడుక నిర్వహించింది. ఈ సెలబ్రేషన్స్‌కు సంబంధించిన ప్రత్యేక ఫొటోలను మైత్రి మూవీ మేకర్స్ సోషల్ మీడియా వేదికగా పంచుకుంటూ.. "ఇక ఇప్పుడు ఏఏ23 వంతు" అంటూ రాసుకొచ్చింది. ప్రస్తుతం డీసీ సక్సెస్ మూడ్‌లో ఉన్న లోకేష్ కనగరాజ్.. త్వరలోనే అల్లు అర్జున్ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు 'ఏఏ23'ని పట్టాలెక్కించబోతున్నాడు.



## జెండా.. నా పండుగ



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నటి రకుల్ ప్రీత్ సింగ్ తన చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకున్నారు. ఆర్మీ కుటుంబంలో జన్మించిన తనకు ఆగస్టు 15అంటే ఎనలేని అభిమానమన్నారు. రకుల్ తండ్రి కుల్విందర్ సింగ్.. భారత సైన్యంలో కల్నల్‌గా విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందారు. ఆయన బదిలీల కారణంగా రకుల్ బాల్యమంతా బోర్డర్ ఏరియాల్లో, ఆర్మీ వాతావరణంలోనే గడిచింది. "ఆర్మీ కుటుంబంలో పుట్టిన నాకు స్వాతంత్ర్య దినోత్సవం అంటే సాధారణ సెలవురోజు కాదు. అదో పెద్ద పండగ. నేను ఢిల్లీలోని ఆర్మీ పబ్లిక్ స్కూల్లో చదువుకున్నాను. ఆగస్టు 15న.. మా పాఠశాలలో జరిగిన వేడుకలు నా జీవితంలో అత్యుత్తమ జ్ఞాపకాలుగా నిలిచిపోయాయి. పాఠశాల రోజుల్లో దేశభక్తి గీతాల పోటీల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొనేదాన్ని. దేశం కోసం పాటలు పాడడం ఎంతో గర్వంగా అనిపించేది" అని రకుల్ గుర్తుచేసుకున్నారు.

### సెలబ్రిటీ మాస్టర్ చెఫ్ తమిళ్ షో..

## హోస్ట్‌గా సామ్

టాలీవుడ్ టాప్ హీరోయిన్ సమంత కొత్త జర్నీ ప్రారంభించనుంది. 'మా ఇంటి బంగారం'తో సూపర్ హిట్ కొట్టిన సామ్.. 'సెలబ్రిటీ మాస్టర్‌చెఫ్ తమిళ్' షోకు హోస్ట్‌గా వ్యవహరించనుంది. ఈ రియాలిటీ సిరీస్‌ను ఆద్యంతం సమంత నడిపించనుందని శనివారం సోనీ పిక్చర్స్ నెట్‌వర్క్స్ వెల్లడించింది. తమిళ చిత్ర పరిశ్రమలోని పలువురు సెలబ్రిటీలు వంట పోటీల్లో పాల్గొంటారని ఇన్‌స్టా పోస్ట్‌లో సోనీ పేర్కొంది. 'మా ఇంటి బంగారం'లో వంటరాని కోడలి పాత్ర పోషించిన సామ్.. ఇప్పుడు ఏకంగా మాస్టర్ కుకింగ్ షోకు హోస్ట్‌గా వ్యవహరించనుండటం ఆసక్తికరమే. సామ్‌ను పరిచయం చేస్తూ శనివారం ప్రోమో విడుదలైంది. 'అసలుసిసలు వంటపోటీ ఇక్కడ మొదలవ్వనుంది. హోస్ట్‌గా సామ్ అలరిస్తుంది. సెలబ్రిటీ మాస్టర్‌చెఫ్ తమిళ్ త్వరలోనే సోనీ, సోనీ లీవ్‌లో మీముందుకు రానుంది' అని ఇన్‌స్టా ఖాతాలో సోనీ పోస్ట్ పెట్టిది.

'భోజనం అందర్నీ ఒక్కటి చేస్తుంది. ఎన్నో జ్ఞాపకాలను మిగులుస్తుంది. కెమెరాలు చూడని మీలోని కొత్తకోణాన్ని బయటపెడుతుంది. తమిళ చిత్రసీమలోని సెలబ్రిటీలు కిచెన్‌లో అడుగుపెట్టడం, సవాళ్లను స్వీకరించడం, పొరపాట్లు చేయడం, ఆశ్చర్యానికి గురవ్వడం, ఎంతో ఇష్టంతో పోటీపడడం వంటివి చూసేందుకు నేనూ ఆసక్తిగా ఉన్నా. ఎవరు వంట చేస్తారో నేను చెప్పగలను. కానీ, అందులో ఫన్ ఏముంటుంది? సోనీ విజాతో మనం ఏం కుక్ చేయబోతున్నాం అనేది ప్రతిఒక్కరూ ఆస్వాదించేలా చేయడానికి నేను వేచి ఉండలేకపోతున్నా' అని సమంత పేర్కొంది. తొలిసారి తల్లికాబోతున్న సమంత.. ఈ షోతో ఎప్పుడు మన ముందుకు రాబోతోంది? అనేది తెలియాల్సి ఉంది.



## రక్తపు మరకలతో 'రణబాలి'

స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా విజయ్ దేవరకొండ నటిస్తున్న భారీ పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'రణబాలి' సినిమానుంచి మేకర్స్ పవర్‌ఫుల్ పోస్టర్ విడుదల చేశారు. దర్శకుడు రాహుల్ సాంకృత్యన్ తెరకెక్కిస్తున్న చిత్రం 1854-1878 కాలంలో రాయలసీమ నేపథ్యంలో బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా సాగే చారిత్రక పోరాటం ఆధారంగా రూపుదిద్దుకుంటోంది. "మరపురాని చరిత్రలోని అత్యంత సాహసోపేతమైన అధ్యాయం" అనే ట్యాగ్‌లైన్‌తో పోస్టర్ హైలైట్ అవుతోంది. పోస్టర్‌లో విజయ్ దేవరకొండ రక్తం, మట్టితో కూడిన యుద్ధ వీరుడి రూపంలో కనిపిస్తున్నారు. ఆయన పొడవుగా ఉన్న జుట్టు, మీసం, ఒంటిపై గాయాలు.. పాత్ర తీవ్రతను తెలియజేస్తున్నాయి. జాతీయ జెండా ఆయన భుజంపై ఒక యోధుడి కవచంలా కప్పబడి ఉంది. ఇందుకు సంబంధించిన లుక్ వైరల్‌గా మారింది.



## దసరాకు రానున్న బ్లాక్ షీప్!

తెలుగు సినీ పరిశ్రమలో వైవిధ్యమైన కథాంశాలతో వస్తున్న చిత్రాల కోవలో రానున్న మరో ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్ -'బా బా బ్లాక్ షీప్'. దోనేపూడి చక్రపాణి సమర్పిస్తున్న చిత్రానికి గుణి మంచికంటి దర్శకుడు. టీను ఆనంద్, ఉపేంద్ర, జార్జ్ మరియన్, అక్షయ్, విష్ణు, కార్తికేయ, విస్మయశ్రీ, మాళ్వీ మల్హోత్రా, కశ్యప్, రాజా రవీంద్ర వంటి ప్రముఖ తారాగణం కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మేఘాలయలో పూర్తిగా షూటింగ్ జరుపుకున్న మొట్టమొదటి దక్షిణ భారత చిత్రమిది. చిరపుంజి వంటి అద్భుతమైన లొకేషన్లలో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించిన చిత్రం.. టీజర్‌తోనే భారీ అంచనాలను మూటగట్టుకుంది. అనుకోని సంఘటన ఆధారంగా నడిచే కథలో.. పాత్రల ప్రవర్తన, వినోదమే ప్రధాన ఆకర్షణ అంటోంది చిత్రబృందం. దసరా కానుకగా అక్టోబర్ 9న ప్రపంచవ్యాప్తంగా సినిమాను విడుదల చేయనున్నట్టు పేర్కొంటూ.. రిలీజ్ డేట్‌తోపాటు ఫస్ట్ లిరికల్ 'ఆజా మేరీ జానీ'ను ఘనంగా విడుదల చేశారు. రాక్‌స్టార్ దేవిశ్రీప్రసాద్ పాటను లాంచ్ చేసి యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పాట యూత్‌ను విపరీతంగా ఆకట్టుకునేలా ఉంది. డిఫరెంట్ కాన్సెప్ట్‌తో వస్తున్న సినిమా పెద్ద విజయం సాధించాలని ఆకాంక్షిస్తున్నా అన్నారు.





## ఐరన్ మ్యాన్.. విలన్ అవతార్!

మార్వెల్ సినిమాటిక్ యూనివర్స్ ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న సంచలన చిత్రం 'అవెంజర్స్: డూమ్స్ డే' ట్రైలర్ ప్రస్తుతం ఇంటర్నెట్‌లో ప్రకంపనలు సృష్టిస్తోంది. ముఖ్యంగా ఐరన్ మ్యాన్‌గా కోట్లాది హృదయాలను గెలుచుకున్న హాలీవుడ్ స్టార్ నటుడు రాబర్ట్ డౌనీ జూనియర్ ఈసారి అత్యంత శక్తివంతమైన విలన్‌గా 'డాక్టర్ డూమ్' పాత్రలో ఎంట్రీ ఇవ్వడం సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చింది. విడుదలైన ట్రైలర్‌లో రాబర్ట్ డౌనీ జూనియర్ గ్రీన్ హుడ్, మెటల్ మాస్క్‌తో సరికొత్త భయంకరమైన లుక్‌లో కనిపిస్తూ అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటున్నారు. ట్రైలర్ ఆరంభంలోనే గాడ్ ఆఫ్ థండర్ (థోర్)తో డాక్టర్ డూమ్‌కు మధ్య జరిగే భీకర పోరులో, థోర్‌ని సైతం మోకాళ్ల మీద కూర్చోబెట్టేలా డూమ్ చూపించిన ఆధిపత్యం సినిమా ఏ స్థాయిలో ఉండబోతుందో స్పష్టం చేస్తోంది. కేవలం అవెంజర్స్ మాత్రమే కాకుండా ఫెంటాస్టిక్ ఫోర్, ఎక్స్-మెన్ వంటి ప్రముఖ సూపర్ హీరో బృందాలన్నీ ఏకమై ఈ ముప్పును ఎలా ఎదుర్కొంటారనేది ఇప్పుడు సర్వత్రా ఉత్కంఠ రేకెత్తిస్తోంది. ఈ చిత్రం వరల్డ్ వైడ్‌గా డిసెంబర్ 18న ప్రేక్షకుల ముందుకు రానుంది.

## ఒకేసారి మొదలుపెడతారా?

ప్రస్తుతం మెగాపవర్ స్టార్ రామ్‌చరణ్ తన బిగ్ సక్సెస్ పెద్ది హిట్ తర్వాత నెక్స్ట్ సినిమా కోసం సిద్ధం అవుతున్న సంగతి తెలిసిందే. దర్శకుడు సుకుమార్ కలయికలో చేయనున్న సినిమా గ్రాండ్‌గా మొదలు కానుంది. ఇక మరోపక్క తన బాబాయ్ పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ కూడా ఆ మధ్య అవైటెడ్ సీక్వెల్ సినిమా ఓజి పార్ట్-2పై వరుస అప్డేట్స్ ఇచ్చి ఊరించారు. అయితే ఇంట్రెస్టింగ్‌గా బాబాయ్, అబ్బాయ్‌ల ఇద్దరి సినిమాలు ఈ ఏడాది ఒకే నెలనుంచి మొదలయ్యే అవకాశం ఉన్నట్టుగా రూమర్స్ వినిపిస్తున్నాయి. ఓజి-2 దాదాపు నవంబర్ నుంచే మొదలు కానుంది అనే టాక్ ముందునుంచీ ఉంది. ఇక ఇదే నెలలో మాసివ్ ప్రాజెక్ట్ రామ్‌చరణ్, సుకుమార్‌ల సినిమా షూట్ కూడా మొదలు కానుందన్నది ఇండస్ట్రీలో బలంగా వినిపిస్తోంది. మరి దీనిపై మరింత క్లారిటీ రావాల్సి ఉంది. ఇక పవన్ సినిమాని తన నిర్మాణ సంస్థలోనే నిర్మాణం వహించనుండగా చరణ్, సుకుమార్ ప్రాజెక్ట్‌ని మైత్రి మూవీ మేకర్స్ నిర్మించనున్నారు.

